The Minister for Excise and Prohibition (Sri M. R. Appa Rao):—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) VII Form or XII Class are the top most continuation classes in the Multipurpose of Higher Secondary Schools, whereas P.U.C. Course is attached to Colleges. Exemption from payment of Special Fees is granted to eligible communities students studying in recognised schools only and not in Colleges.

(d) A proposal to extend the concession to the eligible communities in Colleges is being examined.

Survey of Drainage and Fresh Water Facilities in the State.

1057—

* 960 *Q.—Sri G. C. Kondaiah* (*Nellore*):—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government has constituted a committee to survey drainage and fresh water facilities in the State;

(b) if so, what sort of survey this committee will conduct and how long this will take;

The Minister for Municipal Administration(*Sri A. Venkataramayya*):-

(a) Yes, Sir,

(b) The work of the Committee will be something like preparation of a Plan for Urban and Rural Water Supply Schemes.

The terms of reference to the Committee are as follo ws:—

(1) To determine roughly the water and sanitation facilities available in the State.

(2) to draw up outlines of water supply schemes and sanitation projects for Rural and Urban areas in the State together with cost of estimates and also to indicate detailed investigation and designs work to be done where sufficient data is available.

(3) to draw up a programme of investigations and indicate the extent of work to be done where sufficient data is not available.

(*c*) *and* (*d*):—The question of constituting Water Board is under consideration.

(ఎ) ఏర్పాటు చేశారు.

(బి) పట్టణ గ్రామీణ నీటి సరఫరా డ్రయినేజి పథకాలకు ఒక ప్రణాళిక తయారు చేయడమే ఆ సంఘం పని. ఆ సంఘం ఈ క్రింది విషయాలను పరిశీలించవలెను. రాష్ట్రంలో లభ్యమయే నీటి సౌకర్యాల పారిశుధ్య సౌకర్యాల యొక్క వివరములు తెలుసుకొనుటకు, రాష్ట్రంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలకు నీటి సరఫరా పథకములు పారిశుధ్య పథకములు వాటికి అయే ఖర్చుతోసహా తయారుచేయుట, తగిన వివరములు లభ్యమయే సందర్భంలో detailed investigation ను తగిన డిజైన్లు సూచించుట, తగిన వివరములు

లభ్యంకాని సందర్భంలో పరిశోధన కార్యక్రమం తయారుచేసి చేయవలసిన పని తెలుపుట. ఈ కమిటీ ఆరునెలల్లో రిపోర్టు పంపాలని ఎంచబడుతోంది.

(సి. డి.) వాటర్ బోర్డులను ఏర్పాటు చేసే విషయం పరిశీలించబడుతోంది.

శ్రీ జి. సి. కొండయ్య :— మూడవ ప్రణాళికా కాలంలోనేనా, లేక మరొక ప్రణాళిక వేసుకుని కాలం నిర్ణయించుకున్నారా ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య :— ప్రణాళికకే సంబంధించి, మూడవ ప్రణాళికలో ప్రత్యేకంగా బోర్డు తీసుకున్న కొన్ని స్కీములు తయారు చేయాలని అనుకున్నారు.

శ్రీ కె. అప్పారావు (కైకలూరు) :— ఈ కమిటీని ఎవరితో వేసారు ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య :— మునిసిపల్ మినిష్టర్, శ్రీ కె. ఎల్. రావు, చీఫ్ ఇంజనీరు, శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్, శ్రీ జి. ఎ. నరసింహారావు, శ్రీ హుస్సేన్, శ్రీ వి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఆర్. ఆర్. తిమ్మాజీరావు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— కె. ఎన్. రావుగారు, ఎ. ఆర్. వెంకట్రామన్‌గారు లేరుకదా—

శ్రీ ఎ. వెంకట్రామయ్య :— కె. ఎన్. రావుగారు కాదు ; కె. ఎల్ రావుగారు, ఎమ్. సి.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— ఎ. ఆర్. వెంకట్రామన్‌గారు లేరు కదా ; వారి place ఏమిటి ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య :— వారిస్థానేవచ్చిన సి. ఇ. act చేస్తారు.

శ్రీ యస్. వేమయ్య :— ఈ కమిటీకి ఇవ్వబడిన terms of reference ఏమిటి?

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— మన రాష్ట్రంలో డ్రయినేజి స్కీములు వాటర్ స్కీములు అవసరాలను గురించి కార్యక్రమం లేదు కాబట్టి అన్ని ప్రాంతాలలో కావలసిన ఏర్పాట్లను సేకరించి ఏరకమైన స్కీములకు అవకాశం ఉంటుందో చూడడానికి కమిటీని ఏర్పాటు చేసారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలనుంచి ఎవరినైనా మెంబరును వేసారా? లేక, అక్కర లేదంటారా?

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— అంతా టెక్నికల్ వాళ్లు ప్రాంతాల ప్రకారం వేసిన కమిటీ కాదు.

Supply of Drinking Water Storage Under the Private Sector.

1058—

* 2208 *Q.—Sri V. Visweswara Rao* :—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government propose to hand over the drinking water storages to the private sector to supply water to the public in the State; and

(b) the places where the Government propose to hand over them to the private sector?

Sri A. Venkatramayya :—

(a) and (b) The question of constituting water Boards is under consideration.

(ఎ. బి.) వాటర్ బోర్డును ఏర్పాటు చేసే విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— ప్రవేటు సెక్టరులో చేయాలని ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారా?

శ్రీ ఎ. వెంకట్రామయ్య:—ఆ విషయాలన్నీ ఆలోచనలో వున్నాయి. ఇంకా నిర్ణయం కాలేదు.

Appointment of Trustees to Sri Kanaka Durga Temple at Vijayawada.

1059—

* 2203 *Q.—Sri V. Visweswara Rao* :—Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

(a) whether the Government have appointed any trustees to Sri Kanaka Durga Temple at Vijayawada;

(b) if so, who are they;

(c) what is the estimated income of the temple; and

(d) whether the Government propose to divert some of the funds for educational institutions?

The Minister for Religious and Charitable Endowments (Smt. T. N. Sadalakshmi) :—

(a) Yes, Sir.

(b) (1) Sri Valluri Purnachandra Rao and
(2) Sri Majeti Ramamohana Rao.

(c) Rs. 1, 51,815-58 nP., for 1372 fasli.

(d) There is no such proposal at present.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— 150 వేలు వచ్చే దేవస్థానం కాబట్టి ఒక విద్యా సంస్థనడిపేందుకు ప్రభుత్వం encourage చేస్తారా? అదికూడా తిరుపతి దేవస్థానంమాదిరి పెరుగుతోంది. తిరుపతిలో మాదిరి పెద్ద యూనివర్సిటీ కాక పోయినా ఒక స్కూలైనా నడపడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— ప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తే తప్పని సరిగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ యం. రామగోపాలరెడ్డి:— ఆ మందిరానికి ఎన్ని reserves వున్నాయి? పైకం ఎంత ఉంది.

శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి:— ముందే మనవి చేసాను

Renovation of temples in Chittoor District.

1060---

* 2544 *Q.--Sri P. Rajagopala Naidu (Put by Sri Ramachandra Rao Desapande)* :--Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

the number and names of temples taken for renovation in Chittoor district under Common Good Fund Scheme?

Smt. T. N. Sadalakshmi :--

Only one temple, viz., Sri Arkeswaraswamy temple, Karasanapalli, Punganur taluk, Chittoor district has been taken up for renovation under Common Good Fund Scheme.

Executive Officer for temples in Chittoor Taluk.

1061—

* 2546 *Q.—Sri P. Rajagopala Naidu (Put by Sri Ramachandra Rao Desapande)*:—Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

(a) whether there is any proposal to appoint an Executive Officer to administer the temples in Mudigulam, Kanipakam, Mogili, Puthalpet, Yedamarri and other temples in Chittoor taluk and district; and

(b) if so, when?

Smt. T. N. Sadalakshmi:—

(a) Yes, Sir

(b) The proposal for filling up the post of an Executive Officer is under consideration.

Religious Institutions in Chittoor District under Section 60.

1062—

* 2548 *Q.—Sri P. Rajaqopala Naidu (Put by Sri Ramachendra Rao Desapande)*:—Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

(a) the number of religious institutions in Chittoor district under section 60;

(b) whether there are any properties for these defunct temples; and

(c) if so, the agency managing the properties of these temples?

Smt. S. N. Sadalakshmi:—

(a) One.

(b) Yes, Sir.

(c) The land is in the possession of the Village Munsiff.

శ్రీ ఎన్. వేమయ్య :— ఈ భూమి విలేజి మున్సిఫ్ possession లో ఉందని అంటున్నారు. ట్రస్టీలక్రింద లేకుండా వారివద్ద ఎందుకు ఉన్నది? ట్రస్టీలక్రింద తీసుకోడానికి చర్యలు తీసుకోలేదా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :— ప్రభుత్వ దృష్టికి తెస్తే విలేజ్ మున్సిఫ్ నుంచి తీసుకోబడుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ప్రభుత్వ దృష్టిలోనే ఉంది. మంత్రిగారి answer ప్రకారం విలేజ్ మున్సిఫ్ చేతుల్లోఉంది. వేరే ప్రత్యేకంగా దృష్టిలోనికి తేవాలా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :— విలేజి మున్సిఫ్ చేతుల్లోఉంచే నష్టం ఉందని ప్రభుత్వదృష్టికి తెస్తే వారి చేతుల్లో లేకుండా తీసుకుంటామని నా ఉద్దేశం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఆ defunct temple యొక్క ఆదాయమును ఎవరు అనుభవిస్తున్నారు ? గ్రామ మునసబు స్వాధీనంలో ఎందుకున్నది ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :— ఆ defunct temple కు ట్రస్టీ లేడు. అందుకని గ్రామ మునసబు చేతిలో ఉంది. దాని ప్రాపర్టీ మిస్ యూజ్ అవుతోందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా అతని చేతిలో నుండి తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీతెన్నేటి విశ్వనాథం :— ప్రాపర్టీ mis-use అనేప్రశ్న ఏమీ లేదు. ప్రతి కొంపల్ ప్రాపర్టీ ట్రస్టీ చేతిలో ఉండాలనే పాలసీ లేదా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి :— గవర్నమెంటు కొంపిల్సు, పబ్లికు కొంపుల్సు అని రెండు రకాలు, అందులో గవర్నమెంటు కొంపిల్సుకి ట్రస్టీలు ఉంటారు. ప్రతి కొంపులుకు గవర్నమెంటు బాధ్యత కాదు. గవర్నమెంటు కొంపుల్సుకి ట్రస్టీస్ ఉండాలనేదే ప్రభుత్వ బాధ్యత.

Mr. Speaker :— Questions and Answers are over.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— నేను ఈ సెషనుకి రావాలని 31 రోజుల క్రితం 150 ప్రశ్నలు వేశాను. ఈ రోజు ప్రశ్నల పత్రంలో నాది ఒక ప్రశ్న కూడా లేదు. గత సమావేశంలో తమరు ఒక హామీ ఇచ్చారు.

మిష్టర్ స్పీకర్ :— ఎప్పుడు పంపించారో తెలియదు. వారం రోజులనుంచి ఫైళ్ళలో మీ ప్రశ్నలు వస్తున్నాయి. కొన్ని allow చేస్తున్నాం. వారం. పదిరోజులలో వస్తాయనుకొంటాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— రూల్సు ప్రకారం 5 రోజులలోనే రావలసి ఉండగా 31 రోజుల క్రితం యిచ్చిన ప్రశ్నలు యిప్పుడు వస్తున్నాయంటే యింత ఆలస్యం జరుగుతూ ఉండడాన్నిబట్టి ఈ సెషనులో సమాధానాలు వస్తాయనుకోవచ్చునా ?

మిష్టర్ స్పీకర్ :— ఈ సెషను లోపల వస్తాయనుకుంటాను.

Condolence Resolutions

re: *Death of Dr. Mulpuri Rangayya, former M. L. A.,*

re: *Death of Sri Venkatayya, former M. L. A.,*

Sri K. Brahmananda Reddy :— Sir, with your permission, I beg to move the following motion :

"That this House places on record its deep sense of sorrow on the demise of Dr. Mulpuri Rangayya, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.'

Mr. Speaker :—Resolution moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, డాక్టరు ముల్పూరి రంగయ్యగారి దేశసేవ, దేశభక్తి ఆంధ్ర దేశంలో అందరికీ తెలిసినటువంటి విషయమే, ముల్పూరి రంగయ్యగారు సుప్రసిద్ధమైన దేశభక్తులు, సంఘసంస్కర్తలు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో అనేక రంగాలలో వారు చాల పని చేసినారు. వారు 1897 సంవత్సరం జనవరి నెలలో జన్మించినారు. సుమారు 66 సంవత్సరాలు నిండిన తరువాత వారు చనిపోవడం జరిగింది. డాక్టరుగారు ముఖ్యంగా కాంగ్రెసు సంస్థలో అనేక సంఘాలలో గత 30—40 సంవత్సరాల నుంచి కూడా పని చేస్తూ వచ్చినారు. A. I. C. C, P. C. C. సంస్థలలోనే కాకుండా పశ్చిమ గోదావరి జిల్లా బోర్డుకు 1938-42 సంవత్సరాలలో అధ్యక్షులుగా కూడా పనిచేసినారు. వారికి ఒక కుమారుడు, బుద్ధ ప్రసాద్ అనేటటువంటి చిన్న కుర్రవాడు ఉన్నాడు. వారు మన national struggleలో, స్వాతంత్ర్య సమరంలో 1930 నుండి 1942 వరకు అన్ని ఉద్యమాలలోను కూడా పాల్గొన్న పెద్దలు, పశ్చిమ గోదావరి జిల్లాలో అందరికీ తెలిసినదే. శ్రీ దండు నారాయణరాజుగారు, శ్రీ మోతే నారాయణరావుగారు వారితో పని చేసినటువంటి పెద్దలు. అధ్యక్షా, డిసెంబరులో సుమారు 20 తారీఖున నేను, ముఖ్యమంత్రిగారు యితర జిల్లా పెద్దలు కూడా N. D. F. సందర్భంలో ఏలూరు వెళ్ళడం తటస్థించింది. అక్కడ

జిల్లాకాంగ్రెసులో కార్యకర్తల సమావేశంలో చూచినప్పుడువారుఆరోగ్యంగాకను పించారు. వారి భార్య, పిల్లలు, యింకా వారికి దగ్గర ఉన్నవారు రావడం,కొంత డబ్బే కాకుండా బంగారం కూడా ఎక్కువగా సమర్పించడం జరిగింది. అప్పుడు చూసినప్పుడు ఏ మాత్రం కొద్ది రోజులలోనే వారు చనిపోతారని ఎవరూ అను కోని పరిస్థితి. అయినప్పటికీ ఆ తరువాత 10-15 రోజులలోపుగా cerebral thrombosis జబ్బుతో మరణించడం జరిగింది. వారు పశ్చిమ గోదావరి జిల్లాలో అనేక రాజకీయ రంగాలలో పనిచేయడమే కాకుండా పశ్చిమ గోదావరి జిల్లా కాం గ్రెసు కమిటీ భవనానికి రెండు అంతస్తుల భవనానికి వారు ప్రజల దగ్గర నుంచి ద్రవ్యం సేకరించి ఒక చక్కని భవనాన్ని నిర్మాణం చేసినారు. ఆంధ్రదేశంలో ప్రతి ఒక్కరికి వారి సేవను గురించి తెలుసును. కాబట్టి ఎక్కువ మాట్లాడవలసిన అవసరం లేదు. ఏమయినప్పటికీ మొత్తంమైన ఆంధ్రదేశానికి, అందులో ముఖ్యంగాపశ్చిమ గోదావరి జిల్లాకు తీరని లోటు అని నిస్సంశయముగా చెప్ప వలసిన అవసరముందని మనవి చేస్తున్నాను ఈ సందర్భంలో వారి కుటుంబానికి సభవారి యొక్క సంతాపాన్ని తెలియపరచ వలసినదని వారి ఆత్మకు భగవం తుడు శాంతిని ప్రసాదించవలసినదని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

Mr. Speaker :—Please move the next resolution also.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move the following resolution:

"That this House places on record its deep sense of sorrow on the demise of Sri N. Venkatayya, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Resolution moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, శ్రీ నక్కా వెంకటయ్యగారు మార్కాపురంలో 1909 సంవత్సరంలో జన్మించినారు. మార్కాపురం బోర్డు హైస్కూలులో చదువుకున్నారు. అనంతపురం కాలేజీలో చదువుకున్న తరువాత రాయల్ సెక్నలాజికల్ కాలేజ్, గాస్గోలో కూడా పట్టభద్రులయినారు. వారు 1952 సంవత్సరంలో కర్నూలుజిల్లా ఎర్రగొండపాలెం నియోజక వర్గం నుండి ఎన్నికయినారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి 1955 సంవత్స రంలో ఎన్నిక కావడం అందరికీ తెలుసును. ఇప్పుడున్న గౌరవ సభ్యులకు గత అసెంబ్లీలో ఉన్న గౌరవ సభ్యులందరికీ కూడాఎంతో మంచివారు, ఎంతో మిత

భాషి, ఎంతో సౌమ్యులు అని తెలుసును. వారు షుగర్ కెక్నాలజిస్టు. వారు 1952 సంవత్సరంలో K. C. P. Ltd., పుయ్యూరు చెక్కర ఫ్యాక్టరీలో షుగర్ కెక్నాలజిస్టుగా పనిచేస్తూ శాసన సభకు వారి నియోజకవర్గం ఎర్రగొండపాలెం నుంచి ఎన్నికయి 5 సంవత్సరాలు పనిచేసిన తరువాత 1960 సంవత్సరంలోమన ప్రాంతం నుంచి వచ్చిన expert sugar technologist కాబట్టి ప్రభుత్వ రంగంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీలో వినియోగించు కోవాలని వారిని నిజాం షుగర్ ఫ్యాక్టరీలో appoint చేయడం జరిగింది. ఆ కారణముగా వారు ఈ శాసన సభకు రాజీనామా ఇవ్వడము తటస్థించినది. అక్కడ బాగానే పనిచేస్తున్నారు. నేను వారిని చూసి 5, 6 మాసాల పైన అయినది. ఆప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిచూస్తే ప్రమాదముఅని తోచలేదు కాని కొంత ఆందోళన కలిగించే పరిస్థితులు వున్నవి. దాని తరువాత సికింద్రాబాద్ గాంధి మెడికల్ హాస్పటల్‌కు తీసుకొని రావడము, అక్కడ చికిత్స పొందినప్పటికి ప్రయోజనము లేక మరణించటము జరిగినది. వారికి ఇద్దరు కుమారులు. ముగ్గురు కుమార్తెలు వయస్సులేని సంవత్సరాలయినా గట్టిగా నిండ లేదు. మార్కాపురం తాలూకాలో పుట్టిరి. పెద్దచదువుచదువుకొని యోగ్యుడు అని అనిపించుకొన్నారు. 2 పారులు వరసగా ప్రజల అభిమానాన్ని సంపాదించుకొన్న పెద్దలు ఈనాడు లేకపోవడం చాల విచారకరమైనవిషయము. వారికుటుంబానికిమన శాసన సభ తరపున సానుభూతిని తెలుపుతూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక అని ప్రార్థిస్తున్నాను.

(శ్రీ ఎ. బాపినీడు (కొవ్వూరు) :— అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు move చేసిన తీర్మానముతో ఏకీభవిస్తున్నాను. నేను రంగయ్యగారి గురించి ఎక్కువగా చెప్పనక్కరలేదనుకొంటాను. వారు ఒక్క దేశభక్తులేకాక సంఘ సంస్కర్తకూడాను. ఉన్నత కుటుంబములో జన్మించిరి. వితంతు వివాహము చేసుకొని సంఘ వ్యతిరేకతకు గురిఅయినారు. వారు అనేక గుప్తదానాలు చేసే వారు. బిల్డింగ్సు కట్టించడమే కాకుండా చాల విద్యాసంస్థలకు దానాలు చేశారు. వారే కాకుండా వారి సతీమణికూడ కారాగారానికి వెళ్ళారు. రంగయ్యగారు నిజాయితీపరుడు, పరిపాలనాదక్షుడు. 4 సంవత్సరాలు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా పనిచేసి మంచి పేరును ఆర్జించారు. 1 వ తారీఖున బాగానే వున్నారు, మా జిల్లా పరిషత్తు సెక్రటరీ అకస్మాత్తుగా చనిపోతే అక్కడకువచ్చి ఆయన సానుభూతిని వెలిబుచ్చారు. ఆ సాయంకాలమే వారికి paralysis వచ్చినది.

2 వ తేది రాత్రి వారికి మాటపోవడం, హిందువులందరికి పర్వదినము అయిన ముక్కోటి ఏకాదశి రోజున చనిపోవడం జరిగినది. ఆంధ్రరాష్ట్రము ఒక స్వచ్ఛంద సేవకుని కోల్పోయినందుకు చాలవిచారకరము. Defence Fund విషయములో వారు డబ్బు ఇవ్వడమే కాకుండా ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారు పశ్చిమ గోదావరిజిల్లాకు వచ్చినప్పుడు వారి మనుమలచేతకూడ బంగారాన్ని, డబ్బును ఇప్పించారు. ఉత్సాహముతో పనిచేసే సమయము ఆసన్నమైనదని భావించారు. చొక్కమ్మగారు ఆయన సతీమణి. ఆమె కూడ మహిళామండలులు స్థాపించి కుట్టుపనులు మొదలైనవి నేర్పించే ఏర్పాటు చేశారు. రంగయ్యగారిని కోల్పోవడము మా జిల్లాకు తీరని లోటు అని మనవి చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెల్పుతూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని ప్రార్థిస్తున్నాను.ఇక వెంకటయ్యగారు చాలా ప్రతిభావంతులు. 7 సంవత్సరాల నుంచి మన శాసనసభ సభ్యులుగా వుండిరి. అటువంటి వారిని కోల్పోవడము మన ఆంధ్రదేశానికి చాల నష్టము. ఫ్యాక్టరీ రంగములో నిపుణులు. ప్రజ్ఞాశాలి. వారి ఆత్మకు కూడ శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాలలో మా పార్టీ తరపున ఏకీభవిస్తూ మా సానుభూతిని తెలుపుతున్నాము. డా॥ రంగయ్యగారు అకుంఠిత దేశసేవాపరులు. ప్రతి జాతీ యోద్యమములోను ముందు నిలబడి యువకులకు ఆదర్శముగా వుండేవారు. పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాసామాన్యాన్నే గాకుండా ప్రక్కన వున్న కృష్ణాజిల్లా ప్రజానీకమునుకూడ ఉత్తేజ పరుస్తూ స్వతంత్ర ఉద్యమములో పాల్గొన్నారు. వారి కుటుంబమంతా స్వతంత్ర పోరాటములో పాల్గొని దీక్షతో పనిచేశారు. ఆదర్శము, న్యాయము, సత్యము అని చెప్పి వారు నమ్మినదానికి తీవ్రముగా కృషిచేసేవారు. ఈ విషయములో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికి తాను త్రికరణశుద్ధిగా నమ్మిన దానికొరకు నిలబడి కృషిచేసేవారు. స్త్రీలను ముందుకు తీసుకొని రావాలని వారికి ప్రథమస్థానమివ్వాలని వీరేశలింగముగారి ఉత్తేజకర మయిన ఆదర్శాన్ని అమలుజరిపి సంఘ వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఈ సందర్భములో పేర్కొనడము ఉచితము కాకపోయినప్పటికి వారి పట్టుదల, వారు నమ్మినదానికి కృషిచేయడము విషయములలో ఒక నిదర్శనము చెపుతాను. గత ఎన్నికల సందర్భములో కాంగ్రెసు పార్టీ యిచ్చిన అభ్యర్థుల జాబితాలో వారిపేరు లేకపోయినపుడు అది పరికాదని చెప్పడానికి వారు వెనుకంజవేయలేదు.

వారి జీవితమంతా ముడివడిఉన్న సంస్థతో బేధించడానికి కూడ వెనుకాడలేదు. అటువంటి ధీరోదాత్తుని కోల్పోవడము విచారకరము. జిల్లాబోర్డు అధ్యక్షులుగా చాల శక్తివంతముగాను, నిజాయితీతోను, ఆదర్శవంతముగాను పనిచేసినట్లు ఆంధ్రదేశములో అనేకమంది చెపుతూవుంటారు. మనము ఈనాడు వారిని స్మరించడము మన కర్తవ్యము. వారి కుటుంబానికి సానుభూతిని తెల్పడము అవసరము.

నాకు తెలిసినంతవరకు వెంకటయ్యగారు ఒక చిన్న కుటుంబములో పుట్టి నప్పటికి పెద్ద చదువు చదువుకొని స్వశక్తిపైన అభివృద్ధిలోకి వచ్చిన వ్యక్తి. వారిని గురించి ప్రత్యేకముగా చెప్పాలంటే వెంకటయ్య స్కీము అని మన శాసనసభలోను బయటకూడ అనేకసార్లు చెప్పుకొనేవారము. నీరా అంతా వృధా అయిపోతున్నదని, దానినుంచి పంచదార తీయవచ్చునని వారు ఒక స్కీమును రూపొందించారు. ఆ స్కీమును అమలులో పెట్టాలని ప్రభుత్వము ముందు పెట్టడము జరిగినది. వారు sugar specialistగా పనిచేశారు ఉయ్యూరు ఫ్యాక్టరీలోనే కాదు. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీలో breakage వచ్చినపుడు వీరిని పంపించారు. అక్కడ నక్రమ పద్ధతిలో పెట్టి ముందుకు తీసుకొని వెళ్ళడానికే కృషి గావించారు. కనుక వారి స్కీమును అమలులో పెట్టడము ద్వారా వారి ఆత్మకు శాంతిని చేకూర్చిన వారవుతారని చెపుతూ ఈ తీర్మానములతో ఏకీభవిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండపాలెం):—అధ్యక్షా, వెంకటయ్యగారు బీద కుటుంబములోజన్మించాను. చాలా ఆలస్యంగా విద్యను నేర్చుకొన్నారు. ఆలస్యంగా విద్యను మొదలు పెట్టినా అతి తొందరగానే అతి మేధావులయ్యారు. విద్యను అభ్యసించే రోజుల్లో వారు అష్టకష్టాలు పడ్డారు. జీవితనంలో ప్రజలతో ఎలా మెలిగారో అలాగే బోధన్ షుగర్ ఫ్యాక్టరీలో జనరల్ మేనేజరు అయిన తరువాత కూడా అదే నిరాడంబరత్వంతో మెలిగారు. ఆర్థిక పరిస్థితులు ఒకసారి ఎగుడు అయినా మరొక సారి దిగుడు అయినా ఎప్పుడూ ఒక మాదిరిగానే, బాధలు కల్గినా బాధ పడుతున్నట్లు కనపడకుండా ఎల్లప్పుడూ చిన్న పెద్దలతో ఐక్యముగా వుంటూ తమ అభిప్రాయములను తెల్పుతూ వుండేవారు. వారు యూని వర్సిటిలో బి. యస్సీ.లో కెమిస్ట్రీలో ఫస్ట్‌క్లాస్ పాస్ అయ్యారు. వారిని ప్రభుత్వం గ్లాస్కో ఫ్యాక్టరీకి టెక్నిషియన్‌గా పంపినప్పుడు అక్కడి యూరోపియన్స్ కంటె ఎక్కువ మార్కులు తెచ్చుకొని పేరు ప్రఖ్యాతులు గడించారు. అద్దె విధంగా

వారు ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరిలో చీఫ్ కెమిస్ట్‌గా పని చేసిన ఒకటిన్నర సంవత్సరాల కాలంలో అక్కడ వచ్చిన తగాదాలను సవ్యమైన మార్గంలో పరిష్కారం చేసి ఎంతో మంచిపేరు గడించారు. తరువాత వెంకటయ్యగారు రాజకీయాలలో ప్రవేశించారు. వారు 1952 ఎన్నికలలో గెలిచారు. 1957 ఎన్నికలలో గెలిచారు. రాజకీయాలలోవున్నా, లేకపోయినా వారు చాలా పెద్దమనిషి అనే పేరు,నిరాడంబర జీవి అనే పేరు ప్రఖ్యాతులు గడించారు. ఆయన ఏ పనిలో చేరినా తన పనిని ఎంతో భాద్యతగా నిర్వహించేవారు. పేదవారు, ధనవంతులనే తారతమ్యం లేకుండా అందరితోనూ సమానంగా ప్రవర్తించేవారు. మన రాష్ట్రంలో వున్న టెక్నీషియన్స్‌లో అగ్రగణ్యుడు. ఆయనతో సమానంగా వున్నవారు. చాలా కొద్ది మంది వున్నారు. నీరా నుండి షుగర్‌ను తీసే పద్ధతిని, ఎకనమిక్‌గా కూడా ఉపయోగపడే పద్ధతిని చూపించారు. కాని ప్రభుత్వం ఏ కారణం చేతనో ఆ పద్ధతిని డ్రాప్ చేసింది. ఆయన మొదటి నుండి పట్టుదలతో, దీక్షతో, మేధాతనంతో పనిచేసి మరణించారు. అటువంటి వ్యక్తిని మనం తప్పక సంస్మరించుకోవాలి.

ముల్పూరి రంగయ్యగారు కూడ గొప్పవారు. వారు ప్రజలకు చేసిన సేవ చిరస్మరణీయము. వీరు మన నుండి దూరమైనందుకు బాధ పడవలసినదే. వీరిద్దరి ఆత్మలకు శాంతి కలుగుగాక అని ప్రార్థించటం తప్ప మనం చేయగల్గింది ఏమీ లేదు. ఆ విధంగా కోరుతూ ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల) :— అధ్యక్షా, ముల్పూరి రంగయ్య గారి మరణ వార్త పత్రికలలో చూడగానే నేనే గాక మొత్తం ఆంధ్ర దేశమంతా విచారించింది. నేను, వారూ దాదాపు 23 సంవత్సరాల నుండి కలిసి వున్నాము. ముఖ్యంగా రెండు సంవత్సరాలు వారు నేను జైలులో వున్నప్పుడు వారి శాంతి స్వభావము, సౌమ్యత నిరాడంబరత్వము వెల్లివిరిసినట్లు వుండేది. వారు జైలు నుండి వచ్చిన పిదప నేను వారి ఇంటికి వెళ్లటం వారితో కలసి వుండటం జరిగింది. ముల్పూరి రంగయ్యగారు, చుక్కమ్మగారు అంటే సంఘ సంస్కర్తలన్న పేరు ఆంధ్రదేశం అంతా మార్మోగింది. వారు దేశానికి, కాంగ్రెసు సంస్థకు చేసిన సేవను ఎవరూ మరవలేరు. ఈ మధ్య నేను వారి గ్రామానికి వెళ్లినప్పుడు వారు లేని గ్రామం చూసి, వారితో గడిపిన రోజులు గుర్తుకు వచ్చి ఎంతో దుఃఖం కల్గింది. వారి ఇంటికి వెళ్లి నా విచారాన్ని తెలిపివచ్చాను. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

మిత్రులు వెంకటయ్యగారి గురించి చాలామంది మిత్రులు చాలా విపులంగా చెప్పారు. మా అదృష్టవశాత్తూ వారు ఒకసారి కొత్త హాస్టలుకు వచ్చినప్పుడు వారిని చూడటం తటస్థించింది. తరువాత పది రోజులలో నే వారు చనిపోయారనే వార్త విని ఎంతో విచారించాను. ఈ ఇద్దరి ఆత్మలకు శాంతి కలుగుగాక అని కోరుతూ యు. డి. ఎఫ్. తరపున ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ యం. రాంగోపాలరెడ్డి (మైదారం):— అధ్యక్షా, నాకూ వెంకటయ్యగారితో 13,14 సంవత్సరాల సుడి పరిచయముగలదు. వారు బీదతనంతో పుట్టి బీదతనంతోనే మరణించారు. బీదతనంలో వున్నప్పటికీ వారు నీతి నిజాయితీలతో జీవించారు. వారి అకాల మరణము షుగర్ ఇండస్ట్రీకే దెబ్బ. షుగర్ ఇండస్ట్రీలో వెంకటయ్యగారితో సమమైన టెక్నీషియన్, మరియు ఘనత గల్గిన వ్యక్తి ఇద్దరు ముగ్గురి కంటె ఎక్కువలేరు. నిజామాబాద్ షుగర్ ఫ్యాక్టరీలో చేరిన తరువాత తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయక పగలు రాత్రింబవళ్లు పని చేశారు. బమ్మాయ్యగారి తరువాత సమర్థవంతంగా పని చేసినవారు. మీరు ఎక్కువగా పనిచేయకూడదు, విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా నా భాద్యతను నేను నిర్వర్తించాలి అంటూ రాత్రింబవళ్లు పని చేశారు. ఎంతో శ్రమ పడి విశ్రాంతి తీసుకోకపోవటం వల్ల వారికి అకాల మరణము ఆపన్నమయినది వారి కుటుంబానికి షుగర్ ఫ్యాక్టరీ నుండి అయినా వదైనా సహాయము లభించేటట్లు ప్రభుత్వం ప్రయత్నం చేయగలదని ఆశిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టరు స్పీకరు:— గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు, గౌరవ సభ్యులు సెలవిచ్చిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. డాక్టర్ రంగయ్యగారు నాకు 1939వ సంవత్సరం నుండి తెలుసును. నేను అప్పుడు జిల్లా బోర్డు ప్రెసిడెంట్స్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు వారిని మొదటిసారి కలుసుకొనే అవకాశం కలిగింది. అప్పటి నుండి వారితో నాకు పరిచయంవుంది. నేను, వారు, భాలిరెడ్డిగారు, ఆర్థిక మంత్రిగారు సుమారు రెండున్నర సంవత్సరాలు వేలూరు సెంట్రల్ జైలులో, తంజావూరు సెంట్రల్ జైలులో కలసి వున్నాము. అక్కడే మాకు ఒకరినొకరం అర్థం చేసుకొనే అవకాశం కలిగింది,

వారు చాలా శాంతస్వభావులు, నిరాడంబర జీవి. వారు ఎప్పుడు గాని, ఉద్రేకంగా గాని కోపముగా గాని ఉండినటువంటిది నాకు తెలియదు. వారు సాంఘికంగా అయితేనేమి, రాజకీయంగా అయితేనేమి, దేశానికి చాలా సేవ చేశారు. వారి నష్టంవల్ల మన రాష్ట్రానికే తీరనిలోటు కలిగిందని నేను భావిస్తున్నాను.

వెంకటయ్యగారు నా జిల్లాకు చెందినటువంటివారు. వారుకూడా నాకు స్వయంగా తెలుసును. సుమారు 20, 25 సంవత్సరములనుంచి నాకు బాగా తెలుసును. బీద కుటుంబములో జన్మించి స్వయం కృషిపైన కష్టపడి పైకి వచ్చినటువంటి వారిలో వారు ఒకరు. వారు చాలా నిరాడంబర జీవి, ప్రజలలో ఆదరాభిమానాలను కలిగినటువంటి వారు, వారు చనిపోవడం వల్ల మన రాష్ట్రానికి తీరనిలోటు కలిగిందని నేను భావిస్తున్నాను.

వారి సంస్మరణార్థం గౌరవసభ్యులు ఒకనిమిషము నిలబడి ఉండవలసిందని కోరుతున్నాను.

Mr. Speaker :— The question is :

"That this House places on record its deep sense of sorrow on the demise of Dr. Mulpuri Rangayya, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"That this House places on record its deep sense of sorrow on the demise of Sri N. Venkatayya, former Member of the Andhrs Pradesh Legislative Assembly and conveys its deep sense of sympatha to the members of the bereaved family."

The Resolutions were adopted *Nem Con* all members standing.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker:— Before we take up other business, I would like to address a few words. It is exactly two months and two days since we last met. During the last session, Sri T. Viswanatham could not be present on account of sickness and I am glad he has completely recovered and he is here in our midst with redoubled vigour, perhaps to offer his best. It is a pity that Messrs. Sundarayya, Nagi Reddi, Bapanayya, P. Satyanarayana and N. Prasada Rao are

not here due to circumstances beyond their control. I feel that the House will perhaps miss their absence very much.

Since we last met, several problems, very important problems, like the suspension of the Heavy Electrical Project, the dispute on sharing of the Krishna and Godavari waters, the unemployment of goldsmiths as a result of the Gold Control Order, Stoppage of Agricultural University Bill, and a number of other problems have been agitating not only the hon. Members of this House but the minds of the general public as well. I am sure many of the hon. Members will be referring to some of these problems. But, while doing so, I would appeal to them not to get excited or emotional, but to express their views freely and fearlessly and at the same time dispassionately, calmly and convincingly. I would only appeal to them to conduct themselves in such a manner as to create a feeling in the minds of the public that we are all here striving our best to do our utmost to increase the prosperity of our State. Thank you all.

PAPERS LAID ON THE TABLE

Annual Report of the Singareni Collieries Co., Ltd., for the year ended 31st December, 1961, and the Audit Report.

Sri K. Brahmananda Reddy :— Mr. Speaker, Sir with your permission, on behalf of the Chief Minister I beg to lay on th Table in compliance with section 619 (a) of the Companies Act 1956, as amended in 1960, * a copy of the Annual Report on the working and affairs of the Singareni Collieries Company Ltd., Hyderabad, for the year ended 31st December, 1961, the Audit Report together with the comments, thereon of the Comptroller and Auditor General of India.

Mr. Speaker :— Paper laid on the Table.

Sri Pillalamarri Venkateswarlu :— Sir, it is not placed on the Table. We have to presume that it is being laid on the Table.

Mr. Speaker :— 10 copies have been placed in the Library.

Sri Pillalamarri Venkateswarlu :—Sir, we have got a request to make. As you are also aware, the industrial concerns are becoming more and more important and as such we request you to see that all the Members are supplied with those copies. After all, it may not cost much, and it is so essential that all of us should go through it and know what is what.

* Ten copies in the Library.

Mr. Speaker :— I will see that they are supplied.

Amendments to Rules 5, 6, 31, 33, 44 and 45 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957.

Sri K. Brahmananda Reddy :— Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendments to rules 5, 6, 31,33, 44 and 45 of the Andhra Pradesh General Sales Tax Rules 1957 published at pages 842-845 of Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 6th December, 1962.

Mr. Speaker :— Paper laid on the Table.

Sri Pillalamarri Venkateswarlu :—Sir, let the hon. Minister just tell the House what those rules are and why he has introduced them now. I request the Minister to explain what those amendments are, so that we too may appreciate the position.

Mr. Speaker :—They are laid on the Table.

Sri Pillalamarri Venkateswarlu :—It is true. We can also give notice of amendments.

Mr. Speaker :—I don't think you can give any amendments now.

Sri Pillalamarri Venkateswarlu :—We can give. I remember that when the sales tax rules were laid on the Table, we gave notice of amendments. Therefore, if the hon. Minister says for what purpose they are introduced, it will be helpful to us.

Amendments to the state Aid to Industries (Section 17 A) Rules, 1958.

The Minister for Industries (Dr. M. N. Lakshminarasiah) :— Mr. Speaker, Sir, I beg to lay on the Table under the proviso to clause (b) of section 19 of the Andhra Pradesh (Andhra Area) State Aid to Industries Act, 1922 (Act V of 1923), a copy of the amendments to the State Aid to Industries (Section 17 A) Rules, 1958 made in exercise of the powers conferred by sub-clause (16) of clause (b) of Section 19 of the said Act and notified in the Andhra Pradesh Gazette, Rules, Supplement to part II dated the 28th September, 1961 at page 321.

Mr. Speaker:—Paper laid on the Table.

Sri V. Visweswara Rao:—Sir, these rules were published on the 28th December, 1961 and the Government have taken more than a year to place them before the House. We do not know the reasons for this inordinate delay.

Mr. Speaker:—Will the hon. Minister explain the delay?

Dr. M. N. Lashminarasaiah:—I am not in a position to explain now. I will find out.

Sri Pillalamarri Venkateswarlu:—The hon. Minister can explain the delay. He can place these rules before the House even after two months, after knowing the reasons

Mr. Speaker:—The hon. Minister may find out the reasons for delay and inform the House.

Dr. M. N. Lakshminarasaiah:—Yes, Sir.

Sri Pillalamarri Venkateswarlu:—Lapse of procedure should not be allowed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్న మెంటుకు ఉన్న advantage అదే. చట్టంలోని సెక్షన్స్ ప్రకారం రూల్స్ తయారుచేస్తారు. కాని వారు త్వరగా ఈ టేబుల్ పైన పెట్టాలనిలేదు. ఈ శాసనసభలోకి వచ్చిన తరువాత మాత్రం 14 రోజులలోగా ఏదైనా చేయవచ్చునని మానెక్కిన భారం ఉన్నది.

Mr. Speaker:—Suppose the Government fails to place it on the Table of the House. What is the effect?

Sri Vavilala Gopalakrishnayya:—They are aware of the party streng th. As a ruling party, they have got full strength. If they are laid on the Table of the House, we will have the opportunity of discussing them earlier, before they are given effect to.

Mr. Speaker: -I want to know the effect of Government's failure to place these papers on the Table of the House.

Sri Vavilala Gopalakrishnayya:—If we can express our view ...

Mr. Speaker:—What exactly is the reason for placing these papers on the Table of the House?

Sri Pillalamarri Venkateswarlu:—Because, it is provided under the law. Another point is, if the rule is bad, we can suggest improve-

ment. Because of our experience, we can find out if there are any defects, and request the Government to rectify the same. We know, they have got the majority: but, that is not the question. Even if they have got a majority, they are making the Assembly meet and not unmindful of it altogether. After all, we too may be able to convince the Government.

Mr. Speaker :— The High Court has held that even if these things are not placed on the Table of the House, they are yet enforceable, and become law.

Sri Tenneti Viswanatham :— It is true, the High Court may say so. But we are masters of our own procedure.

Mr. Speaker :— We can get these things amended.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—"As soon as may be" అని వ్రాసి ఉన్నదికదా అని రెండు సంవత్సరములకాలం తీసుకుంటే అది unreasonable అవుతుంది. గోపాలకృష్ణయ్యగారు కారైల్ లా చెప్పారు—డెమాక్రటిక్ ఎఫెక్ట్ అన్నారు. డెమాక్రటిక్ స్పిరిట్—satisty చేయటానికి, ప్రజలకు తెలియజేసి మంచిచెడ్డలు చూసిన తరువాత, ఏదైనా అవసరమైతే గవర్నమెంటు మార్పు చేయటానికి వీలుగా ప్రభుత్వం తొందరగా తీసుకురావాలి. ఇక్కడ దాని మంచి చెడ్డలు ఆలోచించటానికి వీలు అవుతుంది. అంతేగాని "as soon as may be" అంటే ఎప్పటికో తెచ్చి. ప్రభుత్వ పఢానికి మెజారిటీ ఉన్నదికదా అని రోడ్ రోలర్ లా వెళ్ళుతామంటే సమంజసంకాదు. తొందరగా తీసుకురాకపోతే Act యొక్క spirit పోతుంది. లేక డెమాక్రసీని observe చేయము. House rules observe చేయము - అంటే దైవానికి దణ్ణం పెట్టవలసినదే: ఆ దైవానికి ఇక్కడ, మీరు స్వరూపులుగా ఉన్నారని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—I shall see that delays do not occur hereafter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనం పార్లమెంటరీ డెమాక్రసీలో ఉన్నాము. 'Parley' అంటే—చర్చచేసుకొని ఒకరినొకరు అర్థము చేసుకొనుట—గాని వోటింగ్ తీసుకొనట మనేదే కాదు. అట్లే వ్రాశారు.

"In that aspect, if we can correct ourselves, then it becomes parliamentary democracy."

అందువల్ల ఆ రూల్సు త్వరగా ఇక్కడ ఇచ్చినట్లయితే దాని effect మేము

అర్థము చేసుకొని చెప్పటం, వారు వప్పుకొనటం జరుగుతుంది. లేకపోతే మా నవరణ తీర్మానం ఓడిపోవటం జరుగుతుంది.

Mr. Speaker:—Anyhow, I shall see that such delays do not occur hereafter.

Amendments to the Madras Motor Vehicles Rules, 1940 and Hyderabad Motor Vehicles' Rules, 1956.

G. O. Ms. No. 945 (Home Transport-I) Department, dated the 24th May, 1962.

The Minister for Labour and Transport (Sri B. V. Gurumoorthy):—Sir, I beg to lay on the Table of the House a copy of G. O. Ms. No. 945, Home (Transport-I) Department, dated the 24th May, 1962 containing amendments to the Madras Motor Vehicles Rules, 1940 and Hyderabad Motor Vehicles Rules, 1956 as required under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act IV of 1939).

Mr. Speaker:—Paper laid on the Table of the House.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, మోటారు వెహికిల్సు చట్టంయొక్క రూల్సు మామూలు ఉంచారు. అయితే, ఈ చట్టంవల్ల తక్షణం ఎదుర్కొంటున్న సమస్యలున్నవి. Bus transport జాతీయంచేసిన తరువాత కూడ 1920, అంతకు పూర్వం పద్ధతులే ఇప్పటికీ సాగుచున్నవి. పోలీసువారు జోక్యం కల్గించుకుంటూనే ఉన్నారు. ఈ వెహికిల్సు సంఖ్యచూస్తే చాల తక్కువగా ఉన్నది. అందువల్ల మాలాంటివారు బ్రతిమాలుకొని—హైదరాబాదువరకు తీసుకు వెళ్ళవయ్యా, లేకపోతే సమయానికి అసెంబ్లీలో కూర్చోలేము—అని చెప్పుకొని ఎక్కవలసి వస్తోంది. Overload చేయటానికి ఇప్పుడు ఉన్న చట్టం అడ్డువస్తోంది.

Mr. Speaker:—I do not think I can allow discussion on this. I am so sorry. You are entering into the working of the R. T. C.

Sri Pillalamarri Venkateswarlu:— This is not working of the R. T. C. This is about rules. If the rules which are placed on the Table of the House can be discussed, I am perfectly in order. I am suggesting that it is more important to bring such a rule as would eliminate all those difficulties which we, passengers, are feeling Therefore, I am making this suggestion.

Mr. Speaker :— I request the hon. Minister to bear in mind the suggestion which Mr. Pillalamarri Venkateswarlu has given and see something is done.

Sri Pillalamarri Venkateswarlu :— I suggest the amendment of he rules forthwith. If you feel that I made that point quite clear, it will go to the next point now.

Mr. Speaker :— I do not allow discussion at all. I am no allowing discussion.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Urban Areas (Surcharge on Property Tax) Amendment Bill, 1963.

The Minister for Local Administration (Sri A. Venkata ramiah :— Sir, I beg to move :—

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Surcharge on Property Tax) Amendment Bill, 1963".

Mr. Speaker :— *Motion moved.*

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఏ బిల్లు వచ్చినప్పటికీ 'leave of the House' అడిగినప్పుడు దానికి mover—move చేయటం, దానికి వద్దు అనంతే discuss చేయటం జరగాలి గవర్న్మెంటు ఆ సాంప్రదాయం అవలంభించలేదు. బిల్లు తెచ్చినప్పుడు opposition—వద్దు అంటుంది. కాని మేము అట్లా అనదలచుకోలేదు. Publication వరకు మాకు అభ్యంతరం లేదు. బిల్లు వచ్చినప్పుడు discuss చేస్తాము. అందువల్ల ఇప్పుడు దీనికి House అనుమతిస్తుందని అభిప్రాయపడుతున్నాను. కాని గవర్న్మెంటు కూడ ఈgesture ఇస్తే సంతోషిస్తాము. లేకపోతే డెమొక్రసీకి అన్యాయం చేశారని అనుకోంటాము.

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, గవర్న్మెంటు బిల్లు ఏదురోజుల ముందుగా సభ్యులకు అందజేయటం అవసరమని రూల్సులో ఉన్నది.27వ పేజీలో చాప్టర్ 16, 4వ సబ్—క్లాజు ప్రకారం 7 రోజులముందు, అందజేయాలి.

మిస్టర్ స్పీకర్ :—మీరు పాత పొసీజర్ గురించి చెబుతున్నారు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ సందర్భంలో తమకు thanks చెప్పాలి. ఈ బిల్లు అచ్చు వేయటానికి ఇప్పుడు అనుమతి కొరకుతేవటం

జరిగింది. ఇదివరకు శ్రీ కాళేశ్వరరావుగారు ఏర్పాటుచేసిన కన్వెన్షన్ ప్రకారం ఏ బిల్లు అయినా 'leave of the House' కు వచ్చినప్పుడు ఆ copy సంఖ్య లేట్ చేయిస్తామన్నారు. ఆ ప్రకారం ఇప్పుడు చేయించారు. అందుకు ధన్యవాదములు. ఈ ప్రొసీజరే ఇకమీందు తప్పక అమలు జరుపుతారని భావిస్తున్నాను.

Mr. Speaker :—Excepting in cases of emergency ------

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది మీ చేతుల్లో ఉండనే ఉన్నది.

మిస్టర్ స్పీకర్ :—ఇక పాత పద్ధతి అవలంబించుట లేదు.

Mr. Speaker : The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Surcharge on Property Tax) Amendment Bill, 1963".

The motion was adopted.

The Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1962.

* *The Minister for Medical and Health (Sri Y. Sivarama Prasad)* :—Sir, I beg to move :

" That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1962, be read a first time. "

Mr. Speaker :—Motion moved.

శ్రీ యస్. ఆర్. వై. శివరామప్రసాద్ :—అధ్యక్షా, ఎపిడమిక్ డిసీజెస్ యాక్టు 1897 ఆంధ్ర ఏరియాకు వర్తిస్తుంది గాని తెలంగాణా ఏరియాకు వర్తించదు. తెలంగాణాలో ప్లేగు కంట్రోలుకు వైజాంగారి ఫర్మానాతో ఇచ్చిన రూల్సు తప్ప వేరే యాక్టులేదు. ఎపిడమిక్ డిసీజెస్ కంట్రోల్ చేయటానికి మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఆ చట్టం వర్తింపజేయటానికి యీ బిల్లు ఉద్దేశించబడింది. దీని ఫస్టురీడింగ్‌ను సభవారు ఒప్పుకొంటూ—యీ బిల్లును రీజినల్ కమిటీకి రెఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ:— అధ్యక్షా, ఈ బిల్లు సందర్భంలో మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి కొన్ని ముఖ్య విషయాలు తీసుకు రావాలనుకొంటున్నాను. ప్రస్తుతం మన రాష్ట్రంలో వ్యాపించిన అంటురోగాలు గురించి ప్రతిపక్ష సభ్యులే గాక, ప్రభుత్వ సభ్యులు కూడ చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం మొత్తంగా మన ఆంధ్రప్రదేశ్ అంతటా కలరా, మశూచి తీవ్రంగా వ్యాపించింది. గతంలో యీ రోగాలు సీజనల్‌గా వస్తూ ఉండేవి. ఇప్పుడు యీ రోగాల వ్యాప్తికి సంవత్సరం పొడుగునా సీజన్ అయిపోయింది. ఈ అంటు రోగాల వ్యాప్తిని నిరోధించుటకు బదులు, యీ రోగాలు వ్యాపించి, కొందరి ప్రాణాలు పోయిన తరువాత ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఆ రోగాలు అరికట్టటానికి ప్రజలకు ఇంజక్షన్స్ వగైరా ఇస్తోంది. ఇదివరలో యీ అంటు రోగాల వల్ల మరణించిన వారి సంఖ్య వందల సంఖ్యలో ఉండగా, ఇప్పుడు వేల సంఖ్యలోకి రావటం జరిగింది పూర్వం ఊడ్పుల రోజుల్లో, వర్షాలు కురిసే రోజుల్లో యీ అంటు రోగాలు వచ్చేవి. ఈ సంవత్సరం ప్రతి నెలలో యీ అంటురోగాలు వ్యాప్తి చెందటం జరిగింది. ఈ నాడు మనం మొత్తం రాష్ట్రం మంతటా యీ అంటురోగాలకు-చివరకు యీ హైదరాబాద్ నగరంలో కూడ-గురయ్యే ప్రమాదంలో ఉన్నాము. ఇది సామాన్య విషయం కాదు. ఇది ప్రజల ప్రాణాలతో చలగాటాలాడుతున్న సమస్య. మొదలే అంటురోగాలు వ్యాప్తి చెందకుండా నిరోధించి, ప్రజల ప్రాణాలు నిలబెట్టటానికి ప్రభుత్వం యీ చట్టం ద్వారా కల్పించినప్పుడే యీ చట్టం యొక్క ప్రయోజనం ఉంటుంది. ఒక వేళ అంటువ్యాధులు రాగానే వెంటనే మందులు వేసి, ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలకు అవి వ్యాపించకుండా ముందే తగు కట్టుదిట్టాలు చేసి అక్కడి ప్రజలకు ఇనాక్యులేషన్స్ వగైరా ఇచ్చి ప్రభుత్వం శ్రద్ధ వహించినప్పుడే, మనం పాస్ చేసిన చట్టాలకు, మనం ఖర్చు పెట్టే డబ్బుకు ప్రయోజనం ఉంటుంది. కాని యీ నాడు యీ రోగాలకు ప్రజలు గురౌతున్నారు. ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ఈ అంటువ్యాధుల నరికట్టే సమస్య ఎడల చాలా అలసత్వంతో ఉన్నదని చెప్పటానికి విచారిస్తున్నాను. ప్రభుత్వం ఈఅంటురోగాల నిరోధానికి చట్టాలు చేస్తుంది; డబ్బు ఖర్చు పెడుతుంది; కాని ఆచరణలో మాత్రం పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అందుకు ఒక ఉదాహరణ చెబుతాను. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలో కలరా వ్యాపించి వేల కొలది ప్రజలు చనిపోయిన తర్వాత, ప్రభుత్వం నియమించిన అదనపు సిబ్బంది అక్కడకు వచ్చింది. వారు అక్కడకు వచ్చి డ్యూటీలో జాయిన్ అయ్యే టప్పటికి, కలరా ఇంకో జిల్లాకు వచ్చింది. అక్కడ ప్రజలకు ఆ రోగం సోకి వేల సంఖ్యలో చనిపోయిన తర్వాత

యీ అదనపు సిబ్బంది అక్కడకు బయలుదేరింది వారక్కడకు చేరగానే కలరా మరొక రెండు మూడు జిల్లాలకు వచ్చింది. ఈ జబ్బులు రాకుండా నివారణో పాయాలు ప్రభుత్వం తీసుకోవటం లేదు. ప్రప్రథమంగా గత సంవత్సరం ఆంధ్ర దేశానికి నడిబొడ్డులో ఉన్న ఏజెన్సీ ఏరియాలలో యీ అంటు రోగాలు ప్రారంభమై నవి. గుంటూరు జిల్లా మీదుగా చిత్తూరు జిల్లా వరకు, పశ్చిమ గోదావరి జిల్లా మీదుగా శ్రీకాకుళం జిల్లా వరకు పాకినవి. ప్రభుత్వం వాటిని అరికట్టలేక పోయింది. ఈ అంటురోగాలు ఇప్పుడు హైదరాబాద్‌కు కూడ వ్యాపించినవి. ఒక చోట కలరా వస్తే, ప్రభుత్వం తక్షణమే దాని నివారణకు ప్రయత్నించి, అది అసలు రాకుండా ఉండటానికి ఇతర చోట్ల ముందరే తగిన చర్యలు తీసుకోవాలి. ఒక పట్టణంలో కలరా వస్తే, ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ప్రజలకు ముందే కలరా నిరోధక ఇంజక్షన్స్ ఇవ్వాలి. ఇప్పుడు ప్రభుత్వం అట్లా గాక, కలరా వచ్చిన తర్వాత ఇంజక్షన్స్ ఇచ్చే కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. కలరా వ్యాపించ కుండా, ప్రభుత్వం ముందే సెలైన్ వాటర్ సప్లయి చేయాలి. ఈ సంవత్సరం మండుల మాపులో సెలైన్ కరువైపోయింది. దానికి విపరీతంగా బ్లాక్ మార్కెట్ పెరిగింది. అంటువంటప్పుడు ప్రభుత్వం అన్ని గవర్నమెంట్ హాస్పటల్స్‌కు, ప్రయి వేట్ హాస్పటల్స్‌కు సెలైన్ సప్లయి చేయవలసి ఉంది; కాని సప్లయి చేయలేక పోయింది. ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిబంధనలు అమలు జరపటంలో అల సత్వం, నిర్లక్ష్యం చూపించింది. అంటురోగాలు వచ్చి నప్పుడు ఇతర దేశాల ప్రభు త్వములు ఎటువంటి చర్యలు తీసుకొంటారో ఒక ఉదాహరణమూపిస్తాను. ఇండియా నుండి వచ్చిన ఒక రష్యన్ ఇంజినీరుకు స్వోటరం వచ్చినట్లు మాస్కోలో రిపోర్టు రాగానే వెంటనే పది రోజుల వరకు మాస్కో నగరాన్ని ఇతర ప్రపంచముతో సంబంధం లేకుండా చేసి, అక్కడున్న 60, 70 లక్షల మంది ప్రజలకు పూర్తిగా ఇనాక్యులేషన్ ఇచ్చారు. అక్కడి ప్రజలందరికీ ఇనాక్యులేషన్ ఇచ్చిన తర్వాతనే మాస్కో నగరాన్ని ఇతర ప్రపంచంతో సంబంధం కలిగించారు. ఒక వ్యక్తికి మశూ చికం వస్తే, ఆ వ్యక్తికి మశూచికం తగ్గించటమే గాక, అది ఇతరులకు సోకకుండా ఉండటానికి కూడ గట్టి చర్యలు తీసుకొని ఆ రోగాన్ని అరికట్టగలిగారు. ఒక మనిషి యొక్క ప్రాణం విలువ చాలా ఎక్కువైందని ఆ ప్రభుత్వం ఏవిధంగా భావించి తగు శ్రద్ధ తీసుకొన్నదో గమనించమని కోరుతున్నాను. కాని మన ప్రభుత్వం మాత్రం యీ అంటు వ్యాధుల వ్యాప్తిని నిరోధించటంలో ఫెయిల్ అయింది. అంటురోగ నిరోధానికి ఎన్ని చట్టా లున్నప్పటికీ, ఎన్ని రూల్సు ఉన్నప్పటికీ, ఎంత డబ్బు ఖర్చు చెడుతున్నప్పటికీ, మన ప్రభుత్వం అంటురోగాలను అరికట్టలేక పోతు న్నది. ప్రజల ప్రాణాలను కాపాడలేకపోతున్నది. వైజ్ఞానికంగా అభివృద్ధి అయిన

యీ రోజుల్లో, మంచిలు బాగా ఉన్న యీరోజుల్లో, ప్రజా ప్రభుత్వం ఉన్న యీరోజుల్లో అంటు రోగాలతో వేల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారంటే. అందుకు కారణం యీ ప్రభుత్వ వైఖరిలో ఉన్న లోపమే తప్ప వేరుకాదు. ప్రజల పాక్షాత్ ఎడల ఈ ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపించటం లేదు. అంటు రోగాల వ్యాప్తిని నిరోధించి అరికట్టే విషయంలో.ప్రజలకు ముందే ఇనాక్యులేషన్స్ వగైరా ఇచ్చే విషయంలో ప్రభుత్వం అలసత్వాన్ని నిర్లక్ష్యాన్ని చూపిస్తోంది. అంటు రోగాలతో ప్రజలు మరణించటానికి కారణం యీ ప్రభుత్వ వైఖరిలో ఉన్న లోపమే తప్ప వేరుకాదు.

ఈ చట్టం pass చేసే ముందు గత సంవత్సరం ఏమి జరిగిందో, మన యంత్రాంగం ఎక్కడ fail అయింది, మొదలైన విన్నీ పరిగణనలోకి తీసుకొని. అంటు రోగాలు వచ్చినప్పుడు ప్రభుత్వం తన అధికారాన్ని వినియోగించుకొని ప్రజలకు ప్రమాదం రాకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. వాస్తవ మైనపరిస్థితిప్రభుత్వముందు పెట్టాము. అంటురోగ నివారణసందర్భంలోగతసంవత్స రం ప్రభుత్వం fail అయిందనే విషయాన్ని మంత్రిగారు అంగీకరిస్తారనుకుంటు న్నాను. మేము చెప్పిన విషయాన్ని serious గా ఆలోచన చేసి, ఈ చట్టం అమలుజరిపే సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నేను మీ ద్వారా వారికి విన్నవిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

(Sri P. V. Siviah in the Chair)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, అంటు వ్యాధులకు సం బంధించిన శాసనం యి ది వరకు ఆంధ్ర ప్రాంతంలో ఉన్నదని దానిని తెలంగాణా ప్రాంతానికి extend చేస్తామని బిల్లు తీసుకు వచ్చారు. అది మంచిదే. కాదనము. కాని అమలు జరపడంలో మాత్రం అనేక లోపాలు జరుగుతున్నాయి. ఇదివరకు ఎప్పుడో అంటువ్యాధులు వస్తాయని దిగులుగా ఉండేది. ఇప్పుడు అంటువ్యాధులు ఎప్పుడు వస్తాయో నమ్మకం లేదు. ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి. అసలు పోనే లేదు. ఎల్లకాలం ఉండే వ్యాధులుగా తయారు కావడానికి departments యొక్క పొరపాటు ఉన్నదో, లేక శాస్త్రజ్ఞానంలో పొరపాటు వచ్చినదో, లేక అమలు జరిపే వాటిల్లో పొరపాటు వచ్చిందో, లేకపోతే ప్రభుత్వం సమయానికి తీసుకోవలసిన చర్యలలో లోపం వచ్చిందో యింతవరకు బోధపడడం లేదు. ఉదా హరణకు హైదరాబాద్‌లో కలరా వచ్చిందని మనకు తెలుసు. శాసన సభ జరగ బోతున్నది. బైట నుంచి వచ్చిన వాళ్ళము inoculation చేసుకుంటే బాగా ఉం

టుందనే అభిప్రాయంతో ఎవరిని contact చేయాలో మొదట తెలియలేదు— న్యాయంగా చేయగలిగింది Director of Health అయి ఉంటారనుకొని ఆయనను contact చేస్తే ఆయనలేరన్నారు. ఆయనే లేకపోతే ఆయనకు సంబంధించిన వారు యింకొకరు ఉంటారని Telephone guide చూస్తే epidemology శాఖ చూసేవారు ఒక ఆయన ఉన్నారు. ఆయనను contact చేసి M. L. A. quarters లో మేము ఉన్నాము అంటువ్యాధులు వస్తున్నాయి. మేము బైట నుంచి వస్తున్నాము, preventionకు ఏదైనా చూడండి అంటే అది మాకు సంబంధించినది కాదు, Hyderabad Corporation వాళ్ళు చూసుకోవలసిందే మాకేమి సంబంధం లేదు అన్నాడు. అసెంబ్లీ మెంబర్లము. బైట నుంచి వచ్చాము. Corporation తో మాకేమి సంబంధం లేదు. ఈ విషయంలో మాకేమి సహాయం చేయలేరా అంటే- అదంతా వాళ్ళదే నన్నాడు. చివరకు ఆయనతో చాలా తీవ్రంగా మాట్లాడవలసి వచ్చింది. శాసన సభ్యులుగా ఉండేటట్లయితే మీరుపోయి వాళ్ళకు చెప్పాలి. నేను చెప్పలేను అన్నారు. ఈ ఊరు అసెంబ్లీకి వచ్చి మునిసిపాలిటీకి వెళ్లి అక్కడ వాళ్ళకు చెపితే పని ఐరుగుతున్న రూలు వైన ఉన్నటువంటి officersకు ఎవరు ఎక్కడకు వస్తున్నారో అక్కర లేదు. ఈ సందర్భంలో ఒక విషయం జ్ఞాపకం వస్తున్నది. కలకత్తాలో యుద్ధ సమయంలో జనం చచ్చిపోతే Corporation కు Bengal Government కు తగదావచ్చింది. ఎక్కడ నుంచో తిండి లేక కలకత్తా వచ్చారు. వాళ్ళంతా చచ్చి పోతున్నారు. మా వల్ల చచ్చినవికావు. కనుక ఈ శవాలన్నీ బెంగాల్ గవర్నమెంటే ఎత్తేసు కోవాలని Corporation అన్నది Corporation area లో ఉన్నవి కనుక ఎత్తి పారేయాల్సిన పని మాది కాదు. జవాబుదారి మీది మీరే ఎత్తేసుకోమన్నారు. చివరకు ఆ శవాలన్నీ కలకత్తా నగర వీధులలో నెలల కొలది ఉండడం వల్ల వాసన కొట్టి దాని ఫలితంగా వచ్చిన epidemics వల్ల చచ్చిపోవడం జరిగింది. ఇదంతాఎందుకు చెపుతున్నానంటే- highest levelలో ఉన్న officers ఎవరూ జవాబుదారీ తీసుకోవడంలేదు. మా ఊళ్ళో జరిగినటువంటి ఉదాహరణ చెపుతాను. మహమ్మదీయ పాలెం అనే ఊరిలో 40 మంది small pox తో బాధ పడుతూ ఉంటే వాళ్ళందరిని చూచిన తరువాత ఉత్తరం వ్రాస్తే, మాకు ఇంతవరకు report రాలేదు అన్నారు. Report వచ్చింది కదా చేయండి అంటే మా దగ్గర లిమ్ఫ్ లేవు అన్నారు. లిమ్ఫ్ వచ్చిన తరువాత ఏమి చేయాలి అంటే మనుష్యులు రావడం లేదు అన్నారు. మనుష్యులకు కావలసిన పనిముట్లు యిస్తున్నారా అంటే యివ్వడం లేదు. ఆ పనిముట్లు ఏమి యివ్వకుండా inoculate చేయమంటారు. బైలులో ఉండగా మనకు Veterinary dose అని యిస్తూ ఉండేవారు. దబ్బనం తీసుకు

వచ్చి పళ్ళవులకు యిచ్చే పద్ధతిలో పొడుస్తూ ఉంటే ఏడుస్తూ కూర్చునే వాళ్ళు జైలులో. అదే పద్ధతిగా ఉన్నది. Small pox ఎందుకు వస్తున్నది అనేది ఆలోచించాలి. ఇదివరకు seasonal అనుకున్నారు. ఇప్పుడు seasonal గా కాకుండా regular గా రావడానికి కారణం ఏమిటి? మీజిలిస్ వస్తున్నాయి. చాలాప్రమాదంగా ఉన్నది. ఇప్పుడు మలేరియా eradication scheme తీసుకు వచ్చారు. దానిని అమలు జరపడంలో వచ్చిన చిక్కులు ఆలోచించాలి. అక్కడ work చేసే వాళ్ళ సంగతి కూడ ఆలోచించాల్సి ఉన్నది. వాళ్లు మనుష్యులు కారు. దేవుళ్ళు అని, లేక పోతే రాక్షసులు అని పని చేయమని చెప్పను. వాళ్ళకు అవసరం వచ్చి చచ్చిపోతూ ఉండే టప్పుడు కూడ వాళ్ళ సంగతి ఆలోచించే వాళ్ళు ఎవరూ లేరు. మనకు మలేరియా వస్తే అతడికి రాదా? అతను ఇన్యూనా? ఆ ఇన్యూనిటి యిప్పించడానికి ప్రయత్నం లేదు. అతనికి కావలసిన security లేదు. అందుచేత వాళ్లు చెయ్యలేకుండా ఉన్నారు. ప్రాతిపదికతోకి వెళ్ళి ఆలోచించాలి. ఈ మధ్య పోలియో జాడ్యం వచ్చింది. మా ఊరి సంగతి అక్కడ ఉన్న ఆఫీసరులకు ఎవరికీ చెప్పినా లాభం లేక పోతే, అది Press లో పడిన తరువాత ఎక్కడుందో చెప్పమని వచ్చారు. ఊళ్ళో వాళ్ళు పోయి చెప్పుకొనే పరిస్థితిలో లేరు. నోరుగల వాళ్ళం గనుక press లో పడ్డది. అప్పుడు ఎక్కడ ఉన్నదో చెప్పండి అంటూ వచ్చారు. ఏదో యిచ్చారు. Second time యివ్వవలసి వచ్చేటప్పటికి యిబ్బంది పెడుతున్నారు. ఈ department యింత అన్యాయంగా జరగడానికి కారణం ఏమిటి? దీనికి ఎవరైనా బాధ్యత వహిస్తున్నారా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఏ వైపు చూచినప్పటికి అంతా హాయిగా ఉన్నదని reports వస్తున్నాయి. ఇదివరకు రాజకీయ నాయకులు పత్రికలకు Statements యిస్తూ ఉండేవారు. ఇప్పుడు Police constable దగ్గరనుంచి అందరు Statements యిస్తున్నట్లుగా అవుపడుతున్నది. District Health Officer అంతా క్షేమంగా ఉన్నది అంటాడు. మనం బాగాలేదు అంటాము ఈ statement యిచ్చిన వాళ్ళను చూడండిరా అని అడుగుతున్నారు. Cure చేసి అటువంటి statement యిచ్చేటట్లయితే నిజంగా నేను వారికి ధన్య వాదాలు సమర్పిస్తాను. Avoid చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనబడుతున్నది. వేసినటువంటి staff అంతా ఏమి అవుతున్నారు! Departments అన్నీ నడుస్తున్నట్లే ఉంటాయి. ఏదీ నడచినట్లు అవుపడదు. ఆగినట్లు అవుపడదు. రోగాలు ఆగినట్లు అవుపడడంలేదు. ఒక్కటి మాత్రం ఆగిపోతున్నది. చచ్చిన వాడు మళ్ళ పుట్టటంలేదు. దీనిని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది. Extend చేస్తున్నామంటున్నాము. Primary Health Centres పెడుతున్నారు. అవి కూడ సమితులకు attach చేశారు. ఎవరి

క్రింద పని చేయవలెనో తెలియదు. Scheme సీదా నాదా అని యిద్దరు పోట్లాడు కుంటున్నార. District Health Officer పెత్తనమో, B. D. O. పెత్తనమో తెలియడం లేదు. క్రొత్తగా వచ్చిన Decentralization లో control ఎవరిదో తెలియనటువంటి పరిస్థితిలో epidemic report ఎవరు పంపించాలో తెలియకుండా ఉన్నది. రాష్ట్రంలో లిమ్ఫ్స్ తయారు చేశాము అన్నారు. అవి సమయానికి రావు. లిమ్ఫ్స్ చెడిపోతే నష్టపడతారని నాకు తెలుసు. జవాబుదారీ ఎక్కడ వస్తున్నది? Local గా ఉన్న Helth Officer జిల్లా Helth Officer కు నాకు limbs కావాలని telegram యిస్తే ఆ limbs నీవు ఖర్చు చేయక పోతే 'are you going to take responsibility' అంటున్నాడు. కొన్ని చోట్ల మనం వింటున్నాము Small pox కు యిచ్చినవి చెడిపోయినందు వల్ల, కలరాకు యిచ్చినవి చెడిపోయినందువల్ల, యితర జ్వరాలకు యిచ్చినవి చెడిపోయినందువల్ల మళ్లీ దెబ్బ తీటూ ఉంటే ఎవరూ రాకుంటా పోతున్నారు. Planning క్రింద ఖర్చు చేస్తున్నాము. ఇంత ఖర్చు చేస్తున్నా మన రాష్ట్రంలో ఎందువల్ల ఆపలేక పోయారు అనేది సమస్య. మంత్రి గారు మొట్టమొదట తమ ఉపన్యాసంలో చెపుతారేమోనని wait చేసాము. కాని ఏమి చెప్పలేదు. First Reading అయిపోయింది. న్యాయంగా First Reading లోనే serious discussion జరగాలి. Second reading కూడ అయిపోతే మేము చెప్పగలిగిందేమి ఉండేది కాదు. అయితే మంత్రిగారు ఒకటిచెప్పవచ్చు. ఇదేమి ఉన్నది. Regional Committeeకు పంపిస్తున్నాము గదా వారి దగ్గర నుంచి వచ్చిన నాడు చూసుకోవచ్చు అని చెప్పవచ్చు. వచ్చిన తరువాత చెప్పేది ఏమిటో కూడా నాకు తెలుసు. Regional Committeeకూడ ఒప్పుకున్నది. Next stage క్లాజువారీ discussionగదా అని క్లాజులోకి పోతారు. అందువల్ల యిది ఎప్పుడు తేలాలి? సంవత్సరం కావస్తున్నది. ఈ సంవత్సరం లోగా జరిగినటువంటి epidemics గురించి మంత్రిగారు దగ్గర గాని ప్రభుత్వం దగ్గర గాని సమగ్రమైన report ఉన్నదా? ఉంటే epidemics ఎప్పుడూ ఉండాల్సిన స్థితి ఏమి వచ్చింది. ఇప్పుకు కూడ epidemics ందువల్ల ఉంటున్నది. దానికి కారణం చెప్పగలరా? ప్రభుత్వం దీనికి ఏమైనా విచారణ చేశారా? Hospitals లోకి పోతే వాళ్ళకు పూర్తిగా తగ్గేటందుకు ముందు ఇవ్వటంలేదు. ఎవరెవరికి ఏమి సంబంధంవుందో తెలియదు హాస్పిటల్స్‌కి వెళ్లి టీకాలు వేయించుకోమంటారు. హాస్పిటల్సుకు వెడితే మాకు ఏమి సంబంధంలేదు అంటారు. ఈ నాడు రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితి చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో నున్నదనే విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు దీనిని గూర్చి

ఏమైనా చేయగలిగేవారికి నమస్కరిస్తాను, లేకపోతే యింక మన పరిస్థితి యింతే, పోయేవాళ్ళతో మనమూ పోవడానికి ఎదురు చూస్తూకూర్చోవాలి అనే విధంగా వుంటుంది. ఏది ఏమైనా యీ చట్టాన్ని మొత్తం రాష్ట్ర మంతటికి అమలు జరపవలసిందిగా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రామగోపాల్ రెడ్డి :— అధ్యక్షా, శ్రీ రాజాగారు ప్రవేశ పెట్టిన బిల్లును బలపరుస్తున్నాను. (తమించాలి, ఇప్పుడు రాజాగారు కాదు, మంత్రిగారు). ఈ విషయంలో చీటికి మాటికి ప్రభుత్వాన్ని నిందించడంలో లాభం లేదని మనవి చేస్తున్నాను మనదేశంలో జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. ఇప్పుడే మిత్రులు రష్యా సంగతి చెప్పారు అక్కడ యీ విషయములో చాలా అభివృద్ధి జరిగింది అక్కడ జనాభా 18 కోట్లు. తల ఒక్కంటికి 5 ఎకరాల భూమి వుంది.ఇక్కడ 44 కోట్ల మందివున్నారు.ఇంకా రోజు రోజుకు పెరిగిపోతున్నది.దీని వలన దేశం యింకా క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుంది. ఈ విషయంలో ఒక్క ప్రభుత్వమేగాక, యితర రాజకీయ పార్టీలు కూడా బాధ్యత వహించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. ప్రతి గంటకు 570 మంది చొప్పున జననం అవు చున్నారు. సంవత్సరానికి 80 లక్షల జనాభా పెరుగుతున్నట్లు రికార్డు చెబు తున్నది. ఆయా organised political parties గ్రామాలకు వెళ్లి, నాయనలారా ఆపరేషన్స్ చేయించుకోండి, లేకపోతే యితర పద్ధతులను అవలంబించుకోనండి, కుటుంబ నియంత్రణా పథకములు అమలు జరపండి, అని వారికి చెప్పవలసి వుంది. ఆ బాధ్యత నెరవేర్చిన తరువాత ఇక్కడకు వచ్చి విమర్శచేస్తే బాగుం టుంది. ప్రభుత్వంగాని, ప్రజలుగాని కావాలని దేశంలో అనారోగ్యాన్ని కోరు కోరు. అయితే యిప్పుడిది ప్రభుత్వపు శక్తికి మించిన పని అయిపోయినది. గత పది సంవత్సరములలో 1.2% జనాభా పెరుగుతుంది అనుకుంటే 2.15% వరకు పెరిగింది. ఒక్క ప్రభుత్వమేగాక ప్రజలు, ప్రజాప్రతినిధులు బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గంలో పర్యటించి ప్రజలకు అన్ని విషయాలు తెలియజెప్పాలి. నేనునానియోజకవర్గంలో పర్యటించాను.Operation ఖర్చుకు ధనికుల వద్ద నుండి సైకము యిప్పించినాను. ఆపరేషన్స్ చేయవలసిం దిగా డాక్టరును కోరాను.మనబాధ్యతను మనం పూర్తిగా నిర్వహిస్తే, ఆ తరువాత ప్రభుత్వాన్ని నిందిస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. అప్పారావు:— అధ్యక్షా, ఈ సందర్భంలో కొంత మంది మిత్రులు మాట్లాడిన తరువాత తమ అనుమతితో రెండు విషయాలు చెప్పవ

లయుననుకుంటుంన్నాను. ఈ మధ్య శ్రీ రాజాగారు రక్షణనిధి సేకరణ కార్యక్రమ సందర్భంలో మాప్రాంతమునకు వచ్చినప్పుడు కలరా పేషెంట్సువున్న వార్డును సందర్శించారు. ఆగర్భశ్రీమంతులై, మంత్రులైనా, వారు ఎంతో నిరాడంబరంగా అక్కడకు వచ్చారు. పైగా ఆవార్డులో తీవ్రంగా కలరా వ్యాధిగ్రస్థులైన పేషెంట్సు వున్నారు. ఎవరికైనా లోపలికి రావడానికి సంకోచం వుంటుందనే వుద్దేశంతో వారు ఎవరికైనా భయంగా వుంటే రావద్దు, నేను చూస్తాను, అని వారు లోపలికి వెళ్లారు. వారు ఒకరిని లోపలికి పంపడానికి యిష్టం లేక మేము కొంత మందిమి వారితో వెళ్లాము. ఎంతో ధైర్యంగా, నిరాడంబరంగా వారు ఆవార్డులోకి వచ్చి వ్యాధిగ్రస్తులను చూశారు డాక్టర్సుకు, ఆరోగ్యశాఖాధికారులకు అమూల్యమైన సలహాలు యిచ్చారు. అంతేగాక, ఆసమయంలో ఆసుపత్రికి కావలసిన అవసరాన్ని, మంచిచెడ్డలను తెలుసుకున్నారు. వారి రాకవలన పర్మినెంటు వార్డు వేద్దామని పంచాయితీ అనుకుంటున్నా తడికెలు, పైన తాటాకులు లేని ఆవార్డును వారు మంత్రి వెళ్లిన తరువాత పునర్నిర్మించడం జరిగింది. మంత్రిగారు ఎంత శ్రద్ధగా వచ్చి చూశారో ఉద్యోగులు కూడ అంత శ్రద్ధతో పనిచేస్తే వ్యాధులు తప్పక అరికట్ట బడతాయని చెప్పడంలో నాకు సందేహంలేదు. మిత్రులు కొంత మంది ఉద్యోగులగూర్చి ఉనరలైజ్ చేసి కొన్ని విషయాలు చెప్పారు. ఆ విషయాలతో నేను పూర్తిగా ఏకీభవించలేను. విజయవాడలో కాని వ్వండి. యితర చోట్ల గానివ్వండి యీవ్యాధి సోకినప్పుడు అది విస్తరించకుండా వుండాలనే గాఢమైన కాంక్షతో రేయింబవళ్లు సిన్సియర్‌గా పనిచేసిన ఉద్యోగులను నేను చూసాను. కొన్నిచోట్ల మందులు లేని కారణాలచేత, యితర కారణాలచేత కొంతమంది ఔదాసీన్యంగా వుంటే వుండవచ్చు. అయినప్పటికి ఎంతో శ్రద్ధగా పనిచేసిన ఉద్యోగులను నేను చూశాను. మళూచికంగాని, కలరాగాని అన్ని కులాల్లోను విజృంభిస్తూన్నవి. ఊడ్పులకాలంలో వ్యవసాయ కూలీలు యితర ప్రాంతాల నుండి batchesగా కలిసివస్తుంటారు. అందులో కొంతమంది ఏ కారణంచేతనో యీ వ్యాధి సోకడం, కొంతమంది చనిపోతూ వుండడం జరుగుతున్నది. దానితో తక్కిన వారు భయంగా తమ ప్రాంతాలకు పారిపోతూ వుండడం కూడా జరుగుతున్నది. దీనివలన వ్యవసాయం పనులకు ఎంతో ఆటంకం ఏర్పడడం జరుగుతున్నది. అంతేగాక, చుట్టుప్రక్కల గ్రామాలకుకూడ ఆవ్యాధి విస్తరించడం జరుగుతున్నది. ఈవిషయంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసివున్నదని తమద్వారా మనవి చేస్తున్నాను. బహుశా ఉదయంపూట 7 గంటలకు ఉడికీవుడ

The Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1962

కని తిండి తినడం మురుగు కాల్వలలో నీరు త్రాగడం వారికి ఆ వ్యాధివలన వస్తున్నదనుకుంటాను. ఈ విధంగా యీ వ్యాధి వ్యాపించకుండా నివారణోపాయాలు తీసుకోగోర్తాను. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లుగా అన్ని కాలాలలోను యీ వ్యాధి వస్తున్నది. దీనిని అరికట్టడానికిగాను మంత్రిగారు చేస్తున్న ఆదర్శమైన కృషిని ఫలోన్ముఖం చేసే విధంగా ఉద్యోగులు చేస్తారని ఆశిస్తూ యిఁతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీజి.సి.వెంకన్న:— అధ్యక్షా, మలేరియా, మొదలైన అంటువ్యాధుల విషయంలో చాలా గట్టి చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, చాలా అంటువ్యాధులు త్రాగడానికి మంచినీరు లేక పోవడం వలన వస్తున్నవి. ఏ నీరు త్రాగడానికి మంచిది, ఏది చెడ్డది అనేది కూడా పరిశీలించడం లేదు. అంతే గాక అనేక గ్రామాలలో త్రాగడానికి మంచి నీటిని కూడా ప్రభుత్వం supply చేసిన పాపాన పోలేదు. చాలా గ్రామాలు వర్షం పై ఆధారపడవలసి వస్తున్నది. అందులో ఎంతోమురికి, పెంటకారివుంటుంది. ఆ నీటిని త్రాగివారు వ్యాధుల పాలు అవుతున్నారు. కనీసం ప్రతిగ్రామంలో మంచినీటి సరఫరా అయినా జరిగేట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇప్పుడు గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లు హెల్త్ సెంటర్స్ వచ్చాయి జిల్లాలో హెల్తు ఆఫీసరు వున్నారు ఒకవైపు నార్మల్ డిపార్టుమెంటు వుంటోంది. అది హెల్తు విషయాలు చూస్తుందని పంచాయతి సమితివారు ఊరుకుంటారు, పంచాయతి సమితివారు చూస్తారని వారు ఊరుకుంటారు. రాష్ట్రమొత్తం మీద ప్రతి జిల్లాలోకూడ నార్మల్ డిపార్టుమెంటువారి హెల్తుఇన్స్పెక్టరులను కంటిన్యూ చేస్తున్నారు కాని వారు పనిచేయడం లేదు. ప్రభుత్వం డబ్బు ఖర్చు చేస్తూనే వుంది. అవతలవారు పని చేయకుండా రిపోర్టులు పంపించడం జరుగుతోంది. అందువల్ల ఆ డిపార్టుమెంటును తీసేసి పంచాయతి సమితులకు అప్పజెప్పితే ఆ హెల్తు సెంటర్సులోని డాక్టరులు జవాబుదారీవహించి పనిచేయడానికి అవకాశం వుంటుంది.

మలేరియాకు సంబంధించి కొన్ని గ్రామాలు నోటిపై చేస్తారు. మలేరియా ఎరాడికేషన్ చేయాలంటారు. దానికి సంబంధించినవారు సంవత్సరానికి రెండు సార్లు రావాలని వుంటే ఒకదఫావచ్చి, రెండవసారిరారు. గ్రామాలలో రోగాలు ఎక్కువవుతున్నాయి. పంచాయతి సమితులు వచ్చిన తరువాత హెల్తు ప్రోగ్రాం ఫెయిల్ అవుతోంది. గ్రామాల చుట్టుప్రక్కల గుంటలలో వర్షం నీరు వుండడం

జరుగుతోంది. ప్రతిగ్రామంలోను పెంటదిబ్బలు వుంటాయి. హెల్తు డిపార్టు మెంటు వారు హరిజనుల ఇండ్లదగ్గర వుండే పెంటదిబ్బలను తీయించే ప్రయత్నం చేయడంలేదు. పెంటదిబ్బలున్నంత కాలం అంటురోగాలు పోవడానికి అస్కారం లేదు. కాబట్టి ప్రతిగ్రామంలోను పెంటదిబ్బలు, మురుగు నీటి గుంటలు తీయించి నట్లయితే కొంతవరకు యీ రోగాలు అరికట్టడానికి అవకాశం వుంటుంది. సుగాలీ తాండాలకు ఇదివరకు మలేరియా పిల్స్ యిచ్చేవారు. ఇప్పుడు మలేరియా ఎక్కువగా వచ్చినా ఆ పిల్స్ యివ్వడంలేదు. హాస్పిటల్స్ లేని గ్రామాలలో ప్రభుత్వం వారు యీపిల్స్ సప్లయి చేయిస్తే బాగుంటుందని మనవిచేస్తూ బిల్లుకు అవకాశ మిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ ఉగమిస్తున్నాను.

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట) :— అధ్యక్షా, అంటురోగాల గురించి ఇదివరకు అసెంబ్లీలో కూడ ప్రశ్నవచ్చింది. కుష్టువ్యాధిలో అంటురోగము కూడావున్నది. కుష్టురోగులను వీధులలో తిరగనిస్తున్నారు. ఈ వ్యాధికి కొన్ని అమెరికన్ హాస్పిటల్స్‌లో కూడా చికిత్సచేస్తున్నారు. వారు సైద్యంచేస్తున్నారు. కాని భుక్తికి మాత్రం వీధులలో వదులుతున్నారు. ఆ అమెరికన్ మిషనరీస్‌కు ప్రభుత్వం కొంతసొమ్ము యిచ్చి భుక్తికి ఏర్పాట్లుకూడ చేస్తే బాగుంటుంది. ఆ రోగులు బయటకు రాకుండా చేయాలనే సూచన వచ్చింది. మంత్రిగారు ఆలోచిస్తా మని చెప్పారు. ఇప్పుడైనా యీ విషయం ఆలోచించాలని చెబుతున్నాను. కె. జి. హాస్పిటలులో కుష్టురోగులను చేర్చుకోవడం లేదు. ఈ విషయాన్నికూడ మంత్రిగారు దృష్టిలోకి తీసుకోవాలని చెబుతున్నాను. డెల్టా ఏరియాలో కలరా, మశూచి మున్నగు అంటువ్యాధులు విపరీతంగా వస్తున్నవి. గ్రామాలలో కాలవలలోని వీరు చెరువులలోనినీరుపశ్రీజలు త్రాగుతారు. గ్రామాలలో మరుగుదొడ్లు వుండవు. కాల వగట్లపైననే ప్రజలు మలమూత్రాలు విసర్జించడం జరుగుతోంది. ముఖ్యంగా మరు గుదొడ్ల ఏర్పాటుద్వారా యిటువంటి అంటువ్యాధులను అరికట్టడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను పశ్చిమగోదావరి జిల్లాలో నర్సాపురం హాస్పి టలులో గత రెండు మూడు సంవత్సరాలనుంచీ చేరిన ఏ అంటురోగికూడ తిరిగి బ్రతికిరావడం లేదు. ఈ వార్త పత్రికల్లోకూడ వస్తోంది. నా అనుభవంలో — మూడేండ్లక్రితం ఒక డాక్టరు వచ్చారు. అప్పుడు ఆ హాస్పిటలులో చేరిన కలరా పేషెంట్సు బ్రతికారు. కాని ఆ తరువాత ఎవ్వరూ బ్రతకటంలేదు. అక్కడ మందులు వుండడంలేదు. ఉన్నా, డాక్టరులు శ్రద్ధతీసుకొని కృషిచేయడం లేదు. లంచగొండితనంవుండనేవున్నది. అంటురోగంసోకినవారుసంధ్యలసంఖ్యలోవుంటుంచే

చాల తక్కువ సంఖ్యను అక్కడి హెల్తు డిపార్టుమెంటు వారు చూపించడం జరుగుతోంది. ఒక సంవత్సరం మూడు వందల మందికి సోకినట్లు మునిసిపాలిటీలు కాన్సిలర్లు లెక్కవేస్తే, ఒక్క 15 మందికిమాత్రమే అంటురోగం వచ్చిందని వారు అన్నారు. మిగతా వారికందరికీ అంటురోగం కాదు. ఆజీర్తిరోగం అన్నారు, రోగులు వాంతులు, విరోచనాలతోనే చనిపోతున్నారు. దానిని కలరా అనినా అనక పోయినా ప్రజల ప్రాణాలు మాత్రం పోతున్నాయి. అటువంటప్పుడు కలరా కాదు అని శ్రద్ధ చూపక పోవటం పొరపాటు. మేము చాల జాగ్రత్తగా ఉన్నాము కాబట్టి తక్కువ కేసులే వచ్చాయని చెప్పడానికి ఇటువంటి రిపోర్టులు పంపటం జరుగుతోంది.అక్టోబరు నెలలో నర్సాపురంలో కలరావచ్చి కొంతమంది చనిపోయారు. ఆ ఔనులో పెద్ద ఆందోళన వచ్చింది. మంచినీటి సరఫరా లేనిచోట ఇటువంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. పాలకొల్లులో మంచినీరు సరఫరా అవుతుంది కాబట్టి అక్కడ ఇటువంటిఅంటువ్యాధులు ఎప్పుడూవ్యాపించవు.నర్సాపురం, భీమవరం,మార్టేరు మున్నగు ఔనులలో మంచినీటి పథకాలు లేకపోవటం వల్ల అంటు వ్యాధులు విపరీతంగా వస్తున్నాయి. పాలకొల్లులో యీ వ్యాధి వచ్చినా తేలికగా పోతుంది. ఉద్యోగులు అనేకచోట్ల నిజాయితీతో పనిచేస్తున్నా కొంతమంది సక్రమంగా తమ ధర్మాన్ని నిర్వహించడం లేదు. కలరా వచ్చినప్పుడు నర్సాపురం మధ్యనుంచి వెళ్లేకాలవలో శవం కొట్టుకు పోతోంది. ఆ శవాన్ని తీసేవాడు లేరు. మునిసిపాల్టీ వారు పోలీసు డిపార్టుమెంటు వారికి తెలిపితేపీరు మీకెందుకు ఊరుకోండి అన్నారు. నేను ఫోనుచేస్తే మీరే తీయించలేక పోయారా అన్నారు. మీకు భయమయితే రండి, మేము దగ్గరఉండి తీయిస్తామని చెప్పాము. మేమే ప్రయివేట్‌గా తీస్తే మరొకరకంగా పరిణమించవచ్చునని అట్లా చెప్పాము.అయినా రాలేదు. ప్రభుత్వోద్యోగులు యీ విధంగా బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న ఉదాహరణలున్నాయి. కాలువ గట్లపై పి.డబ్ల్యు. వారు revetment వేయడం వల్ల ఆ గట్లు అందంగా ఉన్నాయి. అక్కడనే ప్రజలు మలమూత్రాదులను విసర్జిస్తూన్నారు. ఆ విధంగా చేయకుండా తగిన ప్రచారం చేయాలి. ఆ రకంగా విసర్జించటం వల్ల అదంతా కాలువలోనికి చేరుతోంది అని ఆ నీటినే మనం అన్ని విధాలా వాడుకుంటున్నామని ప్రచారం చేయాలి. ఇందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ వారు ప్రత్యేకమైన పథకం రూపొందించి ప్రజాప్రతినిధుల సహకారంతో పౌర బాధ్యతలు ప్రజలు గుర్తెరిగేటట్లు చేయాలి. కాలువ గట్లపై మల మూత్రాదులను విసర్జించే తత్వం పోగొట్టడానికి మనంకృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. వేమయ్య:— అధ్యక్షా, చాలా మంది మిత్రులు చెప్పారు. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా కొద్దివిషయాలే చెబుతాను. Prevention is better than cure అనునదిఅందరికితెలిసినదే. Preventive measuresను అమలు చేయడంలో విఫలం అవుతూండడం వల్లనే ఇబ్బందులు వస్తున్నాయి. దాహం అయినప్పుడు బావి త్రవ్వడం కంటె ముందుగానే ఏదైనా చేయడం మంచిది. కలరా మొదలైన అంటు వ్యాధులు వచ్చినపుడు ఉంటున్న శ్రద్ధ అవి రాక పూర్వం ఉండడం లేదు. ఆ జాగ్రత్త ముందునుంచి ఉంటే చాలా బాగుంటుంది. Spread కాకుండా అరికట్టడానికిpreventive measuresనుఅమలు చేయడానికి కావలసిన సదుపాయాలు చేయాలి. ఇందుకు ముఖ్యంగా protected water supply, మలమూత్ర విసర్జనకు ఏర్పాట్లు, step wellsను draw wells గా convert చేయడం వంటివి కావాలి. రకరకాలైన జబ్బులను తెచ్చే agents లేకుండా చేయాలి. లింఫ్ సప్లయి గురించి కూడ చెప్పారు. సకాలంలో అది రాక పోవడం వల్ల చెడిపోయిన విషయం నా దృష్టికి వచ్చింది. దీని వల్ల కొంచెం ఇబ్బంది అవుతోంది. ఆ విధంగా చెడిపోయినవి వాడడం వల్ల కొన్ని అనర్థాలు కలుగుతున్నాయి. ఈ విధంగా ఆరోగ్యం రక్షించే డిపార్టుమెంటు వల్ల అనారోగ్యం సృష్టించే రిపోర్టులు కొన్ని వస్తున్నాయి. ఇటువంటి విషయాలలో కూడా డిపార్టుమెంటు జాగ్రత్త తీసుకోవాలి. ప్రచారం effective గా జరగాలి, జిల్లాలలో ambulance సకాలానికి రావడంలేదు. డి. ఎమ్. వోకు ఒకసారి నేను ఉత్తరం వ్రాస్తే మాకు సంబంధం లేదు. Fire Officer ను కనుక్కోవాలని అన్నారు. హెల్తు ఆఫీసరును అడిగితే మాకు అసలు తెలియదు అన్నారు. సకాలంలో ambulance రాక patient ను మరొక రకంగా తీసుకు వెళ్ళడంజరుగుతోంది. Immediateగా spot కు తీసుకు వెళ్లే ఏర్పాట్లు జరగాలి. Epidemicsకు సంబంధించిన కొన్ని vans supply చేసారు. వేలకొద్ది రూపాయలు ఖర్చు చేసి వాటిని కొంచె అవివృధాగాపడి ఉన్నాయి. ఎన్ని vans ఉన్నాయి. ఎన్ని ambulances ఉన్నాయి. ఎన్ని సరిగ్గా పని చేస్తున్నాయి, ఎన్ని వృధాగా ఉన్నాయో చూడ వలసి ఉంది. దానినికూడా మంత్రిగారు దృష్టిలోనికి తీసుకోవాలి. హెల్తు చట్టాలకు సంబంధించిన రూల్సు సక్రమంగా implement కావడం లేదు. హెల్తు స్టాఫుకు సరియైన powers ఇవ్వాలి. అందుకు తగిన సిబ్బంది కావాలి. హెల్తు డిపార్టుమెంటు నుంచి లా డిపార్టుమెంటు వంటి మరొక డిపార్టుమెంటుకు డిపార్టుమెంటుల మధ్య కాగితాలు తిరగడంలో చాలా జాప్యం జరుగుతోంది. తగిన సవ

రణలు చేసుకొని effective గా implement చేసుకుంటేనే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి వీలవుతుంది. వీటి నన్నింటిని మంత్రిగారు దృష్టిలోనికి తీసుకొని rectify చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్:— అధ్యక్షా, రీజినియల్ కమిటీకి బిల్లును పంపే సందర్భంలో గౌరవ సభ్యులు చేసిన విమర్శను నేను విన్నాను. ఈ సంవత్సరం అనుకోకుండా కలరా ఎక్కువగా వచ్చిన మాట నిజమే. ఇదివరకు అంటు వ్యాధులనేవి ఏదో ఒక కాలంలో వస్తూ ఉండేవి. ఇప్పుడు కాలంతో నిమిత్తం లేకుండా వస్తున్నాయని వారు సెలవిచ్చారు. కలరా తప్పితే మిగతా అంటు వ్యాధులు రావడానికి కాలం అంటూ లేదు. కలరా మాత్రం కాలువలో నీరు ప్రవహించే రోజులలో వస్తూంటుంది. ఈ సంవత్సరం ఎక్కువ తీవ్రంగావచ్చింది. కడప, కర్నూలులో బయలుదేరి తరువాత బెజవాడ వచ్చింది. ఏ అంటు వ్యాధి అయినా విజయవాడ వచ్చిన తరువాత ఇతర ప్రాంతాలకు వ్యాపించడం చాలా తేలిక. రోడ్లపైన రైళ్లపైనజనంఎక్కువగావచ్చి floating populationఎక్కువగాఉండే పట్టణం అది. విజయవాడలో రాగానేల తిత్వతరింగా తగ్గించడానికి కృషిచేసాము. కాలువలు ఉన్న ఇతర చోట్లకు వ్యాపించింది, అక్కడ కూడ ప్రభుత్వం వద్ద ఉన్న సదుపాయాలను బట్టి తగిన చర్యలు తీసుకొన్నాము. ఈ సంవత్సరం కొంత ఉధృతంగా వచ్చిన మాట నిజం. కొంత మంది చనిపోయిన మాట నిజం. అందుకు నా సానుభూతిని వెల్లడిస్తున్నాను. ఇది ప్రభుత్వం శ్రద్ధ తీసుకోక పోవడం వల్ల జరిగింది కాదని మనవి చేస్తున్నాను. కలరా ఇనాక్యు లేషన్‌కు సప్లయి జరిగింది. అక్కడక్కడ కొన్ని చోట్ల సప్లయి కాలేదని నాకు తెలిసింది. దానికి తగిన చర్య తీసుకున్నాం. కలరా తగ్గుముఖంలో ఉందని మనవి చేస్తున్నాను. కాలువ గట్లు పాడుచేయడం వల్ల అదంతా కాలువ లోనికి ప్రవహించే మాట నిజమే. దానికి ప్రభుత్వం చేసే దానికంటె public workers, శాసన సభ్యులు ఎక్కువ ప్రచారం చేయవలసి ఉంటుంది. కాలువగట్లు పాడుచేసే వారి నందరిని కొట్లో పెట్టడ మంటే జరిగే పనికాదు, దానివల్ల చాలా అసంతృప్తి వస్తుంది. మాగాణి ఊళ్ల లోనే ఎక్కువ ఇలా జరుగుతోంది, లెట్రైన్సు ఏర్పాటు చేయాలని ...

శ్రీ జి. సి. వెంకన్న:— గౌరవనీయులైన మంత్రిగారు శాసన సభ్యులు తదితరులు ప్రచారం చేయాలంటున్నారు.పంచాయతి సమితలలో శానిటరీ ఇనస్పెక్టర్లు, హెల్తు విజిటర్లు వీరంతా ఉన్నారు. Preventive measures

తీసుకొనడం ప్రచారంచేయడం వారివిధి. వారి పని సక్రమంగా చేసేటట్లు మంత్రి గారు చూడాలని కోరుతున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ :— ఆఫీసర్లు శ్రద్ధతీసుకొనవలసిన మ్యాటీ ఉన్నది. కాని ఆఫీసర్సు చెప్పినవి కొందరు పాటించరు. దానికి పబ్లికువర్కర్సు, శాసన సభ్యులు, ఉద్యోగేతరులు ఎక్కువ ప్రచారం చేయవలసిఉన్నది. పబ్లికు లెట్రిన్సు ఎక్కువ చేయాలన్నారు. గ్రామాలలో చాల చోట్ల పబ్లికు లెట్రిన్సు కట్టింపబడ్డాయి. Flush Outs ఏర్పరుచ బడ్డాయి. కాని ఎవరూ ఉపయోగించరు. రాత్రిళ్లు దానిలోకి వెళ్ళడానికి భయంగా ఉంటుంది. ముందుగా ఉపయోగించిన వారు చేతకాక చెడగొట్టి వస్తారు. తరువాత ఎవరూ వెళ్ళరు. భారత దేశం మొత్తంమీద హెల్త్ కౌన్సిల్ మీటింగులో ఒక పాలసీ నిర్ణయానికి వచ్చారు. పబ్లికు లెట్రిన్సుకంటె ప్రతిఇంటిలో లెట్రిన్సు ఉండడమే హెచ్చుగా ప్రోత్సహించాలనే విధముగా జరుగుతోంది. కనుక తగిన చర్యలు తీసుకుంటున్నామనీ ఇంకా ఎక్కువగా యీనాడు వ్యాధులు వ్యాపించకుండా చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో ఈ చట్టం కూడా ఉండాలని రూల్సు ప్రకారం రిజియనల్ కమిటీకి వెళ్ళవలసి ఉన్నది. కనుక రిజియనల్ కమిటీకి పంపించి వారి రిపోర్టు కూడా తెప్పించాలని నేను ప్రవేశపెట్టిన తీర్మానమును సభ వారు ఆమోదించాలని కోరుతున్నాను.

Temporary Chairman: —The question is :

"That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1962 be read a first time."

The motion was adopted.

Sri Y. Sivarama Prasad:—Sir, I beg to move :

"That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1962 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Temporary Chairman :—The question is :

"That the Epidemic Diseases (Andhra Pradesh Extension and Amendment) Bill, 1962 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted.

The Andhra Pradesh Prevention of Couching Bill, 1962.

Sri Y. Sivarama Prasad :--Sir, I beg to move :

"That the Andhra Pradesh Prevention of Couching Bill 1962 be read a first time."

Temporary Chairman :--Motion moved.

శ్రీ వై. శివరామప్రసాద్ :— కొందరికి కంటిలో పొరలు వేస్తాయి. లోపల రంధ్రంలో ఒక lens మోస్తరుగా form అవుతుంది. అదితీసివేస్తే చూపు బాగా కనబడుతుంది. కొన్నిచోట్ల కొందరు ఏ క్వాలిఫికేషను లేని నాటు వైద్యులు ఉన్నారు. వారుకళ్లు బాగుచేస్తామని బయలుదేరి వీధి ప్రక్కన నాలుగు రోడ్లు కలిసే చోట్ల ఉంటారు. వారు సూది పట్టుకుని తెల్లగుర్రిడ్డు నల్ల గుర్రిడ్లు కలిసేచోట రంధ్రం చేస్తారు. ఒకసారి కనిపించినట్లున్నప్పటికీ అది సెప్టిక్ అయి పుండు అయి కన్ను చెడిపోయి కొన్నాళ్ళకు కన్ను తీసివేయవలసిన పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రాంతంలో Prevention of Couching Act ఉంది. ఇదివరకు మదరాసు నుంచి వచ్చిన ఏరియాకు ఇది వర్తిస్తుంది, కనుక యిప్పుడు ఈ చట్టాన్ని తెలంగాణా ఏరియాకు కూడా వర్తించేటట్లు ఈ బిల్లు ప్రతిపాదించబడినది. ఇది కూడా రిజియనల్ కమిటీకి వెళ్ళవలసి ఉన్నది. కనుక దీనిని ప్రథమ పఠనము చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, కంటి వ్యాధుల నివారణ కోసం ఏమీ తెలియని వారు పూనుకుంటున్నారని మంత్రిగారు చెప్పినది యదార్థం. దాని విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నందుకు సంతోషం. Act లో శ్రద్ధ ఉంటుంది గాని ఆచరణలో లేదు. ఇంతవరకు నాకు తెలిసిన కేసులలో వారు చెప్పిన పద్ధతి అవలంబించారు. ఒక సూది తీసుకొని పోడవటం. కండ్లు వచ్చాయని అనుకొంటారు. Septic అయి కండ్లు పోతాయి. Eye Hospitals పెడతారు. వాటి అన్నింటి మీద ప్రభుత్వం enquiry చేసినదా ? ఎన్ని కేసులలో కండ్లు బాగుపడుతున్నాయి ? ఎన్ని కేసులలో septic అవుతున్నాయని ప్రభుత్వం enquiry చేసినదా ? మోడిగారు వచ్చారు. ఆయన పదిహేను రోజులుంటారు. తరువాత ప్రయాణ మవుతారు. చివర రోజున చేసిన ఆపరేషనుకు follow up ఏమిటి ? ఆయనకు ప్రభుత్వం equipment, assistance యిచ్చిన తరువాత కూడ చివర రోజున చేసిన ఆపరేషనకు follow up లేకపోతే ఎట్లా ? అందుచేత follow up విషయం చూడకపోతే నిరుపయోగంగా ఉంటుంది. గుంటూరులో

నాకు తెలిసిన ఆసుపత్రి ఒకటి ఉంది. దాని పేరు చెబితే యిబ్బందిగా ఉంటుంది. కాని ఎవరైనా అక్కడికి పోతానని నాతో అంటే అక్కడికి పోయేదానికంటె యింటికి పోయి నిద్రపోవడం మంచిదని చెబుతాను. అక్కడికి పోయిన వారి కండ్లు పుండ్లు పడుతున్నాయి. సెప్టిక్ అవుతున్నాయి. జనరల్ హాస్పిటల్సులో కూడా follow up ఉండడం లేదు కంటి వైద్యంలో cure కంటె follow up చాలా ప్రధానం. అంత మందికి beds ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. రోజుకి 20-30 కాదు 100-150 ఆపరేషన్సు ఉన్నాయి, కేటరాక్టు తీసివేసిన తరువాత ఏమి జరిగిందని కనుక్కుంటున్నారా ? ఈ ఆక్టు ప్రకారం D. M. O. ఎన్ని కేసులలో septic అయినదని ఆడిగారా అని అడుగుతున్నాను. ఈ చట్టం అవసరమే, అమలు జరపటానికి enablingగా ఉంటుందని దీనిని welcome చేస్తున్నాను. oppose చేయను.

(*Mr. Deputy Speaker in the Chair*)

కాని చట్టం అమలులో ఉన్న లోపాలను సరిచేయాలి. ఎన్ని కేసులు failure అయినవో ఎన్ని కేసులు సెప్టిక్ అయినవో, special గా study చేస్తే ఉపయోగంగా ఉంటుంది. ఆక్టు ఉద్దేశ్యం మంచిదే గాని సరిగా అమలు జరగటం లేదు దాని ఉద్దేశ్యాలను నష్టపరచకుండా అమలు చేస్తే ఆక్టు యొక్క ప్రయోజనం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, ఇది ఆంధ్ర ప్రాంతములో అమలులో వున్నదని, దీనిని తెలంగాణా ప్రాంతానికి వర్తింప చేయాలనే ఉద్దేశ్యముతో ప్రవేశపెట్టబడినదని చెప్పారు. ఆంధ్రలో చాల కాలము నుంచి అమలులో వుంది, అక్కడ Unqualified Doctors operations చేయడము వల్ల ఎంతమంది గ్రుడ్డివారయి పోయారు. ఎంతమందికి సెప్టిక్ అయినది. ఆంధ్రలో ఈ విధముగా లాభదాయకముగా వున్నది కాబట్టి తెలంగాణాకు వర్తింప చేస్తున్నాము అని ఉపోద్ఘాతములో కొన్ని figures ఇస్తే బాగుండేది. మనము చట్టము చేస్తాము. పోతాము. కాని దాని వల్ల కలిగే లాభము ఏమిటి? హైదరాబాదు వంటి నగరములో కంటి జబ్బుకు సంబంధించిన హాస్పిటల్సు వుంటాయి. కాని గ్రామాలలోని ప్రజలు అప్పుచేసి ఏ హైదరాబాదు పట్టణానికో వస్తే 3,4 రోజులు హాస్పటల్ చుట్టూ త్రిప్పుతారు. 3,4 రోజులు ఇక్కడ ఉండడ మంటే ఎంతోఖర్చు అవుతుంది. 3,4 రోజులు త్రిప్పుట వలన ఇక లాభము లేదని అదే హాస్పిటల్‌లో పని చేసే డాక్టరు ఇంటికి వెడితే రు. 10/- రు. 15/- లో తీసుకొని మందు వేస్తాడు

10 నిమిషాలలో అద్దాలుయిస్తారు. కనుక ప్రభుత్వము చట్టముచేసినంత మాత్రాన చాలదు. దీని వల్ల ఎంత లాభమయినది అని ప్రతి సంవత్సరము reviet చేసి బడ్జెటు సెషను సందర్భములో ఒక note ఇస్తే బాగుంటుంది. దీని వల్ల కలిగే లాభము చెపితే సంతృప్తి పడడానికి, మా అంగీకారము తెల్పడానికి వీలు వుంటుంది. ఈ విధముగా చేయడము చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, కంటి వ్యాధులకు సంబంధించిన అమెండుమెంటు బిల్లు స్వల్పమైనది. తెలంగాణా ప్రాంతానికి అమలు చేయడానికి వ్యతిరేకత ఏమీ లేదు. ప్రజాప్రతినిధులమయిన మనము ప్రజలకుకలిగే ఇబ్బందలు ఈ సందర్భములో చెపితే, ప్రభుత్వము వాటిని rectify చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఈ సందర్భంలో చెప్పవలసి వచ్చినది. కంటి వ్యాధులకు గవర్నమెంటు తీసుకొనే చర్య చాల స్వల్పముగా వుంది. కనీసము జిల్లాహెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్‌లో కూడ ఈ కంటి జబ్బులకు సంబంధించి డాక్టర్సు వుండరు. Honorary Doctors వుండడము వల్ల వారము రోజులు హాస్పిటల్‌కు వెళ్లినా డాక్టరు రాలేదని నిరుత్సాహముతో పల్లెలకు వెళ్లిపోయిన సంగతి నాకు తెలుసు. కాబట్టి జిల్లా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సులో అయినా కంటి డాక్టర్సు వుండడము అవసరము. లేకపోతే Private Doctors వద్దకు పోయి treatment పొందాలి. operation చేసిన కాలములో హాస్పిటల్‌లో admission కు ప్రత్యేకత ఏమీ కన్పించడము లేదు. Beds లేవు. Accommodation లేదు కాబట్టి కంటిజబ్బుకు operation చేసినపుడు అక్కడ ఉండే వసతి ఏర్పాటు చేయడము చాలా అవసరమని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు డాక్టర్సు కూడ చాల అశ్రద్ధ చూపిస్తున్నారు.

(*Mr. Speaker in the Chair*)

ఇందిటిసారి నేను, మిత్రులువిశ్వేశ్వరరావు గారు కలిసి ఒక తీర్మానము తెచ్చాము. సరోజినీదేవి హాస్పిటల్‌లోకంటి జబ్బుకు ఇంజక్షన్సు ఇస్తే కాళ్లు, చేతులుతన్నుకొని ఒకరో, ఇద్దరో,చావడము జరిగింది. ఇది subject to correction అని మనవిచేస్తున్నాను.అసెంబ్లీలో మంత్రిగారి దృష్టికితెచ్చినాము. దానిపై నవిచారణ జరిపించారు. పెద్ద హాస్పిటల్‌లోనే ఈ విధముగాజరిగితే పల్లెలవిషయము వేరే చెప్పక్కర లేదనుకుంటాను. కనుక ప్రజలకు protection ఇచ్చేదానికి కృషి చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ :—ఈ Couching Billను ప్రవేశపెడుతూ ఇది ఆంధ్ర ఏరియాలో అమలులో ఉన్నదని, దానిని తెలంగాణాకు

వర్తింప జేయుట దీని ఉద్దేశము అని చెప్పాను. ఇక్కడ అమలులో పెడితే వచ్చే లాభము ఏమిటి అని కొందరు ప్రశ్నించారు. ఆంధ్ర పరియాలో ఈ couching జరుగుతున్నట్లు మా noticeకు రాలేదు అలా జరిగితే వారిని వెంటనే prosecute చేసి, శిక్ష విధించబడుతుంది. ఆ provision ఇక్కడ లేదు కనుక ఇప్పుడు ప్రవేశ పెట్టబడినది. అమలులో పెట్టాలనే ఉద్దేశముకాని పట్టినే కాగితము మీద pass చేయడానికి కాదు. కొన్నికొన్ని హాస్పిటల్స్‌లో qualified Doctors operation చేసినప్పటికి sceptic జరుగుతున్నదని చెప్పారు. నూటికి నూరు success అవుతాయని ఎవ్వరూ చెప్పలేరు. General Surgeryలో కూడ ఇలాంటివి జరుగుతూ ఉంటాయి. డాక్టర్సుయొక్క అశ్రద్ధవలన జరిగినదని మా నోటీసుకు తెస్తే తప్పకుండా చర్య తీసుకొంటాము. కొన్నికొన్ని చోట్ల mass eye Operations చేసినపుడు follow up కావడము లేదని, scepstic అయి అవస్థ పడుతున్నారని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. కొన్ని కోట్ల ఇలా జరిగినమాట నిజమే. ఇది గవర్నమెంటు ద్వారా కాదు. Private bodies ద్వారా జరిగినది. ప్రభుత్వము తరపున eye camps కొన్నిచోట్ల జరిగినవి. నాకు తెలిసినంత వరకు బందరులో, కరీం నగరులో, ఖమ్మంమెట్టులో జరిగినవి చాల success అయినవి. వాటినల్ల బాధపడిన వారెవ్వరూ కన్పించలేదు. Operation చేసిన వారిని దైవాధీనంగా విడిచి పెట్టకుండా follow up చేసి నయము అయ్యే వరకు శ్రద్ధ తీసుకొనడము జరిగింది. అశ్రద్ధవలన జరిగిన కేసులు మా నోటీసుకు తెస్తే చర్య తీసుకుంటాము కాబట్టి first reading pass చేస్తే Regional committee కి refer చేయవచ్చును కనుక ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

" That the Andhra Pradesh Prevention of Couching Bill, 1962 be read a first time. "

The motion was adopted.

Sri Y. Sivarama Prasad :—Mr. Speaker, *Sir*, I beg to move :

" That the Andhra Pradesh Prevention of Couching Bill, 1962 be referred to the Regional Committee for consideration and report to the Assembly.

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

" That the Andhra Pradesh Prevention of Couching Bill, 1962 be referred to the Regional Committee for consideration and report to the Assembly.

The motion was adopted.

The Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1962.

Mr. Speaker:—Now, the hon. Minister for Medical and Health will move the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1962, for the first reading.

Sri Y. Sivarama Prasad:—Mr. Speaker, Sir, I beg to move:

" That the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1962, be read a first time.

Mr. Speaker :—Motion moved.

శ్రీ వై. శివరామప్రసాద్ :—ఇది ఇదివరకు నర్సెస్‌ను మిడ్ వైఫ్స్‌ను రిజిష్టర్ చేయటానికి యాక్టులో ప్రొవిజన్ వుంది. ఇప్పుడు వారేగాక ఆగ్జిలరి నర్స్, మిడ్ వైఫ్స్‌ను, హెల్త్ విజిటర్స్‌ను (auxillary nurse-midwives and health visitor) కూడా రిజిష్టరు చేయవలసివుంది. అంతేగాక రిజిష్టర్ చేసే కౌన్సిల్ మెంబర్స్ యొక్క సంఖ్యను ఎక్కువ చేయటానికి, ఇదివరకు చేసిన రిజిస్ట్రేషన్స్‌ను రెగ్యులరైజ్ చేయటానికి ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఇది రీజినల్ కమిటీకి రిఫర్ చేయవలసివుంది. కనుక దీని ఫస్ట్ రీడింగ్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, ఈ బిల్లును రీజినల్ కమిటీకి పంపించటానికి మాకు ఆక్షేపణ లేదు. కాని స్వల్ప వ్యవధి వుంది. కనుక ఒక్క ఉదాహరణ మాత్రమే చెప్పి సెలవు తీసుకొంటాను. ఇప్పుడు ఆరోగ్యాన్ని రక్షించటానికి మెజర్స్ తీసుకొంటున్నాము. నర్సెస్‌ను, మిడ్ వైఫ్స్‌ను, హెల్త్ విజిటర్స్‌ను ప్రైమరి హెల్త్ సెంటర్స్‌లో వేస్తున్నాము. వారికి కావలసిన ట్రైనింగ్‌ను ఇప్పిస్తున్నాము. ప్రస్తుతం ఎమర్జన్సీ కోర్స్ అని ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇవ్వటం కూడా జరుగుతున్నది. కాని ఈ సందర్భంలో ప్రభుత్వం అవలంబించే పద్ధతి మాత్రం సరిగా లేదని మనవిచేస్తున్నాను. ఉద్యోగులు చేసే అవకతవకల వల్ల పని చేసే వారిలో ఎంకరేజ్‌మెంట్ లేక పబ్లిక్ హెల్త్‌ను రక్షించక పోవటంజరుగు

తున్నది. వారి జీతాల పరిస్థితి చక్కబడకుండా వుంటే వారు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించలేకపోతారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో మిడ్ వైఫ్స్‌ను వేశారు. వారికి స్కేల్స్ ఫిక్స్ చేశారు. ప్రొబేషన్ డిక్లేర్ చేశారు. నెల్లూరు జిల్లాలో జరిగిన విషయం మనవిచేస్తాను. దానికి సంబంధించి మంత్రిగారికి ఒక మెమొరాండం కూడా ఇచ్చాను డి. ఎమ్. ఓ ఆఫీసులో కూడా ఇచ్చాను. మా నెల్లూరు జిల్లాలో అయిదు సంవత్సరాలు సర్వీసులో వున్న మిడ్ వైఫ్స్‌కు వూస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చారు. మా నెల్లూరు జిల్లాలో రెండు బ్లాకులలో ఆవిధంగా చేశారు. వారందరకూ ప్రొబేషన్ కూడా డిక్లేర్ చేశారు. వారిని తొలగించి ఆగ్జిలరి నర్సెస్‌ను వేయాలని చెబుతున్నారు. వారికి వీరికి తేడా ఏమిటంటే మూడు నెలలు ట్రైనింగ్ తక్కువ వుంటుంది. పోయిన సంవత్సరం కూడా ఈవిధంగానే చేస్తే మేము చెబితే అలా చేయటం ఆపారు. ఇప్పుడు కూడా అలా చేయకూడదనే మంత్రిగారికి ఇచ్చిన మెమొరాండంలో తెలిపాము. దానిని దృష్టిలో పెట్టుకొని వారికి ఇచ్చిన ఊస్టింగ్ ఆర్డర్స్‌ను రద్దు చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. వారిని ఇప్పుడు ఊస్ట్ చేస్తే మరోచోట చేరటానికి కూడా ఏజ్ దాటిపోయింది వీరిని జిల్లా పరిషత్తులు పుట్టకముందు మెడికల్ డిపార్టుమెంటు ఎప్పాయింట్ చేసింది. కాని ఈ నాడు జిల్లా పరిషత్తు ఇచ్చిన ఊస్టింగ్ ఆర్డర్స్ విషయంలో మంత్రిగారు జోక్యంకల్గించుకొని వాటిని అరికట్టాలి. ట్రైనింగ్‌లో ఏమైనా డిఫెక్ట్ వుంటే అది తీరటానికి వారికి అవసరమయితే ట్రైనింగ్ ఇవ్వాలి. ప్రస్తుతం ఎమర్జన్సి ట్రైనింగ్ అని ఇస్తున్న సమయంలోనే వీరికి ట్రైనింగ్ తక్కువని చెప్పి తీసివేయటం సబబుగా లేదు. ఇప్పటికే నెల్లూరు జిల్లాలో వున్న మిడ్ వైఫ్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ విషయంలో మంత్రిగారు వెంటనే జోక్యం కలుగచేసుకొని వారికి రక్షణ కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ :—మిడ్ వైఫ్స్ గురించి వేమయ్యగారు చెప్పారు, వారిని ఏ పరిస్థితిలో మిడ్‌వైఫ్స్‌గా వేయటం జరిగిందో, వారికి క్వాలిఫికేషన్స్ వున్నాయో, లేవో ఆ వివరాలు నాకు తెలియవు. వేమయ్యగారు ఇప్పుడే నా దృష్టికి తీసుకువచ్చారు. కనుక విచారణ చేస్తాను. అయినా ఇది సర్వీసెస్‌కు సంబంధించిన బిల్లుకాదు. వారిని రిజిష్టర్ చేసే బిల్లు కనుక దీనిని రీజినల్ కమిటి పంపించటానికి ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

" That the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1962, be read a first time. "

The motion was adopted.

Sri Y. Sivarama Prasad :—Mr. Speaker, Sir, I beg to move :

" That the the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment), Bill, 1962, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Speaker : - Motion moved

(Pause)

Mr. Speaker :—The question is :

" That the Andhra Pradesh Nurses and Midwives (Extension and Amendment) Bill, 1962, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted.

The Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment), Bill, 1962.

Mr. Speaker :—Now, I request the hon. Minister for Medical and Health to move the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill,. 1962, for the first reading.

Sri Y. Sivarama Prasad :—Mr. Speaker, Sir, I beg to move :

" That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill 1962, be read a first time."

Mr. Speaker :—Motion moved.

Sri Y. Sivarama Prasad :—At present, in respect of the supply of unclaimed dead bodies to the teaching Medical institutions, the Andhra Pradesh (Andhra Area) Anatomy Act, and the Andhra Pradesh (Telangana Area) Pathology and Anatomy Act, 1955 are in force in the Andhra and Telangana areas of the State. The Act in Telangana is more comprehensive than the other Act, in that it provides for the supply of unclaimed dead bodies of the deceased persons to the teaching medical institutions for dissection and examination.

ఇప్పుడు, ఇదివరకు ఈ శవాలను supply చేసే Act ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉన్నది. తెలంగాణాలో కూడా ఉన్నది. Andhra Act కంటె కూడా

Telangana Act ఎక్కువ విపులంగా, ఎక్కువ comprehensive గా ఉన్నది. ఆంధ్ర area కు వర్తించే Act ఒక్క anatomy కే unclaimed శవాన్ని ఉపయోగించడానికి అవకాశం ఉన్నది. కాని తెలంగాణా Act లో pathology కి, anatomy కి కూడా ఉపయోగించడానికి అవకాశం ఉన్నది. అంతేకాకుండా ఇప్పుడు therapeutic purposes కు కూడా అది ఉపయోగించవలసిన అవసరమున్నదని అదికూడా ఈ బిల్లులో కలిపాము. అదేగాక, ఇదివరకు ఈతెలంగాణా area కు వర్తించే Actలో కొద్ది institutions ఉన్నాయి. Andhra Pradesh inception అయినప్పటినుంచి, 1956 నుంచి, రెండు Government Medical Colleges, రెండు Private Medical Colleges స్థాపింపబడినాయి. వీటికి కూడా ఈ శవాలను ఉపయోగించవలసిన అవసరం ఉన్నది. కనుక అది కూడా ఇందులో పెట్టబడింది. ఇంకా Private institutions, Anantha-lakshmi Ayurvedic College. గుడివాడలోవున్న Homoeopathic College, వీటిలోకూడా శవాలను ఉపయోగించే అవసరం ఉన్నదని వారుకూడా చెప్పారు. కనుక ఆ రెండు institutions ను కూడా ఇందులో కలిపాము. వెంకటేశ్వర మెడికల్ కాలేజి ఇందులో కలపబడింది. తరువాత ఇదికూడా Regional Committee కి refer చేయవలసియున్నది. కనుక ఈ first reading ఆమోదించవలసిందని కోరుతున్నాను.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, దీనిని Regional Committeeకి పంపించడం అనేది మేము బలపరుస్తూనే ఉన్నాము. కాని administration లో జరిగేటటువంటి లోపాలుగురించి చెప్పదలచుకొన్నాను. ఈ విషయంలో అజాగ్రత్తలు జరుగుతున్నాయి. అవి అరికట్టడానికి ప్రభుత్వము చర్యలు తీసుకొన్నట్లయితే బాగుంటుంది అవి దృష్టిలో పెట్టుకొని ఇకమీదట ఆ తప్పులు జరగకుండా చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఈ dead bodies విషయంలో, ఆ శవము ఎవరిది, ఎవరికి ఇవ్వాలి అనే విషయంలో చాలాచోట్ల పొరపాట్లు చేస్తున్నారు. నాకు తెలిసినంత వరకు 2,3 ఉదాహరణలు చెప్పుతున్నాను. ఒక constable Head Quarters Hospital లో చనిపోయినప్పుడు, ఆ dead body ని అతని భార్యకు, దగ్గర బంధువులకు ఇవ్వకుండా, ఎవరో వచ్చి అది మాకు సంబంధించిన body అని చెప్పితే, వారికి ఇచ్చేశారు, తరువాత, అసలు చనిపోయిన అతనిభార్య వస్తే మరల ఆ శవము దొరకకుండా పోయింది వాళ్లు కనీసము Police

Department కైనా తెలియజేయకుండా ఈవిధంగా dispose చేయడం జరిగింది. ఆయన constable గనుక, కనీసం వారు ఆ Department కు తెలియజేసి ఉండవలసింది. మరొక సందర్భంలో చనిపోయినటువంటి ఒక మనిషి యొక్క శవాన్ని Medical College విద్యార్థుల పరీక్షార్థం పంపించారు. అతను చనిపోయినపుడు ఆ spot లో అతనికిసంబంధించినవారు ఎవరైనాఉన్నారా, ఎవరిదిఆ dead body, దానిని తీసుకొని పోతారేమో అనేది ఏమీవిచారించకుండా, అది Medical College కి పంపించేశారు. రెండవ రోజు ఆ dead body కి సంబంధించినవారు వస్తే, ఆ శవము కన్పడలేదు. అప్పటికే నెల్లూరు నుంచి మద్రాసుకు Medical College కి పంపించేశారు. వాళ్లు అప్పుడు మద్రాసుకు వెళ్ళవలసి వచ్చింది ఆdead body కొరకు.ఆcollege దగ్గర dead bodies పడేసి ఉంచారు. అప్పుడు వారు ఆ dead body కొరకు అడిగితే, ఆ dead bodies లో ఏదో మీరే ఏసుకోండి అనిచెప్పారు. వారునాతోస్వయముగా ఈవిషయం చెప్పటంవల్లఇదినాకుతెలిసింది. అంటె అంత అజాగ్రత్తగా దాని గుర్తు కూడా లేకుండా ఆ రీతిగా dead bodies ను వదలి వేస్తున్నారన్న మాట. కనీసం పలానా dead body ఎవరిది, ఎవరైనా తీసుకొంటారేమో అనేది కూడా ఆలోచించరన్నమాట. అందువల్ల ఈ dead bodies ను dispose of చేయడంలో కొంత జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఇకమీదట ఇటువంటి పొరబాట్లుగాని, లోపాలు గాని జరగకుండా, ఆ dead bodies విషయము సరిగా enquire చేసి, సరిగా dispose చేస్తారని ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, dead bodies ను maintain చేసేది నేను Gandhi Medical College లో చూడడం తటస్థించింది. అక్కడికి మేము వెళ్లినే. ముక్కు మూసుకున్నా కూడా సాధ్యం కాకపోయింది. అయితే ఆ students ఆ వాసన భరించక తప్పదనుకోండి. విధిలేక వారు దానినిభరించవలసియుంటుంది, వాటిని కొంతదూరములోనైనా విల్వ వుంచి ఆ వ్యవహారముచేస్తేకొంతబాగుంటుంది. తరువాతఈబిల్లును తెలంగాణాRegional Committeeకి ఎందుకు పంపించాలో నాకుబోధపడడం లేదు. ఆంధ్ర ఏరియా చట్టాన్ని గనుక తెలంగాణాకుextend చేస్తే Regional Committee కి పంపించడంలో అర్థం ఉంది. కాని తెలంగాణాలో ఈ చట్టము బాగాఉన్నది దానిని ఆంధ్ర మద్రాసాంతానికి మాడా వర్తింపజేస్తున్నానేటప్పుడు ఇది తెలంగాణ Regional Committee కి refer చేయవలసిన అవసరం ఏమున్నదని? దీనికి మంత్రి

గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. లేకపోతే, నేను point of order raise చేయవలసివస్తుంది.

తరువాత ఈ dead bodies ని dispose చేసేవిషయంలో, complicated cases ఉన్నచోట ఆdead bodiesను studentsకు specal studyకి ఉపయోగ పడతాయని, వాటిని unclaimelగా వాసిపంపిచేస్తారు. Complicated cases లో students కు interest ఉంటుంది. అవి study చేయవలసిందే. దానికి ఎవరి అభ్యంతరం లేదు. కాని ఆ dead bodies కు సంబంధించిన వాళ్ళను కాస్త ఒప్పించి చేస్తే బాగుంటుంది. ఈ విధంగా దానికి సంబంధించిన వారిని ఎవరిని విచారించకుండా, వాటిని unclaimed bodies గా పంపిచేయడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ వై. శివరామప్రసాద్:— అధ్యక్షా, ఇప్పుడు ఈ శవాలు disposal విషయంలో చాలా చెప్పారు. పోలీసు constable శవము ఏదో దానికి సంబంధించిన వారికి ఇవ్వలేదు. వేరే వాళ్ళకు ఇచ్చేశారు అని అన్నారు. అట్లాంటిది ఏదైనా జరిగి ఉంటే, అది తప్పే. అటువంటివి ఏవైనా జరిగితే, మా నోటీసుకు తెస్తే action తీసుకొంటాము. కాని శవాలన్నీ ఒకే చోట పారేస్తారు, వారినే ఏరుకొమ్మంటారు అనడం సరియైన మాట కాదేమో. సాధారణంగా వాటికి సంబంధించిన వాళ్ళు వచ్చే వరకు వాటిని shelves లో పెడతారు. అక్కడేమైనా చూచుకొమ్మని అన్నారేమో. వారు అడ్రసు ఇవ్వకపోవడం వల్ల, అవిధంగా జరిగి ఉంటుంది ఏదో మా వాళ్ల శవము ఇవ్వమంటే, మా ఊరికి ticket ఇవ్వమని అన్నట్లు ఉంటుంది. అటువంటప్పుడు వారినే గుర్తు పట్టకోండని అని ఉంటారేమో. తరువాత Anatomy Hall లో operation చేసేటప్పుడు చాలా మురికి వాసన వేస్తుందని అన్నారు శవాలు మురికి వాసన వేయడం కొంతవరకు నిజమే. కాని, దానికి డాక్టర్లు అలవాటు పడి ఉంటారు. అందుకే, సాధారణంగా ప్రతి డాక్టరుకు cigarette అలవాటై ఉంటుంది. Anatomy Hall లో వాసన వచ్చే మాట నిజమే. అది రాకుండా చేయడానికి వీలుండదు. తరువాత ఇది ఎందుకు Regional Committee కి refer చేయాలని అన్నారు. మొదట Regional Committee కి పంపనక్కర లేదనుకొనే three readings కూడా పెట్టాను. కాని ఈ వేళ Law Department వారు ఇది కూడా వారి purview లో ఉన్నది. వారికి పంపించ వలసిన అవసరం వున్నదని అంటే, వారికి refer చేయు

డం అయింది. కనుక, ఈ మొదటి reading ఆమోదించి తరువాత దీనిని Regional Committee కి refer చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. వేమయ్య:— ఇప్పుడు మాకు ఇచ్చిన agenda లో దీనికి 1,2,3 readings ఉన్నవి. అటువంటప్పుడు దీనిని Regional Committee కి పంపవలసిన point ఎందుకు raise చేశారో తెలియ జేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:—The question is :

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1962 be read a first time."

The motion was adopted.

Sri Y. Sivarama Prasad:—Sir, I beg to move :

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1962, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Speaker:—Motion moved.

Sri Vavilala Gopalakrishnayya:—Now, I raise a point of order that it cannot be referred to the Regional Committee.

శ్రీ వై. శివరామప్రసాద్ :— అధ్యక్షా, ఇంతకుముందు వేమయ్యగారు చెబుతూ ఎజండాలో సెకండ్ రీడింగ్, థర్డ్ రీడింగ్‌కు కూడ move చేయటానికి ఉన్నదని చెప్పారు. కాని నేను ఇక్కడకు వచ్చేముందు Legal Department ఈ బిల్లు రీజియనల్ కమిటీకి వెళ్లాలని, వాళ్ల purview లో ఉన్నదని వ్రాసి పంపటం జరిగింది. అందువల్ల దీనిని రీజియనల్ కమిటీకి refer చేయాలని move చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, లీగల్ డిపార్టుమెంటు వారు ఏమి చెప్పిందీ నాకు అక్కరలేదు. ఈ బిల్లు రీజియనల్ కమిటీకి ఎందుకు పంపవలెనో కారణము చెప్పలేదు. ఆ రీజియన్‌కు సంబంధించినవి మాత్రమే రీజియనల్ కమిటీకి వెళ్ళాలి. ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో ఉన్న చట్టాన్ని ఆంధ్రకు extend చేస్తున్నారు. అటువంటప్పుడు ఇది తెలంగాణా రీజియనల్ కమిటీకి ఎట్లాపోతుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, ప్రెసిడెంటు ఆర్డరులో షెడ్యూలు ఐటెమ్ 2 ప్రకారం public health, sanitation, hospitals, dispensaries కు సంబంధించిన legislation వచ్చినప్పుడు అది రీజియనల్ కమిటీకిపోవాలని ఉన్నది. తెలంగాణా చట్టంలోని ప్రొవిజన్స్ ఆంధ్రప్రదేశ్ చట్టంలో పెట్టినంతమాత్రాన అది రీజియనల్ కమిటీకి పోకుండా ఉండటానికి వీలులేదు. మంత్రిగారు చెప్పినట్టు తెలంగాణా చట్టం more comprehensiveగా ఉన్నది ; ఆంధ్రచట్టం comprehensive గా లేదు. అందువల్ల ఆ చట్టంలోని provisions దీనిలోకి తేవచ్చుగాక. అసలు funlamental factor ఏమంటే ఆ రీజియన్‌కు touch అయ్యే subject వచ్చినప్పుడు — public health, sanitation, dispensaries, hospitals—అనే subject వచ్చినప్పుడు ప్రెసిడెంట్సు ఆర్డరు ప్రకారం రీజియనల్ కమిటీకి పోవలసిన అవసరం ఉన్నది.

Mr. Speaker:—That is what Paragraph 5 of the President's Order says, Mr. Gopalakrishnayya. It reads :

> "Every bill affecting the Telangana region which is not a Money Bill and contains mainly provisions dealing with any of the scheduled matters shall, upon introduction in the Assembly, or if it has been introduced in and passed by the Council, upon transmission to the Assembly be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Item 2 in the First Schedule relates to "public health and sanitation ; local hospitals and dispensaries."

Sri Vavilala Gopalakrishnayya :—I entirely agree with you. But the point is, we are now extending the Telangana Bill to the Andhra Area. The proposed Bill does not affect the Telangana region. Where then is the need to refer it to the Regional Committee?

Mr. Speaker :—Some amendments are sought to be made to the Telangana Bill, which affect the Telangana region.

Sri Vavilala Gopalakrishnayya :— They are formal amendments. What are the reasons for it? Let the Minister explain, and we are here to hear him.

Mr. Speaker :—Some amendments are also sought to be made and it is not as if the entire Act, as it is, was sought to be extended to the Andhra area. Naturally, therefore, it must be referred to the Regional Committee.

Sri Vavilala Gopalakrishnayya :—What are the subjects referred to? Is the Minister in possession of all the facts?

Mr. Speaker :—It is not as though the Act which is already in force in Telangana region is sought to be extended to the Andhra districts. The Act, with some more amendments, is sought to be extended to the Andhra Districts. The amendments apply both to the Telangana and Andhra areas of the State.

Sri Vavilala Gopalakrishnayya :—When there is an Act, which is already there, there is no question of extending it.

Mr Speaker :—Previously, only three colleges, namely, Osmania Medical College, Government Ayurvedic College and Government Unani College were affected by the Act. Now there are some more colleges which are sought to be included, namely, Warangal Medical College, Gandhi Medical College, etc.

Sri S Vemayya :—In pursuance of your observations by reading paragraph 5, we are now convinced that only it will go to Regional Committee if it affects Telangana area. We do not understand in which manner the present Bill affects Telangana area. That is why we are not convinced to refer the Bill to the Regional Committee, because it will not affect the Telangana area.

Mr. Speaker :—Since some more medical colleges in the Telangana area are sought to be affected by the Bill, naturally it affects the Telangana region also.

(శ్రీ బి. నాగభూషణరావు (వరంగల్):—అధ్యక్షా, ఇప్పుడున్న రెండు చట్టములలో తెలంగాణా ఏరియాకు సంబంధించిన చట్టం comprehensiveగా ఉన్నందున దానిలోని ప్రొవిజన్సు ఆంధ్రప్రాంతానికి extend చేయాలని ఈ బిల్లు తెచ్చారు. ఆంధ్రప్రాంతం చట్టంలో అనాటమీ గురించి ఉన్నది. తెలంగాణా చట్టంలో లేకపోవచ్చును. ఈ రెండూ సమన్వయం చేసేటప్పుడు తెలం

గాణా ప్రాంతంగురించి కావలసినవి పరిశీలించవలసియుంటుంది కాబట్టి దీనిని తప్పక రీజియనల్ కమిటీకి పంపించవలసియున్నది.

Sri Vavilala Gopalakrishnayya :—It is not a question of denying the Regional Committee its right. The question is whether it is implied that the Telangana area is also affected by the proposed Bill, so as to render reference to the Regional Committee necessary.

(శ్రీ వై. శివరామప్రసాద్ :— ఈ బిల్లు extension కొరకుమాత్రమే కాకుండా, అమెండ్ మెంట్సు కూడ ఉన్నవి.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, Discussion వల్ల clarity కన్న confusion ఎక్కువ అయినది. ఇందులో రెండు చట్టాలు ఉన్నవి. Pricipal Act అంటే దేనికి refer చేస్తుందో చెప్పుట మానేశారు. తెలంగాణాకు చట్టానికి referచేస్తున్నారని ఊహించుకోవాలా? అది fundamentalగా కష్టముగా ఉన్నది. 10వ క్లాజులో

'with effect on and from the date on which the provisions of Sections 2 to 9 (both inclusive) of the principal Act is now extended, the Andhra Pradesh (Andhra Area) Anatomy Act, 1951 shall stand repealed in such area."

అని ఉన్నది

ఇది ముక్కకి ముక్క అతుకుటకంటె, దీనినిఇప్పుడు withdraw చేసుకొని conflict of purpose లేదుకాబట్టి—consolidated Bill తయారు చేసి తెస్తే బాగుంటుంది. లేకపోతే ఇందులో confusionగా ఉన్నది.

Sri Y. Sivarama Prasad :—The present Bill, repeals the Andhra Pradesh (Andhra Area) Anatomy Act, 1951.

It affects both the Telangana and Andhra regions. Another provision made, was in sub-section (1) of Section 5 of the Principal Act (The Andhra Pradesh (Telangana Area) Pathology and Anatomy Act, 1955) for the words "to a Magistrate of the first Class", the words "in the cities of Hyderabad and Secunderabad, to a City Magistrate, and elsewhere to a Magistrate of the First Class", shall be substituted. Therefore, it is safe to refer it to the Regional Committee.

Mr. Speaker :—What are the changes you are proposing between the Principal Act which is already in force in the Telangana region and the present Bill. You said besides "pathology purposes" "therapeutic purposes" shall be included.

Sri Y Sivarama Prasad :—In the Principal Act, only "anatomy" and "pathology" were there. Now, we have included "thereaputic purposes" also. We have included some more colleges in the schedule not covered by the principle Act. We have also amended the words "to a Magistrate of the first Class" in the Principal Act, by the words "in the cities of Hyderabad and Secunderabad, to a City Magistrate, and elsewhere to a Magistrate of the First Class". Thus the designation also was changed.

Mr. Speaker :—I feel that it is desirable that there should be a consolidated bill. Government will consider the question of moving a consolidated bill, which applies both to the Telangana region and the Andhra districts. But for the time being, I am ruling out the point of order raised by Sri Vavilala Gopalakrishnayya for this reason : since some more changes than what is contained in the principle Act which is already in force in Telangana region are sought to be made by the present Bill, affecting the Telangana region also, I consider that it is necessary to refer this Bill to the Regional Committee.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Pathology and Anatomy (Extension and Amendment) Bill, 1962, be referred to the Regional Committee for consideration and report to the Assembly".

The motion was adopted.

The Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1962.

Sri Y. Sivarama Prasad :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1962 be read a first time".

Mr. Speaker :—Motion moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఇప్పుడు లెప్రసీ యాక్టు ఉన్నప్పటికీ, పెద్దపెద్ద పట్టణాలలో జనం కిక్కిరిసిఉన్న బజార్లలో లెప్రసీ రోగులు తిరిగి అడుక్కోవటం జరుగుతున్నది. ఆ యాక్టుప్రకారం వారిని సెగ్రిగేట్ చేయవలసి ఉన్నప్పటికీ అటువంటిది జరగటంలేదు. బెజవాడలాంటి బాగా జనం కిక్కిరిసి ఉన్న ప్రాంతాల్లో వీరు గ్రూపులుగా బయలుదేరి అడుక్కోవటం జరుగుతున్నది. మద్రాసురాష్ట్రంలో యీ యాక్టు స్ట్రిక్ట్‌గా అమలుజరపటంవల్ల వీరు మన ప్రాంతాలకు వచ్చినందువల్ల మన స్టేటులో యీ లెప్రసీ రోగులు అధికంగా బజార్లలో అడుక్కొనే పరిస్థితులు ఏర్పడినవి. నెల్లూరు బెజవాడలాంటి ముఖ్యమైన పట్టణాలలో జనం కిక్కిరిసిన ప్రదేశాలలో వీరు అడుక్కుని తిరగటం వల్ల యీ వ్యాధి వ్యాపించే పరిస్థితులేర్పడుతున్నవి. ప్రభుత్వం లెప్రసీకాలనీలుపెట్టి, వీరందరిని అక్కడకు సెగ్రిగేట్‌చేసి వారి ఆరోగ్యంగురించి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం యీ యాక్టును ప్రాపర్‌గా, బాగా ఎన్‌ఫోర్స్ చేయటం లేదని చెబితే అది అతిశయోక్తికాదు. ప్రభుత్వం యీ యాక్టును సక్రమంగా అమలుజరపడానికి తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను, అప్పుడే మనం యీ యాక్టును గౌరవించినవారం అవుతాము. లెప్రసీ రోగులను సెగ్రిగేట్ చేసినపుడు, తాము ప్రజలతో కలసిమెలసి తిరగటానికి వీల్లేకుండాపోయిందేనని వారు బాధపడటం జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం వారిని హ్యూమన్ లీయింగ్స్‌గా ట్రీట్ చేయాలని కోరుతున్నాను. అసలు మనరాష్ట్రంలో లెప్రసీ కాలనీలు ఉన్నవే చాలా తక్కువ; లెప్రసీవ్యాధి నివారించటానికి ఉన్న సౌకర్యాలే చాలా తక్కువ. ఆ ఉన్నవాటికైనా ప్రభుత్వం తగినంత ఆర్థిక సహాయంచేసే పరిస్థితి కనుపించటంలేదు. కృష్ణాజిల్లాలో ఒక కాలనీఉంది. దానికి తగిన గ్రాంట్స్ ప్రభుత్వంవద్దనుండి సకాలంలో రావటంలేదని అనేక దఫాల ఫిర్యాదులు వస్తున్నవి. గుంటూరుజిల్లాలో లెప్రసీకాలనీ పెట్టాలని ఐదారు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బిల్డింగ్ కట్టారు గాని అక్కడ మంచినీరు లేదనే కారణంతో దానిని ప్రారంభించలేదని తెలుస్తున్నది. ప్రభుత్వం యీ లెప్రసీ కాలనీలను అభివృద్ధిచేసి, లెప్రసీ రోగులను అక్కడచేర్చి, వారికి ప్రాపర్ ట్రీట్‌మెంట్ ఇవ్వటానికి పూనుకోవాలని కోరుతున్నాను. ఎక్కువ జనసంఖ్య గల పెద్దపెద్ద బజార్లలో యీ లెప్రసీ రోగులు తిరిగే పరిస్థితి ప్రభుత్వం అరికట్టకపోతే, లెప్రాసీ దేశంలో ఇంకా ఎక్కువగా వ్యాపించే ప్రమాదం ఉంది.

కాబట్టి యీ చట్టమును మరింత గట్టుదిట్టంగా అమలుజరుపవలసిందిగా కోరుతున్నాను. ఈ చట్టాన్ని ఎక్స్టెండ్ చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. ధర్మభిక్షం (నల్గొండ):— అధ్యక్షా, పి. వి. జి. రాజుగారు Health Ministerగా ఉన్నప్పుడే ఈ సమస్యనుచాలా seriousగా చర్చించాము. Leprosy extend అవుతున్నదని చాలా facts and figures ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది. Proceedings లో record అయి ఉన్నాయి. అయినప్పటికి గవర్నమెంటు ఉన్న Actను అమలులో పెట్టినట్లు కనిపించదు. వరంగల్ జిల్లా నల్లగొండ జిల్లాలో border area లో మానికోట తాలూకాకు, సూర్యాపేటకు ఉన్న బెల్ట్ leprosy కి ఒక నిలయంగా తయారై కూర్చుంది. వెంపేటి అనే గ్రామంలో రెండు మూడు వందల మంది leprosy patients జనంలో తిరుగుతూ treatment లేకుండా ఉన్నారు. ఒకసారి పత్రికలో వచ్చింది వార్త. నేను ఆ area కు పోయినప్పుడు చూశాను. అది ఎంత ప్రమాదమైన పరిస్థితిలోకి వచ్చింది అంటే —సూర్యాపేట తాలూకా హుజూర్ నగర్ తాలూకా వాడపల్లి మొదలైన ప్రాంతాలకు extend అవుతూ పోతోంది తప్ప అది తగ్గడం లేదు. Scientific గా మనకు తెలుసును. ఇది extend అవడం చాలా ప్రమాదకరము. జబ్బు కన్పించదు గాని కుటుంబాలతో యిది ఎఫ్రాకింది అంటే అరికట్టలేరు. దాని కొరకు international conference చేస్తున్నారు. Research జరుగుతున్నది. బెంగుళూరులో జరిగిన Conference లో Central Government Ministers కూడ గట్టిగా చెప్పారు. దానిని గురించి శ్రద్ధ తీసుకోవాలి. కాని మన ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించినట్లు లేదు. మొన్ననే నేను హుజూర్ నగర్ ప్రాంతానికి వెళ్ళాను. దోరకుంట, శ్రీరామపురం అనే ఊళ్ళల్లో కార్యకర్తలు మంచి నీళ్లు త్రాగాలంటే భయపడుతున్నారు. వారు స్వయంగా చెప్పారు. ఆ ఊళ్ళోవాళ్లు అన్నంతినమంటారు. Tea త్రాగమంటారు. ఎట్లా చేసేది, చచ్చిపోయేటట్లు ఉన్నదని చెప్పారు. వాళ్ళ కాగు కొరకు మనం పోతే మనం జబ్బులో పడిపోయే ప్రమాదం ఉన్నదన్నమాట. గవర్నమెంటు యిటువంటి disease లెక్కచేయకుండా Act ను మాత్రము extend చేయడం అలవాటై పోయింది. చెడ్డది అని అనడం లేదు. కాని దీనిని extend చేసి అమలులో పెడితే మంచిదే. ఇంత వరకు extend అవుతున్న disease ను control చేసేందుకు తీసుకున్న చర్యలు మాత్రం చాల నిరాశాజనకంగా ఉన్నాయి. పైగా ప్రమాదకర పరిస్థితులు

ఏర్పడే స్థితికి వచ్చింది. నేను exaggerate చేయడంలేదు. ఒకనారి Directors Meeting లో పి. వి. జి. రాజుగారుకూడ చెప్పారు. Survey చేయిస్తున్నాము. Survey team తిరుగుతున్నది ప్రమాదం ఉన్నది. Central Govenment కు వ్రాశాము. వాళ్లు డబ్బు వస్తే వాళ్ళ డబ్బు మరా డబ్బు కలిపి పెద్ద పథకం వేస్తున్నాము అన్నారు. వారు ఆ శాఖ నుంచి పోయారు. క్రొత్తవారు వచ్చారు. ఆ పథకం ఎటు పోయిందో Central Government యిస్తున్న response ఎటుపోయిందో కన్పించ లేదు. డిచ్‌పల్లిలో centre ఉన్నదని తెలుస్తున్నది. ఆ డిచ్‌పల్లిలో patients పరిస్థితి ఏమిటో తెలియదు. దీని విషయంలో progress వగైరాలు ప్రభుత్వం యిక్కడకు తెచ్చిపెట్టదు. State మొత్తానికి ఎన్ని Centres ఉన్నాయో అర్థం కాకుండా ఉన్నది. Patients మాత్రం ఊళ్ళల్లో చాలమంది ఉన్నారు నాగార్జునసాగర్ area కు 30 miles దూరంలో ఉన్న రామడుగు గ్రామంలో ముగ్గురు patients ఉన్నారు. ఊళ్ళోనే ఉన్నారు. అందరితో పాటు భోజనం చేస్తున్నారు, వ్యవహారం చేస్తున్నారు. ముగ్గురుపోయి 300 అవుతారు. 300 పోయి 3 వేలు, మూడు ఊరులు పోయి 300 గ్రామాలకు ప్రాకింది. అంటే దానిని ఎవరూ అరికట్టలేరు. Health Department దేని కొరకు ఉన్నది. Hospital లో demonstrative doctors గా ఉండి ఏదో medicine పంపించేందుకు ఉన్నారా ? లేక ఇటువంటి serious diseases extend అవుతూ ఉంటే ప్రభుత్వం చర్య తీసుకుంటుందా అని అడగదలిచాను. మన మంత్రిగారు చాల interested person గా press లో చాల సార్లు Statement యిచ్చారు. ఈ చర్యలు తీసుకుంటారని చాలా సార్లు అన్నారు. Affected areas ను survey చేసిన reports ఏమి ఉన్నాయో అవి అసెంబ్లీ ముందు పెట్టాలి. దాని విషయంలో తీసుకొనే చర్యలు ఏమిటో అసెంబ్లీ దృష్టికి తీసుకు రావాలి. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారిని కోరుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న:— అధ్యక్షా, Leprosy చట్టం ఉన్నదని చెపుతున్నారు. గాని యిది ఉన్నట్లు నాకు కనబడలేదు. అనంతపురం జిల్లాలో ఉరవకొండ సబ్ తాలూకాలో ఉరవకొండ గ్రామంలోనే 300 మందికి పైగా leprosy రోగంతో ఉన్నారు. వాళ్ళంతాఊరులోనే కాపురం ఉంటూ ఉన్నారు, హరిజనవాడలో 100 మందికి పైగా ఈ రోగంతో ఉన్నారు. హరిజన వాడలోకి వచ్చిపోయే దాని నుంచి ప్రతి గ్రామంలో

10 మంది 50 మంది ఈ రోగంతో బాధ పడుతున్నారు. ఆముదాల గ్రామంలో 10 మంది ఉన్నారు. లక్నవరం గ్రామంలో 8 మంది ఉన్నారు. కొనకండ్ల గ్రామములో 50 మంది ఉన్నారు. ఉరవకొండ సబ్ తాలూకా మొత్తానికి ప్రతి గ్రామములో తప్పని సరిగా 5 మంది 10 మంది హరిజన వాడలో ఉన్నారు. కొనకొండ్ల హెల్తు సెంటర్ డాక్టర్ గారు investigate చేసి statistics తీశారు. అవి ప్రభుత్వానికి తెలిపినాము అనంతపురం జిల్లాలో హిందూపురంలో leprosy eradication centre అని పెట్టారు. అక్కడ eradication అంతా పూర్తి అయిపోయిందని తెలుస్తున్నది. అక్కడ నామకార్థం leprosy cases కొన్నిమాత్రమే ఉంచే centre పెట్టారు. ఉరవకొండ సబ్-తాలూకాలో ఇన్ని cases ఉంచే ఆ centre యిక్కడకు shift చేయమని కోరాము. అందుగురించి ఏ ప్రయత్నము ప్రభుత్వం చేయలేదు. ఎక్కువగా గ్రామాలలోనే ఉంటున్నారు. ఈ చట్టం వల్ల ఏమి లాభమో, ఎందుకు ఈ చట్టమో నాకు అర్థం కాలేదు. Leprosy వచ్చిన వాళ్ళందరిని గ్రామం బైటికి తీసుకొని పోయి concentrated camp పెట్టి treatment చేస్తే బాగుంటుంది ప్రజలలో ఉండి యిండ్లలోనే ఉన్నందున చుట్టు ప్రక్కల ఉండే యిండ్లలో వాళ్ళందరికి యిది ప్రాకుతూ ఉన్నది. ఈ చట్టం కాగితం మీద ఉంటుంది; గాని ఆచరణలో శూకుండా పోయింది. ఇది చాలా బాధాకర మైన రోగం. 5,6 మందిని D. M. O. గారికి చూపెడితే యిది చాల serious cases, ఇది యిక్కడ ఉంచే చాలా విపరీతంగా అంటురోగం వస్తుంది. కాబట్టి వీళ్ళను వెంటనే తిరుపతి హాస్పిటల్‌కు పంపిస్తాము అని తిరుపతి hospital కు పంపించారు. అటువంటి విపరీతమైన రోగం ఉన్నదని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పటికి ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోలేదు. ఇప్పుడైనా హిందూపురంలో ఉన్న centre ను ఉరవకొండ సబ్ తాలూకాకు shift చేసి leprosy తో బాధపడుతున్న వాళ్ళందరిని concentrated campలో పెట్టి తగు చికిత్స చేసి వ్యాప్తి కాకుండా చేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని నేను ఆశిస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, Original Act తెలంగాణాకు సంబంధించినది. దానిని ఆంధ్ర areaకు extend చేస్తున్నామని చెపుతున్నారు.

Mr. Speaker:—That is why they want to refer it to the Regional Committee.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ Act భాగ్యవంతులుగా ఉండి Leprosyతో బాధ పడుతున్న వాళ్ళను మట్టుకోదు. బీదవాడుగా ఉంటే వానిని arrest చేయాలని దీనిలో ఉన్నది. బీదవాడి రోగమే దేశానికి అంటుతుందా ? భాగ్యవంతుడి రోగం అంటదా ? ఈ Act లో Section 3 లో " The Government may by notification in the jarida appoint any place to be a leprosy institution, if it is satisfied that adequate arrangements have been made or will be made for the accommodation and medical treatment of leprosy patients therein, and may, by like notification, specify the local areas from which leprosy patients may be sent to such institution. "

ఇందులో రెండే ఉన్నాయి, arrest చేసి తీసుకు రామని, accommodate చేయమని. 6th sectionలో ఇలాఉంది:

" Within any local area which has been specified under Section 3, any police officer or any other officer, empowered by the Government by order in writing or by rules made in this behalf may arrest without a warrant any person who appears to him to be a pauper leprosy, patient. Such police officer or other person so empowered shall forthwith take or send the person so arrested to the nearest convenient police station. "

ఈ రెండే ఉన్నాయి. అంతకన్న యింకేమీ లేదు. Institution పెట్టాలి. Institutions ఎపుడు పెడుతున్నారో అవుపడదు. Effective clause యేమిటంటే— Institutions పెట్టాలని కాదు. ఉన్న Institutions కు పంపించాలి. ఎక్కడైనా అవుపడితే, వాడు pauper అయితేనే arrest చేయాలి. ఇంకెవరిని arrest చేయకూడదు. దేశంలో paupers వల్లనే యిదంతా వస్తున్నదా ? పెద్ద పెద్దవాళ్లు ఉన్నారు, Societyలోకి వస్తారు. వేషాలు వేసుకు వస్తారు. మనతో పాటే ఉంటారు. కప్పులలో కాఫీ త్రాగుతున్నారు. వాళ్ళందరినీ arrest చెయ్యనక్కరలేదా? ఈ Act వాళ్ళనెందుకు వదిలి పెట్టింది? Extend చేస్తున్నామన్నప్పుడు వాళ్ళనుకూడ arrest చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా ? లేకపోతే వదలి పెట్టటమే ఉద్దేశ్యమా ? దీని విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచించింది ? Paupers ఒక్కళ్ళే అని వ్రాస్తే సరిపోతుంది. Leprosyని eradicate చేస్తామని దీనిలో లేదు. ఆ ఒక్క pointకు జవాబు చెబితే సంతోషపడతాను.

శ్రీ వై. శివరామప్రసాద్ :—అధ్యక్షా, ధనవంతులైన కుష్టురోగులు బయటకు వచ్చి హోటల్సులోను, యితర ప్రదేశాలలోను, తిరుగుతూ వుంటే వారిని arrest చేయకూడదని ఏమీ లేదు. పూర్ సే చేయాలని, ధనవంతులను చేయగూడదని ఏమీ లేదు. ధనవంతులైన కుష్టు రోగులు సాధారణంగా తమ యిళ్లుపడిచి బయటికిరారు. తమ యిళ్లలోనే ప్రత్యేకంగా వుంటూ వుంటారు. ఒకవేళ వారు బయటకువచ్చి తిరుగుతూవుంటే వారిని అరెస్టు చేయగూడదని ఎక్కడాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బిల్లులో ఏ క్లాజులో ఆ విషయం పొందు పరచబడి వున్నదో మంత్రిగారు తెలియజేస్తే మేము satisfy అవుతాము.

శ్రీ వై. శివరామప్రసాద్ :— ప్రస్తుతం యిది రీజియనల్ కమిటీ ముందుకు వెడుతున్నది. ఆక్కడనుండి రాంగానే యీవిధమైన అమెండుమెంటు అవసర మనుకుంటే తీసుకురావటానికి నాకేమీ అభ్యంతరం లేదు. కనుక ప్రస్తుతం దీనిని అంగీకరించ వలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మంత్రిగారు main pointకు జవాబు చెప్పలేదు. ప్రస్తుతంకూడా ధనవంతులను అరెస్టు చేయడానికి వీలువుంది అంటున్నారు. అది ఎక్కడ వుందో చెప్పడంలేదు. రెండవది—ఈ నాడు అనేక సెక్రెటరీలు, యింకా వాయ్యర్ లెవెల్స్‌లోనున్న గెజిటెడ్ ఆఫీసర్సులో అనేక మంది కుష్టురోగులు ఉన్నారు. వారుకూడ టి పార్టీలకు, డిన్నర్లకు వస్తూవుంటారు. అటువంటప్పుడు పూర్ సే, వీరికి యీ భేదం ఎందుకు చూపుతున్నారని నేను అడుగుతున్నాను. ఇది న్యాయమైన విషయం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ :— గోపాల కృష్ణయ్యగారు గెజిటెడ్ ఆఫీసర్స్‌లో కూడా కుష్టురోగులు వున్నారని అన్నారు. వారు బహుశా లూకోడెర్మాను చూసి ఆవిధంగా అనుకుంటున్నారనుకుంటున్నాను.అదిఅంటువ్యాధి కాదని మనవిజేస్తున్నాను. రీజియనల్ కమిటీనుండి రాగానే ధనవంతులు అయినప్పటికీకూడా public placesలోకి వస్తుంటే అరెస్టు చేయడానికి అవసరమైతే సవరణ తీసుకు వస్తామని మనవి చేస్తున్నాను,

శ్రీ వి. విశ్వేశ్వరరావు:-బెగ్గర్స్ కౌన్స్‌తో విపరీతంగా తిరుగుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ మేమైనా చర్యలు తీసుకుంటుందా? ఇడివరకు అటువంటి

చర్య లేమైనా ప్రభుత్వంతీసుకున్నదేమో మంత్రిగారు చెప్పగలరా? బెజవాడకు వెళ్ళినపుడు మంత్రిగారికి అనుభవం వుండే వుంటుంది. మద్రాసునుండి వస్తున్నారని అక్కడ చెప్పుకోవడం జరుగుతున్నది. ఉదయం, సాయంత్రం round up చేసి నట్లుగా కాండ్‌తో రావడం, యిచ్చేవరకు విడిచిపెట్టని పరిస్థితి వుంది. ఈ విషయంలో యింతకు ముందు ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకున్నట్లు నాకు తెలియదు. భాగ్యవంతులయితే వారి యిళ్ళలోనే వేరుగా వుంటారని మంత్రిగారు అంటున్నారు. అటువంటి వారిపైకూడా బాధ్యతతీసుకోకపోతే యీ చట్టం యొక్క ఉద్దేశ్యమే నెరవేరదని మనవిజేస్తున్నాను. అంతేగాక వీరికి ప్రత్యేకంగా కాలనీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఈ విషయాలపై నెలవివ్వ వలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ వై. శివరామప్రసాద్ :— సరియైన చర్యలు తీసుకొనకపోతే చట్టం యొక్క వుద్దేశ్యమే నెరవేరని ప్రమాదం ఏర్పడుతుందని విశ్వేశ్వరరావు గారు చెప్పారు. సక్రమమైన చర్యలు తీసుకొనడానికే, యీ చట్టం చేస్తున్నామని మనవి జేస్తున్నాను.

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— విశ్వేశ్వరరావు గారు బెజవాడగూర్చి చెప్పినప్పుడు మంత్రిగారు చట్టం అమల్లోనికి వచ్చిన తరువాత సక్రమ చర్యలు తీసుకుంటామనే విధంగా చెప్పారు. అయితే యిప్పుడే చట్టం హైదరాబాదులో అమల్లో వుందిగదా. ఇక్కడ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదని అడుగుతున్నారు.

Mr. Speaker :—The word pauper' is there; has it been defined in the Act? I have not gone through the Act. Where do you draw the line as to who is a pauper and who is not?

Sri Vavilala Gopalakrishnayya :—The word ' pauper " has been defined in the Act. "Pauper" leprosy patient means a leprosy patient who publicly solicits alms or exposes or exhibits any sores, cwounds, bodily ailment or deformity with the object of exciting harity or of obtaining alms or who is at large without any ostensible means of subsistence."

అధ్యక్షా, ఇంకొక విషయం మంత్రిగారిని అడగవలయుననుకొన్నాను, గుంటూరులో మూడుసంవత్సరాలక్రితం 6లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఒకబిల్డింగు

కట్టారు. ప్రభుత్వం దానిని లెపర్స్‌కొరకు వుపయోగిస్తుందా, వుపయోగించదా?

వై. శివరామప్రసాద్ :— ఆది లెపర్స్‌కొరకు నిర్మించ బడిందికాదని ఇదివరకే మనవి చేశాను.

శ్రీయస్. వేమయ్య :— నేను ఎక్కువగా మాట్లాడవలసిన అవసరం లేదు. మంత్రిగారి దృష్టికి మాత్రం ఒక విషయం తీసుకు రావలయు ననుకుంటున్నాను. రెండు లెప్రొసీ కేసులను మా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్‌కు తీసుకు వెడితే వారు చీటి వ్రాసియిచ్చి తిరుపతి వెళ్ళమన్నారు. తిరుపతి వెడితే తిరిగి అక్కడికే వెళ్ళండి, అక్కడే ట్రీటుమెంటు యిస్తారు అన్నారు. మళ్లీ వీరిని అడిగితే వారివద్దకే వెళ్ళమంటున్నారు. ఈ విధంగా రెండు మూడు సార్లు తిరగటమైంది. ఇటువంటి కేసులు మొత్తం మూడు నాకు తెలుసు. ఇది మంచి పద్ధతికాదు. ఇకముందు నుంచి అయినా యిటువంటి విధంగా జరగకుండా చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. నాగభూషణరావు :—అధ్యక్షా, లెప్రొసీ వచ్చిన వారిని కొన్ని మత సంఘాలు ప్రచారంకొరకు ఉపయోగించుకుంటున్నాయి హైదరాబాదులో.

మిష్టర్ స్పీకర్ :—ప్రస్తుతం యిది రిజియనల్ కమిటీకి రిఫర్ చేయబడుతున్నది. ఆ తరువాత వివరంగా అన్ని విషయాలు చెప్పవచ్చును

Mr. Speaker :—The Bill is being referred to the Regional Committee. Whatever you want to say you can say at the stage of final reading. There is no point in taking time now.

The question is :

"That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1962 be read a first time."

The motion was adopted.

Sri Y. Sivarama Prasad :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Leprosy (Extension and Amendment)Bill, 1962 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

" That the Andhra Pradesh Leprosy (Extension and Amendment) Bill, 1962 be referred to the Regional Committee for consideration and report to the Assembly. "

The motion was adopted.

The Andhra Pradesh (Andhra Area) Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962.

Sri Y. Sivarama Prasad :—Mr. Speaker, Sir, I beg to move :

" That the Andhra Pradesh (Andhra Area) Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962, be read a first time. "

Mr. Speaker :—Motion moved.

Sri Y. Sivarama Prasad :—State Government may grant recogn i tion to institutions applying for recognition under the Act subject to such conditions as may be imposed by the Government.

రికగ్నిషను చేయడానికి వుంది కాని ఆ ఇనిస్టిట్యూషనులు యిచ్చిన డిగ్రీలు, డిప్లమాలు రికగినైజు చేయడానికి లేదు. అందువల్ల. విశ్వనాథంగారు చెప్పినట్లు ప్రాసిక్యూషనుకు వీలుగా వుంటోంది. 18-10-1956వ తేదీకి వెనుకతుపోకుండా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యిచ్చి డిప్లమాలు, డిగ్రీలు, సర్టిఫికెట్సు రికగినైజు చేయడా.కి వీలు యివ్వాలని అమెండుమెంటు పెట్టాము. ఇది ఆంధ్ర ఏరియాకే అఫెక్టు అవుతుంది కాని తెలంగాణ ఏరియాకు కాదు.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ఈ బిల్లు లోగడే తేవలసినదని మేము ప్రభుత్వాన్ని కోరినాము. ప్రభుత్వం యిప్పుడు తెచ్చినదానిని బలపరుస్తున్నాము. మంత్రిగారు చెప్పినట్లుగా ఒక్కొక్క కాలేజీకి గ్రాంటు యివ్వడానికి ప్రభుత్వానికి అవకాశంవుంది. కాని ఆ కాలేజీలిచ్చిన డిగ్రీలుమాత్రం గుర్తించడం జరగడం లేదు. గుడివాడలో హోమియోపతి కాలేజీవుంది. చాల సంవత్సరాల నుంచి ప్రభుత్వం సహాయం లేకపోయినా, వారు స్థానికంగా కొన్ని సంస్థలనుంచి వసూలుచేసి కాలేజి నడపడం, రెండుమూడు, సంవత్సరాలుగా డిగ్రీలు యివ్వడం

కూడ జరిగింది ప్రభుత్వం దానినిగుర్తించి గత సంవత్సరం గ్రాంటు యిచ్చింది. ఈ సంవత్సరం కూడ ఉదారంగా గ్రాంటు యివ్వడం జరిగింది. కృష్ణాజిల్లా పరిషత్తు కూడ గ్రాంటు యిచ్చింది. ఆ కాలేజీ ఎఫిషియంటుగా నడుస్తున్నదని గుర్తించిన తరువాత ఆ కాలేజీనుంచి ఉత్తీర్ణులయి వచ్చిన విద్యార్థుల డిగ్రీలను గుర్తించకపోవడం జరుగుతోంది. దీనివల్ల ప్రాసెక్యూషనుకు అవకాశమేర్పడుతోందని చెప్పడం జరుగుతోంది. చట్టంలోవున్న క్లాజు అభ్యంతరకరంగా వున్నది.ఆ క్లాజును తొలగిస్తేగాని సాధ్యం కాదని ప్రభుత్వమే చెప్పింది. ఇప్పుడైనా యీ బిల్లు తెచ్చినందుకు ప్రభుత్వమును నభినందిస్తున్నాను. హైదరాబాదులో ఒక ఆయుర్వేద కాలేజీవున్నది. దీని విషయం కూడ సమస్యగావున్నది. ఇక్కడ డిగ్రీలు గుర్తించడం జరుగుతోంది. కాని పోర్టిపర్ సెటప్, ఇంక్రిమెంటెడ్ కోర్సు, సిలబస్సు మున్నగునవికూడ ఏర్పాటు చేయడానికి పూనుకోవాలని చెబుతున్నాను. కేవలం డిగ్రీలు గుర్తించినంత మాత్రాన సరిపోదు. గత శాసనసభలో పరీక్షల విషయం చెప్పారు. ప్రశ్నలు ఏ భాషలో నైనా యిస్తారు, జవాబులుకూడ ఏభాషలోనైనా వ్రాయవచ్చునని చెప్పారు. దీనిని బట్టి ఒక నిర్ణీతమైన కోర్సులేదని, నిర్ణీతమైన సబ్జక్ట్స్ బోధించడంలేదని తెలుస్తోంది.లాంగ్వేజి యిబ్బందికూడవస్తోంది. ఆయుర్వేద కాలేజీలను ప్రభుత్వం యూనివర్శిటీలకు అనుబంధ సంస్థలుగాచేసి తగినప్రతిపత్తి యిచ్చేటట్లు ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ,యీ బిల్లుతెచ్చినందుకు అభినందనలు తెలుపుతూ, దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, కళా వేంకటరావుగారు న్నప్పుడు ఆంధ్రపాంతానికి సంబంధించి ఆయుర్వేద, హోమియోపతి, ప్రకృతి వైద్యాలు రిజిస్ట్రేషను చేయాలనే ఉద్దేశంతో తెచ్చారు. అందులో ఏయే ఇనిస్టిట్యూషన్స్ చేరాలనేప్పుడు తరువాత ఆలోచిద్దామన్నారు. ముఖ్యమైనఇనిస్టిట్యూషనులు అందులో చేరలేదు. గుర్రాజుగారు జాతీయోద్యమంలో పనిచేశారు, హోమియోపతిమీద అమెరికావెళ్ళి స్పెషల్ రిసెర్చిచేసినారు. హోమియోపతి కాలేజి వచ్చింది. అనేకమంది స్టూడెంట్సు వున్నారు. వీరంతా యింతవరకు రిజిస్టరు కాలేదు. రికగ్నైజు కాబడలేదు. గుడివాడలో ఒక కాలేజివుంది. రికగ్నైజు చేద్దామనుకుంటున్నారు. దానికి ఎవరికీ అభ్యంతరం లేదు. తప్పకుండా చేయాలి, వరంగల్లులో అనంత లక్ష్మీ ఆయుర్వేదకాలేజి, గుంటూరులో "రామమోహన్ కాలేజి, విజయవాడలో వెంకటేశ్వర ఆయుర్వేద కాలేజివుంది. ఇక్కడ ప్రభుత్వ కాలేజీ పెట్టామన్నారు. అయితే ఎడ్మిషన్స్ వున్నాయో లేదో తెలియదు. విద్యా

విధానమేమిటో తెలియదు. రిక్కులం తెలియదు. హోమియోపతి చదవకుండా యీ స్టూడెంట్సు ఎం. ఎ. చదివితే ఎం. ఎ. అయివుండేవారు. అపలేక యిక్కడ రాట్ అయిపోతున్నారు మేల్కొల్పే రిపోర్టు కావాలంటారు. వరంగల్ కాలేజి పరిస్థితి తెలియలేదు. ప్రభుత్వం ఆయుర్వేదాన్ని గాలిలో వదలిపెట్టి ఇండిఫరెంటుగా వుండడం బాగాలేదు. పీరిని ఇంగ్లీషుమీదున్న వ్యామోహమే యిట్లాచేస్తోంది. ఇంగ్లీషు నుంచి సెపరేట్ చేశామన్నారు. రిజైరు కాబోతున్న ఒక డెప్యూటీ కలెక్టరును అక్కడవేశారు. ఆయనకు ఏమి తెలుసు ? అడ్మినిస్ట్రేటివ్‌గా చేయడానికి కుదరదు. స్టూడెంట్సు అడిగితే మాట్లాడవద్దంటారు. ప్రిన్సిపాలును ట్రాన్స్‌ఫరు చేయకపోతే వీలులేదని మంత్రుల ఉద్దేశం. ఆయనను వదిలేస్తే కాని అది బాగుబడదని కాంగ్రెసు సభ్యులు అంటున్నారు. ఈ సంవత్సరం అడ్మిషన్స్ గురించి ఒక ఆశ్వాసనమైతే యిచ్చారు. పి. యు. సి. కావాలని, అందరినీ తీసుకుంటామనీ అన్నారు. పి. యు. సి. వున్నవారు అప్లయిచేస్తే కొందరిని ఎగ్జామినేషనుకు రమ్మన్నారు కొందరిని వద్దన్నారు. వారికి సీటువుందోలేదో యింతవరకు తెలియదు. సంవత్సరమంతా అయిపోయింది. ఇంకముందైనా తీసుకుంటారా? పోనీ, తీసుకోమని కాగితంవాసి యివ్వలేదు. ఇటువంటిఅడ్మినిస్ట్రేటివ్ పాలసీలువుంచే ప్రభుత్వం ఎందుకు నిద్రపోతూ కూర్చుంది? ఆయుర్వేదంమీద అభిమానం లేకపోతే స్క్రాప్ చేయవచ్చు. ఎగ్జామినేషన్స్ వున్నాయి. పుస్తకాలున్నాయా ? ఎవరికి వచ్చినభాష వారు వ్రాయవచ్చునన్నారు. లాజికల్‌గా పోతే ఎవరికివచ్చింది వారు వ్రాయవచ్చునన్నమాట మార్కులు ఎవరికివచ్చినవి. వారికి వస్తాయి. ముత్యాల రాజాగారు, చల్లపల్లి రాజాగారు ఆయుర్వేదాన్ని ఉద్ధరించారు. చల్లపల్లి రాజాగారు రావడంతోనే ఆ ట్రెడిషన్స్‌ను పుంచుతారనుకున్నాము.

ప్రకృతి వైద్యం సంగతి చూస్తే అది ఏమి అవుతుందో తెలియదు. హోమియోపతీవైద్యులు అనేకమంది ఉన్నారు. ఇండియాలో ఏవ సంస్థలున్నాయి, ఇతర దేశాలలో రిజిష్టర్ అయిన వారెవరు అనే విషయం పరిశీలించకుండా, ఎవరినో కొందరిని చేర్చి బాగా పనిచేసే వారిని disqualify చేయడం, నిన్నసాయంత్రమో అమావాస్యనాడో చెక్క కొట్టి డాక్టర్ ననేవాణ్ని రిజిష్టరు చేయడం జరుగుతోంది. ఈ అయోమయ పరిస్థితి నుంచి ఆయుర్వేదాన్ని బైట పడేస్తారా ! రోగులు సంగతి ఎట్లా ఉన్నా స్టూడెంట్సునైనా బైట పడేస్తారా ? అనంతలక్ష్మి కాలేజికి రిక్గ్నిషన్ సంగతి తేల్చరు. Course తేల్చరు. అయిదు సంవత్సరాలో

మూడు సంవత్సరాలో తేల్చరు. ఇన్నాళ్లు యూనివర్సిటీ ఒప్పుకోలేదు. ఇపుడు యూనివర్సిటీ affiliate చేయడానికి సంసిద్ధంగా ఉన్నామంటే సెంట్రల్ గవర్న మెంటు పాలసీ ఉంది అంటున్నారు. ఇదివరలోనే ఆయుర్వేదానికి regular గా course నడిపించాలని కాళేశ్వరరావుగారి time లో రెజల్యూషన్ చేసాము. ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డిగారు courses ఏమి మార్చాలో చూస్తామని అన్నారు. నేను డైరక్టుగా అడుగుతున్నాను. మేల్కొచే రిపోర్టు ఎప్పటికైనా బైట పడుతుందా, లేదా? లేకపోతే ఇదే ఫైనల్ రిపోర్టుగా తీసుకుంటారా? నేను ఆ మెంబర్లను రిపోర్టు గురించి అడిగితే, ప్రభుత్వం అడుగక పోతే మేము ఏమి చేస్తామని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ రిపోర్టువచ్చింది అంటారు. ఏదినిజమో తెలియదు. స్టూడెంట్సు అవస్థ పడుతున్నారు. దానినంతను ఒక దారిని పెట్టేటట్లు ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్:—అధ్యక్షా, ఒకబిల్లు ప్రవేశపెడితే మరొకటి మాట్లాడారు. ఆయుర్వేదం కాలేజీ సంగతి అందరికి తెలిసే ఉంది. మొదట integrated course అయిన G.C.I.M. తో మొదలు పెట్టారు. తరువాత శుద్ధ ఆయుర్వేదం కోర్సుగా మార్చారు. అప్పట్లో స్టూడెంట్సు strike చేసారు. G. C. I. M. లో నుండి శుద్ధ ఆయుర్వేదం చేస్తే ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారని అనుకున్నాము. శుద్ధ ఆయుర్వేదం పెడితే strike ప్రారంభం అయినది అది తగ్గి పోయింది అనుకోండి. పుస్తకాలు, సిలబసు లేదని వావిలాల గోపాలకృష్ణయ్య గారన్నారు. ఈ transition period లో కొంత ఇబ్బంది కలిగిన మాట నిజమే. యూనియన్ హెల్తు మినిస్టర్‌గారు ఈమధ్యనే రేడియోలో కూడా announce చేసారు. కొద్ది రోజులలో All India level లో సిలబసు పెడతామని దానినే అందరూ follow కావలసి ఉంటుందని రేడియోలో announce చేసారు. కొద్ది రోజులలో బిల్లు వస్తుంది. అందుకే ఈ సంవత్సరం అడ్మిషన్లు చేయలేదు. Next June లో అడ్మిషన్లు చేద్దామని అనుకున్నాము. ఈ బిల్లు first reading pass చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ సంవత్సరం కోర్సుకు admit చేసుకోవడం లేదని అన్నారు. Examination కు రావాలనిఅన్నారు S.S.L C. P.U.C. వారికి వారి సర్టిఫికేట్లను ఇవ్వకపోవడం వల్ల వేరే ఉద్యోగాలకు అయినా

వెళ్లడానికి లేకుండా పోతోంది. వీరు సంవత్సరం నుండి ఉద్యోగం లేకుండా ఉన్నారు. అదేమైనా చూస్తారా ?

(శ్రీ వై. శివరామప్రసాద్:— సంవత్సరం బట్టి ఇతర ఉద్యోగాలకు తంటాలు పడకుండా ఎందుకు ఉంటారో తెలియకుండా ఉంది. వెంటనే అప్లికేషన్లు పెట్టుకుంటే ఇచ్చివేయమని చెబుతాము. June నుంచి మాత్రం All India syllabus ప్రకారం అడ్మిషన్లు జరుగుతాయి.

Mr. Speaker :—The question is :—

"That the Andhra Pradesh (Andhra Area) Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962, be read a first time."

The motion was adopted.

Sri Y Sivarama Prasad :—Mr. Speaker, Sir, I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Ayurved c and Homeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962, be read a second time."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :—

"That the Andhra Pradesh (Andhra Area) Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962, be read a second time."

The motion was adopted.

Clause 2

Sri Vavilala Gopalakrishnayya :—Mr. Speaker, Sir, I beg to move :

"In Clause 2 for the figures and words "18th October, 1956" substitute the figures and words "1st October, 1953."

Mr. Speaker :—Amendment moved.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నా సవరణ ఉద్దేశం Act అయి నప్పటి నుంచి కాకుండా 1—10—53 నుంచి రిజిస్ట్రేషన్ను retrospective

effect ఇవ్వాలని, అపుడు ఆంధ్రరాష్ట్రం వచ్చింది. అపుడే ఈ బిల్లు రావాలని అనుకున్నా late అయింది. అయినా retrospective effect ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ వై. శివరామప్రసాద్:— 18—10—56 న original Act effect లోనికివచ్చింది. దీనికి retrospective effect ఇస్తే valid అవుతుందా అని నా అనుమానం.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Acts చేసినపుడు reptrospective effect ఇవ్వడం కుదా ? ఆ అధికారం మనకు ఉన్నదే. అధికారం ఉన్నప్పుడు 1958 కాకపోతే 1954, కాకపోతే 1955. ఒప్పుకుంటారా చెప్పవచ్చు.

(శ్రీ వై. శివరామప్రసాద్:— సవరణ ఒప్పుకోవడానికిఅభ్యంతరంలేదు.

Mr. Speaker :—The question is :

"In clause 2 for the figures and words ''18th October, 1956" substitute the figures and words "1st October, 1953."

The amendment was adopted.

Mr. Speaker :—The question is :

''That Clause 2, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill.

Clause 3

Sri Vavilala Gopalakrishnayya :—Mr. Speaker, Sir, I beg to move :

''Add the following at the end of the Explanation—

''and in case of the Registration of Practitioners under Section 27 of the original Act shall be finalised by the 31st December, 1963."

Mr. Speaker :—Amendment moved.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆయుర్వేద ఆక్టు ప్రకారం రిజిస్ట్రేషనుకు apply చేయాలంటే ఒక అప్లికేషను పెట్టాలి. అతని date of birth ను సర్టిఫై చేయాలి, M.P., M.L.C., పంచాయతి ఆఫీసర్లు అనివుంది. M. L. As లేరు. పంచాయతి ఆఫీసర్లు అంటే ఎవరు అనే ప్రశ్నవచ్చింది అక్కడ Executive Officer ఉంటే అతను పంచాయతి ఆఫీసరు అవుతాడు అది ఒప్పుకున్నాం అన్నారు. కాని గ్రామాలలో ఎగ్జిక్యూటివు ఆఫీసరు లేరు. అక్కడ ఎవరు పంచాయతి ఆఫీసరు అని ఉత్తరం వ్రాశాము. పంచాయతి బోర్డు ప్రెసిడెంటు పంచాయతీ ఆఫీసరు అవుతాడని clarification వచ్చింది. కాని కొందరు అప్లికేషను పెడితే పంచాయతీ ఆఫీసరుగా పంచాయతీ ప్రసిడెంటు కాదన్నారు. అప్లికేషను మెడికల్ అసోసియేషన్ వారి ద్వారా పెట్టాలి. కొంతడబ్బు వసూలుచేసి రిజిస్ట్రేషను చేయలేదు. ఈ మధ్య ఏలూరులో విలేజి వైద్యకోర్సు నడిపారు. ఆ కోర్సుపొందిన వారందరూ రిజిస్ట్రేషను చేయించుకోవచ్చునన్నారు. కాని విలేజి వైద్యకోర్సు తీసివేసిన తరువాత వారు రావడానికి వీలు లేకపోయింది. ఇక హారిడిటరీ వారు రావాలి. నంబరు టూ వారురావాలి, ఎవరు అప్లికేషను పెట్టాలనేది confusionలోపడింది. Regularగా బోర్డు పనిచేయడంలేదు. బోర్డు ప్రసిడెంటు చనిపోయినారు. ఖాళీ ఉంది. అందుచేత రిజిస్ట్రారువారు రిజిస్ట్రేషను ఆపేశారు. చాల ఆలస్యం జరిగింది. ప్రయత్నంమీద నేరం వేయడంలేదు. కాని వారికి అవకాశం యివ్వాలి. ప్రెసిడెంటును ఎలెక్టు చేసుకున్నారు. మళ్ళీ రిజిస్ట్రేషనుకు ఒక సంవత్సరం వరకు అవకాశం ఇస్తూ clarification యివ్వండి. క్రిందటి తడవ గెజిటులో నోటిఫికేషను ప్రకారం 1962 అక్టోబరుతో రిజిస్ట్రేషను అయిపోయింది. ఆ తరువాత రిజిస్ట్రేషను చేయనివారుంటే వారు unregistered వారి క్రింద ప్రాసిక్యూటు చేయబడుతారని చెప్పారు. ఆ ప్రమాదం యిప్పుడు ఉంది. సావకాశంగా ఆలోచించి extend చేయాలి. అవకాశం ఇవ్వడమూ ఇవ్వక పోవడమూ అనేది merit మీద ఆధారపడుతుంది. Enabling గా లేకపోతే వారి hands tight అయిపోతాయి. అందుచేత సవరణ ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ వై. శివరామప్రసాద్ :— ఇది తరవాత examine చేసి అవసరమైతే నేను సవరణ తీసుకొని వస్తాను. ఇప్పుడు ఒప్పుకుంటే confusion వస్తుందేమో తెలియదు.

Mr. Speaker :—The question is :

"Add the following at the end of the Explanation : and

"in case of the registration of practitioners under Section 27 of the original Act shall be finalised by the 31st December, 1963."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

That clause 3 do stand part of the Bill.

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Clause 1

Sri Y. Sivarama Prasad :—Sir, I beg to move :

"In clause 1 for the figures '1962' substitute the figures '1963'.

Mr. Speaker :—Amendment moved.

Mr. Speaker :—The question is :

"In Clause 1, for the figures '1962' substitute the figures '1963.'

The amendment was adopted.

Mr. Speaker :— The question is :

That Clause 1, as amended, do stand part of the Bill.

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Enacting Formula

Sri Y. Sivarama Prasad :—Sir, I beg to move :

"In the enacting formula, for the word 'Thirteenth' substitue the word 'Fourteenth'.

Mr. Speaker :—Amendment moved.

Mr. Speaker :—The question is :

"In the enacting formula, for the word 'Thirteenth' substitute the word 'Fourteenth'.

The amendment was adopted

Mr. Speaker :—The question is :

"That the preamble, as amended, do stand part of the Bill."

The motion was adopted.

The preamble was added the Bill:

The Andhra Pradesh Ijara and Kowli Land Cancellation of Irregular Passes and Abolition of Concessional Assessment (Amendment) Bill, 1962

Sri Y. Sivarama Prasad:—Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra area) Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962 be read a third time."

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh (Andhra area) Ayurvedic and Homoeopathic Medical Practitioners Registration (Amendment) Bill, 1962 be read a third time.

The motion was adopted.

The Andhra Pradesh Ijara and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment (Amendment) Bill, 1962.

Sri. N. Ramachandra Reddy:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Ijara and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment (Amendment) Bill, 1962 be read a first time.

Mr. Speaker:—Motion moved.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్ష, Abolition of concessional assessment విషయములో 1961 లో ఒక బిల్లు తీసుకొని రావడము జరిగినది. దాని ప్రకారము తెలంగాణా ప్రాంతములో లోగడ ఇచ్చారాల్లో గాని, మష్తాలోగాని యిచ్చిన concessions తీసివేయడానికి ఉద్దేశించబడినది, దాని ప్రకారము కొన్ని పట్టాలు ఇచ్చారు. కాని అవి పట్టాదారుల possessions లో లేవు. కొన్ని ప్రదేశములలో reserve forests లో ఉండడము జరిగినది. కాని వారు land revenue చెల్లిస్తూ వున్నారు. Irregular pattas ఏవయితే ఇచ్చారో వాటి cancellation కు గాను 1961 లో చట్టము తీసుకొని రావడం జరిగినది. దాన్ని అనుసరించి పట్టాదారులకు కొంత compensation ఇచ్చి ఆ పట్టాలను రద్దుచేయడానికి ఆ బిల్లు ఉద్దేశించబడినది. అది Act అయినది. నీటిపన్ను వదయితే వుందో అది దీనిలో చేర్చబడలేదు. అదేవిధముగా చాల కోజులక్రితము కొంత మందికి మాత్రము concessions ఇచ్చారు. "Water sources ను మీరే repair చేసుకోండి. ఈ భూములు

సాగులోకి తీసుకొనిరండి. Land revenue నామమాత్రంగా రు2/- రు3/-లో కట్టుకోండి" అని చెప్పి శాశ్వతముగా కొన్ని హక్కులు కల్గించడము జరిగినది దవానీ హక్కులు అనేవి అంత బాగావుండదని అనుకొంటాను. భూములు పేద్యములోకి వచ్చినది. నీటి సౌకర్యములు బాగా వున్నవి. ఎప్పుడో 100 సంవత్సరాలక్రితమిచ్చిన concessions వుండడము న్యాయముకాదు. రైత్వారీ భూములకు ఉన్న assessment నే ఈ భూములకు వేస్తే బాగుంటుంది. లేకపోతే assured water supply వున్నప్పటికి నామమాత్రంగా రు2/-లేక రు3/-లు మాత్రమే కడుతున్నారు. Water source ను repair చేసుకోమంటే repair చేయడములేదు. చాల అధ్వాన్న పరిస్థితులలో వున్నది. కాల్వల మరమ్మత్తు సక్రమముగాలేదు. Regulation of water సరిగాలేక రైతులు చాల బాధపడుతున్నారు. ఆ కారణముచేత చాలమంది రైతులు వచ్చి అర్జీలు పెట్టారు. Water sources ని స్వాధీనముచేసుకొని repair చేస్తే బాగుంటుందని చాలమంది వచ్చి చెబుతున్నారు. కనుక ప్రభుత్వము ఆ sources ను take over చేసుకొని concessional assessment తీసివేసి రైత్వారి పరిమాణంలోని land revenue నే వీటికి నిర్ణయించేయాలని ఈ బిల్లు ఉద్దేశము; కాని విశ్వేశ్వరరావుగారు additional assessment వచ్చినదని పొరపాటుగా అభిప్రాయపడినట్లుగా కన్పిస్తున్నది. వేరే ఉద్దేశము కాదని మనవి చేస్తున్నాను. దవానీ కౌలును రద్దుచేయడానికి ఈ సవరణబిల్లు ఉద్దేశించబడినది తప్ప అంతకంటె ప్రత్యేకత ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇలాంటివి ఎన్ని కేసులు ప్రభుత్వము యొక్క నోటీసుకు వచ్చినవి?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—ఇప్పటికయితే 8 కేసులు వచ్చినవి. చాలవున్నవని అనుకుంటాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, ఈ బిల్లు యొక్క హెడ్డింగ్ చూడగానే భయము వేస్తోంది. మంత్రిగారు వివరించిన తరువాత అనుమానాలు తీరుతాయనే ఉద్దేశముతో ఈ బిల్లును రేపు ప్రవేశపెట్టవలసినదిగా విశ్వేశ్వరరావుగారు కోరినారు. కాని మంత్రిగారు వివరించిన తరువాత అనుమానాలు ఉండవని

చెప్పారు. దీనిలో 'Ijara and Kowli land cancellation of irregluar pattas' అని స్పష్టముగా వున్నది. తెలంగాణాలో 9 జిల్లాలున్నవి. ఒక్కొక్క గ్రామములో 1400, 1500 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి అంతా ఒకే ఇజారాదారుపేర పట్టాలు ఇవ్వబడినవి. తరతరాలనుంచి రైతులు సాగుచేస్తూ వస్తున్నారు. నైజాము ప్రభుత్వకాలములో జాగీరుదారులు, బంజరుదారులు నైజాము ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ వుండేవారు. అదేవిధముగా రైతులు బంజరుదారులకు చెల్లిస్తూవుండేవారు. అక్కడున్న చెరువులు రైతులే తమ శ్రమతో బాగుచేసుకొంటున్నారు. నేను తొడపాక జాగీరు గ్రామానికి సంబంధించినవాడను. 10 వేల ఎకరాల భూమి వుంటుంది. అక్కడ 20 చెరువులున్నవి. 40 పట్టికాలువలున్నవి. 5000 ఎకరాలు wet land వుంటుంది. పట్టికాలువలు 99 శాతము రైతుల శ్రమవల్లనే నిర్మించబడినవి. దానిననుసరించి రైతులకు concessions ఇవ్వాలని 1961 లో చట్టము చేయడం జరిగినది. ఎవరో రైతులు దరఖాస్తు ఇచ్చారని, వారి ఇబ్బందులు తొలగించడానికి ఈ బిల్లు ఉద్దేశము అని మంత్రిగారు అంటున్నారు. ఈ నాడు తెలంగాణాలో మఫ్తా బంజరు గ్రామాలు వందలసంఖ్యలో వున్నవి. ఎన్ని గ్రామాలతో ఎంతమంది రైతులు చేస్తున్నారనే వివరాలు తెప్పించవలసిన అవసరముఉంది. వెంటనే ఇది pass చేసే స్తే రైతులకు నష్టము కలుగుతుంది. భువనగిరి తాలూకా పశేలు గూడెంలో పింగళి వెంకట్రామరెడ్డిగారిపేర 1400 ఎకరాల భూమివుంది. వారు 50,000 రూపాయలిచ్చి భూములను కొన్నారు. వారికి పట్టాహక్కులు దొరికినవి.

మిస్టర్ స్పీకర్ :—మీ ఉద్దేశమేమిటి ?

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—వివరాలన్నీ సేకరించిన తరువాత ఈ బిల్లును తీసుకొని రావాలని వా ఉద్దేశము.

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—వారి ఉద్దేశము బాగానేవుంది. కానినేను చెప్పినది వారు గ్రహించినట్లులేదు. వారి ఉద్దేశము నా ఉద్దేశము ఒకటే. రైతులకు అన్యాయము జరుగుతోంది కనుక ఇది తొందరగా రావాలని మనవిచేస్తున్నారు. వారు అదే చెపుతున్నారు. Water sources repair కావడములేదు. కొంతమంది ఇజారాదారులు, జాగీరుదారులు నామమాత్రపేరా ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తున్నారు. రైతులదగ్గరనుంచి వారు ఎంచుగా వసూలు చేస్తున్నారు. దానిని

సవరించడానికే ఇది ఉద్దేశించబడినది. రైతులకు నష్టము కలుగుతోందని అంటున్నారు. ఎలా కలుగుతోందో నా కర్థముకాలేదు. ఇదే తొందరగావస్తే రైతులకు లాభము కలుగుతుంది. ప్రభుత్వానికి దానినుంచి లాభము ఉంటుంది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—వారుచెప్పిన దానికి, నేను చెప్పినదానికి భూమికి ఆకాశానికి వున్నంత భేదమున్నది. వరుసగా 10 సంవత్సరాలు ఆ భూమి మఫ్తాదారు స్వాధీనములో వున్నందువల్ల వారికి పిక్నీదారు హక్కులు దొరికాయి. ఆ భూములకు పదింతలు రేటు ఎక్కువఇస్తే పట్టాదారుగా గుర్తింపబడ్డారు. కాబట్టి రైతులు జాగీరుదారుకు ఇచ్చిన డబ్బు ప్రభుత్వము తిరిగి ఇచ్చి ఆ భూమిని స్వాధీన పరచుకొంచే ఏమీ అభ్యంతరములేదు. రైతు దానికి అంగీకరిస్తాడు. ఇక్కడకు 80 మైళ్ళ దూరములో పట్టేలుగూడెంవుంది. అక్కడకువెళ్లి చూద్దామని మనవిచేస్తున్నాను.

Sri Ramachandra Rao Deshpande :—In the statement of objects and reasons, it was stated that in one case which has come before the Government, it was noticed that concession was granted in the land revenue assessment on a land held on a ryotwari tenure with the condition of the holder of such tenure maintaining some Government source of irrigation and rendering some service in that regard.

Would the hon. Minister be pleased to say what those specific cases are. I think it is ostensible piece of legislation purported to punish somebody for some specific purpose. When it has come to the notice of the House, would the hon. Minister inform what it pertains to.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— దానిలో distinction వుండదు. రెండింటిని అర్థము చేసుకొనడము లేదు. ఇజారాల్లో concessional assessment అనేది ఒకటి. ఇజారాదారులు ప్రభుత్వానికి తక్కువగా చెల్లించి, రైతుల దగ్గరనుంచి ఎక్కువగా వసూలు చేసుకొనడమనేది జరుగుతోంది. దవానీ కాలుకు ఇచ్చినదాన్ని cancel చేయడము ఒకటి. Sourcesను repair చేయడము లేదు కనుక వాటిని cancel చేయాలనేది ఈ బిల్లు ఉద్దేశము. మొదటి దానిని ఉద్దేశించి చెబుతున్నారు. మొదటిదాని విషయములో 1961 లో చట్టము చేసినాము. ఇక sourcesకు సంబంధించి రైతులు పెద్దగా కిస్తులు

చెల్లిస్తున్నారు. ప్రభుత్వానికి జాగీరుదారులు తక్కువగా చెల్లిస్తున్నారు. దీనివల్ల వడ్డీదారులకు లాభము కలుగుతోంది. ఒకటి 1961లో abolish చేశాము. Sourcesను take over చేయాలని ఇప్పుడు బిల్లును ప్రవేశ పెట్టాము. దేశపాండె గారు రెండు కేసులు దృష్టిలోనికి వచ్చాయని చెప్పారు. వరంగల్లు జిల్లాలో రెండు సోర్సెస్ వున్నాయి. డోర్నకల్ అమ్మపాలెం యానిఁట్ సైడ్‌న బంజర్‌దార్ ప్యాధీనంలో వున్ని వున్నాయి. అతను ప్రభుత్వానికి పది అణాలు చెల్లిస్తున్నాడు. కాని అతను రైతుల నుండి పదహారు రూపాయలు వసూలు చేసుకొంటున్నాడు. అలాగే వరంగల్లు జిల్లాలో కమ్మరకుంట్ల ప్రాంతంలో దవామి కాలు అని ఎకరానికి నాలుగు రూపాయలు ఎస్సూ ర్డ్ వాటర్ సప్లయిక్రింద శిస్తు వుంది. ఇక్కడ ఎకరానికి నాలుగు రూపాయలు పుండటం న్యాయం కాదని, డోర్నకల్ అమ్మపాలెం దగ్గర రైతుల వద్ద పదహారు రూపాయలు వసూలు చేస్తున్నా ప్రభుత్వమునకు పది అణాలే రావటం వల్ల వాటిని కాన్సిలేషన్ చేయటానికి ఇది ఉద్దేశించ బడిందని వివరించేస్తున్నాను.

Mr. Speaker: I do not agree for the postponement of the Bill We will carry on till 8 p. m and it will be continued from 9.30 a. m. tomorrow. The Minister for Revenue will make arrangements, if he cannot be present, to request one of his colleagues to pilot the Bill on his behalf.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— వరంగల్లు జిల్లాలో రెండు కేసులు తమ దృష్టికి వచ్చినట్లు మంత్రిగారు చెప్పారు. గత 1961వ సంవత్సరంలో వారు చేసిన బిల్లును మేము పూర్తిగా బలపరిచాము. అక్కడ అడవి ప్రాంతంలో వున్న వందల కొలదీ ఎకరాలను పట్టేదార్లకు ఇచ్చారు. వారు తక్కువ శిస్తు చెల్లిస్తూ హక్కులు అనుభవిస్తున్నారు. వారికి ఇచ్చిన కన్సెషన్ రేటును తొలగిస్తామనే పేరుతో, వారికిచ్చిన హక్కులను తాము తీసుకొంటామన్న పేరుతో సామాన్య రైతుల పైన శిస్తు పెంచటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు నాకు అర్థమవుతున్నది. మధ్యఉన్న దళారికి ఒకప్పుడు కన్సెషన్ ఇచ్చామని దానిని రద్దు చేస్తామని చెబుతున్నారు. ఆ కన్సెషన్ రద్దుచేసి రైతునుండి ప్రభుత్వమే డైరెక్ట్‌గా తీసుకొంటామనే భావం కన్పిస్తున్నది కాని వారు ఇదివరకు పెంచు శిస్తు చెల్లిస్తూ వుంటే దానిని తగ్గిస్తామనే హామీ వున్నట్లు కనిపించటంలేదు. కన్సెషన్ రేటును

ఎబాలిష్ చేయటం వల్ల మధ్యఉన్న దళారీల కన్సెషన్ తగ్గి పోతున్నదికాని రైతులపై డైరెక్ట్‌గా ఆ ఎక్కువ మొత్తాలే వసూలు చేసే అవకాశాలు ఈ బిల్లులో కన్పిస్తున్నాయి. రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఇంకా ఎక్కడెక్కడ వున్నాయి. ఎన్ని వాటర్ సోర్సెస్ క్రింద ఎంతమందికి ఇచ్చారు అనే విషయాల నన్నింటిని దృష్టిలో పెట్టుకొని కన్సాలిడేటెడ్‌గా తీసుకువస్తే బాగుండేది. కేవలం రెండు కేసులను దృష్టిలో పెట్టుకొని తీసుకురావటం అనేది కాకుండా ఓవరాల్‌గా రాష్ట్రంలో వున్న పరిస్థితులను గురించి కలెక్టర్లనుండి రిపోర్టులు తెప్పించి సవ్యమార్గంలో చేస్తే బాగుండేది. అలా రాష్ట్రం మొత్తం మీద సర్వే చేయకుండా రెండు కేసులను దృష్టిలో పెట్టుకొని చేయటం న్యాయ సమ్మతం కాదేమో, ఆలోచించ వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :— మంత్రిగారు మాట్లాడుతూ ఇజారాకాలు భూములలో వున్న రైతులకు మేలు కలగజేయటానికి ఈ సవరణ చట్టం తీసుకు వచ్చామని చెప్పారు అటువంటి భూములు తెలంగాణాలో చాలా వున్నాయి. మంత్రిగారు కుమ్మరకుంట్ల గ్రామంలో ఇలా జరుగుతున్నదని ఒక వుదాహరణ చెబుతూ ఈ సవరణ చట్టం తెలంగాణా ప్రాంతం అంతకూ వర్తింప చేయాలనే ఉద్దేశంతో ఇది చేస్తున్నట్లుగా చెప్పారు. కన్సెషన్ రేటు ఇజారా కాలంలో ఇవ్వ బడినా వాము రైతులకు ఏవిధంగానూ నీటి వసతిని కలిగించలేదు. రైతులే స్వయంగా కష్టపడి కాలువలు తవ్వుకొని వనరులను నిర్మించుకొన్నారు. ఇప్పుడు ఆ చెరువులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటే వారికి నష్టపరిహారం ఇవ్వవలసి వస్తుంది. అన్ని చెరువులు చెడిపోలేదు. కొన్ని మాత్రమే చెడిపోయాయి. అయినా ప్రభుత్వం అన్నింటిని మరమ్మత్తు చేయాలని చెబుతూ వారికి నష్టపరిహారం ఇవ్వని ఆలోచనలో వున్నారు. కనుక ఈ సందర్భంలో నేను మనవి చేసేది నీటి వనరులకు గాను రైతులకు నష్టపరిహారం ఇచ్చి తరువాతనే గవర్నమెంటు వాటిని తీసుకొని మరమ్మత్తు చేయించటానికి ఆలోచించాలని, ఆ విషయం గురించి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మంత్రి గారు చెప్పిన విషయం సరసంగా కన్పిస్తున్నది కాని అమలు చేయటంలో కొన్ని చిక్కులు కలుగుతాయని పిస్తున్నది. రైతుల నుండి ఇజారాదార్లు ఎక్కువ కాలు వసూలు చేసి పోతు

త్వానికి తక్కువ చెల్లిస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన డబ్బు రావటంలేదు. కనుక ఇది చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. గవర్నమెంటుకు రాకుండా వున్నదానిని అరికట్టే విషయంలో మేము వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాము. కాని ఇజారాదార్ల పేర వున్న పట్టాలను వీరిపేర పట్టాలు చేయకపోతే ఇజారాదార్ల పేర వున్న పట్టాలను రద్దు చేసినా వీరికి దక్కకుండా పోయే ప్రమాదం వున్నది. అప్పుడు రైతులు నష్టపడవలసినదే. ఉదాహరణకు నిజామాబాద్ ఏరియాలో కొన్ని పట్టాలు ట్రాన్స్‌ఫర్ కాలేదు పట్టా ఎవరి పేర వున్నదో తెలియదు. కరణంను అడిగితే ఒ రోజు ఒకరి పేర వుందని, మరొక రోజు మరొకరిపేర వుందని చెబుతాడు. తెలంగాణాలో ఇది వరక వున్న యాక్టు ప్రకారం రిజిష్టేషన్ అనే పద్ధతి లేకుండా దానిని అమలు జరపాలని ప్రయత్నం చేశారు. కాని అది జరగలేదు. ఈ కాంప్లికేషన్స్‌లో రైతాంగం దెబ్బతినే అవకాశం వుంది. మంత్రిగారు చెప్పినప్పుడు బాగానే వున్నట్లు అనిపించింది. కాని రామచంద్రారెడ్డిగారు మాట్లాడిన తరువాత ఇజారాదార్లు వంటి పెద్దవారి నుండి ఊడగొట్టటానికి ఎసంబ్లీ ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నది కాని రైతులకు ఎలాంటి ప్రొటెక్షన్ వస్తున్నట్లులేదు.

తరువాత ఇంకొక అంశము రామచంద్రారెడ్డి చెప్పిన దాంట్లో నీళ్లు వచ్చినప్పుడు ఆ రైతులే అవి కట్టుకున్నారని వీళ్లు ఒప్పుకున్నారు. అసలు ఆ పెద్దరైతు, ఇజారాదారు ఏమీ చేయలేదు. వాళ్లు అసలు కట్టుకోకుండా వదలి పెట్టినటువంటివి ఉన్నాయి. ఆ పెద్దరైతు అవి కట్టుకోక పోయినప్పటికి ఆ నీళ్ళ వల్ల వచ్చేప్రయోజనమేమో తాను పొందుతూ, ప్రభుత్వానికి అవి జమకట్టకుండా, తానే తింటున్నాడు,దానిని అరికట్టాలని అన్నారు. అది తప్పకుండా అరికట్టవలసిందే. రామచంద్రారెడ్డిగారు చెప్పింది, క్రింది రైతాంగంనష్టపడకుండా ఉండాలని. పోనీ ఆడబు ఏమైనా గవర్నమెంటుకు వస్తుందా అంటే లేదు. అటూ రైతుకు మిగలడంలేదు. మధ్యన ఉన్న వారికి పోతున్నది. కనుక ఆ intermediaries ను తీసిపారేయటం, దీనిని చాలా seriousగా తీసుకొనవలసియుంటుంది. అందువల్ల, ఏదో కేసులు ఉన్నాయో వాటిస్వభావం కూడా చెప్పకపోయినట్లయితే మేము darkness లో ఇది చేసినట్లు అవుతుంది. Intention మంచిదే ఉండవచ్చు. అయిన, ఆ implication కాస్తా వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్టు కుమ్మరి కుంట, మరి రెండు మూడు గ్రామాలు ఉదాహరణంగా ఇచ్చారు. నాకు తెలిసినంతవరకు, వారు చెప్పింది నిజమే. కాని పందల కొలది గ్రామాలు ఉన్నాయని మనవి చేస్తున్నాను. వారి దృష్టికి వచ్చిన 2, 3 గ్రామాల విషయం వాస్తవమని నేను అంగీకరిస్తున్నాను. కాని, ఆ 2, 3 గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి బిల్లు తీసుకొని వస్తే చాలా నష్టదాయకమని, ఇంతతొందర వద్దని మరికొంత అవకాశము ఇవ్వవలసినదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, విశ్వేశ్వరరావుగారు చెపుతూ ఈ శిస్తు మధ్య వర్తీకు చెందుతున్నది, అది ప్రభుత్వానికి చెందటం న్యాయం అనే దాంట్లో ఎవరికీ భేదాభిప్రాయం లేదు. అయితే రైతులు ఇప్పుడు కట్టేదానికంటే ఇంక హెచ్చుగా ప్రభుత్వము వసూలు చేసుకొంటున్నదా అనే అనుమానం వారు వెలిబుచ్చారు. అమ్మెపాలె గ్రామం విషయం నేను మనవి చేశాను. అక్కడివాళ్లు 16 రూపాయలు కట్టుతున్నారు. వాళ్లకు హెచ్చుతుందా తగ్గుతుందా అని చూసినప్పుడు, మనం Additoinal Assessment Act Pass చేసుకొన్నప్పుడు, అది అందులో ఏclassificationలోకి వస్తుందో, ఆ classification దానికివర్తిస్తుంది. 5 వేల ఎకరాలకు పైన అయితే ఒక షెడ్యూలు ఉన్నది. 30 వేలకు పైన అయితే ఇంకొక schedule ఉన్నది. 50 వేలకు లోపుగా ఉంటే, ఇంకొక విధంగా schedule పెట్టుకొన్నాము. వాళ్లు ఆ చట్టములో ఏ scheduleలోకి వస్తే, అందులో చేర్చబడుతారు. రైత్వారీ limitsలో ఇదివరకే ఎట్లా వసూలు చేస్తున్నారో, ఆ విధంగానే అక్కడికూడ చేయబడుతుంది. ఇది 700 ఎకరాలు ఏమో ఉన్నది కనుక వాళ్లకు 14 రూ. లకంటె మించడానికి అవకాశం ఉండదు. వాళ్లు ఆ schedule లో వస్తే తప్పకుండా ఆ విధంగానే ఉంటుంది. ఇక రామచంద్రారెడ్డిగారు ఇటువంటి sources చాలా ఉన్నాయని అన్నారు. మరి వారు భూముల గురించి చెపుతున్నారో, sources గురించి చెపుతున్నారో తెలియదు. భూముల గురించి అయితే ఇదివరకే శాసనం ఉండనే ఉన్నది. Sources అయితే, అవి ప్రభుత్వ దృష్టిలోకి రాకున్నట్లయితే తప్పకుండా వస్తుంది. ప్రభుత్వానికి దీనినుంచి లాభము వస్తుందిగాని, చిన్న రైతులకు ఏ విధంగా నష్టము అవుతుందో నాకు అర్థం కావడం లేదు.

గోపాలకృష్ణయ్యగారు చెప్పింది అదివేరే సమస్య. అది ఈ బిల్లుతో సంబంధం లేదు. కాని వారు చెప్పినమాట కూడా వాస్తవమే. ఇది తెలంగాణా ప్రాంతంలో ఇదివరకు చాలాసార్లు చర్చకు వచ్చింది. Illegal transfers ఏవైతే ఉన్నాయో, వాటిని validate చేయటం అనేది, కేంద్ర ప్రభుత్వంనుంచి దానికి permission తీసికొనిన తరువాత, Act లో amendment తీసుకు రావడానికి అవకాశంఉంటుంది. Section 47 ప్రకారంగా తాశీల్దారు permission తీసుకొన్నతరువాతనే ఈ registration చేయడానికి, మార్పులు చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే ఆంధ్రప్రాంతములో Registration Office కువెళ్లి, ఎప్పుడు పడితే అప్పుడు వాళ్లుregister చేసుకోడానికి అవకాశం ఉన్నది. కాని తెలంగాణా ప్రాంతములో ఆ విధంగా అవకాశం లేదు. తెలంగాణాలో మొదటినుంచికూడా, ఏదో ఒక చిన్న కాగితం మీద వ్రాసుకొంటూ, ఎల్లయ్యనుంచి మల్లయ్యకు మల్లయ్యనుంచి పుల్లయ్యకు ఈ విధంగా transfers జరిగినాయి. అవన్నీ validate చేయడానికి, ఇదివరకే తెలంగాణా శాసన సభ్యులు చెపుతూనే వచ్చినారు. దానికి అంగీకారము కేంద్ర ప్రభుత్వంనుంచి ఇంకా రాలేదు. దానికి కొంత జాప్యం జరుగుతూ వచ్చింది. గత సమావేశము అప్పుడుకూడా నేను దానికొరకు ప్రయత్నం చేయడం జరిగింది. దాని కొరకు నేను ఢిల్లీకికూడ వెళ్లిరావడం జరిగింది. ఆ విషయంలో ప్రయత్నం జరుగుతూనే ఉన్నది. విశ్వేశ్వరరావుగారు చెప్పినఅనుమానం కూడా నేనుచెప్పడం జరిగింది. కనుక రామచంద్రారెడ్డిగారు సెలవిచ్చినట్లు అటువంటి sources ఏవైనా, private sources ను, maintain చేయకుండా, రైతులనుంచి ఎక్కువ వసూలుచేస్తూ, ప్రభుత్వానికి concessional rates కడుతున్నట్లయితే, ఉదాహరణకు నైజాము ప్రభుత్వంలో ఒక కుంట ఇక్కడవేసి, దీనిక్రింద 100 ఎకరాలు సాగులోకి తీసుకొనివచ్చినట్లయితే నీకు శాశ్వతముగా ఎల్లప్పుడూ నీకూలి ఒక రూపాయే వసూలు చేస్తాము అనే విధంగా ఇచ్చిన కౌళ్లు కూడా ఉన్నాయి. రాను రాను ఆ ఆయకట్టు అంతా develop అయిపోయింది, sources వాళ్లు maintain చేయడంలేదు. ప్రభుత్వానికి, 1, 2, 3, రూపాయలు, ఈవిధముగానే కట్టుకూ వస్తుంటె, మరి మిగతా ప్రాంతాలలో రైతులందరు ఎందుకు additional assessment అదీ, ఇదీ కట్టుతూ ఉన్నారు. ఎప్పుడో పాత కౌలును అనుసరించి, అప్పుడు ఆ కుంట కొలిచినాము. ఎప్పటికీ శాశ్వతంగా 3, 4, రూ. లు మేము కడతామని ఆ విధంగా

అనడం న్యాయంకాదు. దానినుంచి చిన్న చిన్న రైతులకు నష్టం అయ్యేది లేదు గాని, రైత్వారీ lands లో protection ఉన్న రైతు ఏవిధంగా కడుపూ వచ్చాడో ఆవిధంగానే వాళ్లుకూడా కట్టవలసి ఉంటుంది. అందువల్ల రైతులకు వచ్చేనష్టం ఏమీలేదు. మధ్యవర్తులు ఏదైతే లాభము పొందుతున్నారో ఆ లాభము వారికి లేకుండా పోతుందని మనవిచేస్తున్నాను.

Sri D. Sitaramayya :—On a point of clarification, Sir.

ఈ బిల్లును జాగ్రత్తగా పరిశీలించిన తరువాత ఒక విషయం బోధపడుతున్నది. ఆంధ్రరాష్ట్రములో, ఈ concessions అన్నికూడాదశబంధం అంటారు. ఈ దశబంధం చెరువుల క్రింద ఉన్నటువంటి పట్టాదార్లు ఆ చెరువులను repair చేసుకొంటూ తక్కువ రేటు శిస్తు కట్టుతూ ఉంటారు. ఇప్పుడు ఈ concession ను ప్రభుత్వము రద్దు చేస్తే ఆ పట్టాదార్లు అంతా కూడా ఎక్కువగా కట్టవలసి యుంటు ది. మనము క్రొత్తగా pass చేసిన Additional Assessment చట్టం ప్రకారంగా అయితే ఆ చెరువులను repair చేసే బాధ్యత, ఇది వరకు పట్టాదార్లుపైన ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పైన పడుతుంది. అందువల్ల ప్రభుత్వము ఆ చెరువులను repair చేసిన తరువాత, ఆ additional assessment వేస్తే బాగుంటుంది గాని, వాటిని repair చేయకుండా నే వేయడం న్యాయం కాదు. ఇదివరకు ఈ దశబంధం చెరువులు చాలా దెబ్బతిన్నాయి. వాటికి repairs లేకుండా అట్లే ఉండి పోయినాయి. అందువల్ల వాటిని repair చేసిన తరువాత additional assessment వేస్తే బాగుంటుంది. ఈ విషయంలో మంత్రిగారు ఏమి సెలవిస్తారని అడుగుతున్నాను.

Sri N. Ramachandra Reddy :—Sir, that has nothing to do with this Bill. This is only concerning Telangana. ఆంధ్రప్రాంతములో అటువంటివి ఊన్నాయని చెప్పినారు. నేను గత మాసములో విశాఖపట్టణం వెళ్లినప్పుడు చూచాను. అక్కడ కూడా taken over estates లో ఏవైతే tanks ఉన్నాయో వాటన్నింటికి కూడా repairs మాత్రం జరగలేదు. వాటన్నింటి విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. చాలా చెరువులు తెగిపోయినాయి; వరదల వల్ల. అయితే జిల్లా పరిషత్తు వారి ప్రాధీనంలోకి ఈ చెరువులు ఇంకా రాలేదు. కనుక ఇదివరకు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న చెరువుల విషయంలో ఇంకా ఇంకా

ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారు. వీటన్నింటిని కూడా తీసుకొని repair చేయ వలసిందని కలెక్టరు చెప్పారు గనుక ప్రభుత్వం దాని విషయం కూడ ఆలోచన చేస్తూనే ఉన్నది.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— ఇప్పుడు మంత్రిగారు చెలవిస్తూ, ఇప్పుడు అవన్నీ ప్రభుత్వము handover చేసుకొని వాటికి అదనపు పంటకు వీలుండే విధంగా మాట్లాడారు. ఇప్పుడు మూసీనది హైదరాబాదు, నల్గొండ జిల్లాల నుంచి ప్రవహిస్తూ కృష్ణలో పడుతుంది. ఈ రెండు జిల్లాలనుంచి ప్రవహించినప్పుడు దానికి 62 ఆనకట్టలు ఉన్నాయి. అవి సాలార్‌జంగ్ కాలములో నిర్మించి నటు వంటివి. మూడు ఆనకట్టలు మాత్రం ప్రభుత్వం స్వాధీనంలో ఉన్నాయి. తక్కిన వన్నింటినీ రైతులే ప్రతిరోజు వందల సంఖ్యలో వచ్చి వాటిని బాగుచేసుకొని నీరు తీసుకొని పోతూఉంటారు. ప్రభుత్వం స్వాధీనంలో ఉన్న వాటినే ప్రభుత్వం చేసే స్థితిలో లేనప్పుడు ఈ నాడు ఇజారా గ్రామాలన్నిటిని స్వాధీనం చేసుకొని వాటిని ఏ విధంగా చేయగలుగుతారు? రెండవది మంత్రిగారు అన్నట్లు, ఈనాడు ఇనాం దార్లు బంజర్దార్లు అడ్డగోలుగా వసూలు చేసి తమ జేబులో వేసుకొంటె మాత్రం మేము కూడా సహించము. ప్రభుత్వముకు రావలసిన డబ్బు ఏదైతే ఉన్నదో అది రావ లసిందే, ఆలాంటి గ్రామాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటికి ఈ విధంగా చట్టము చేస్తె మేము దానిని అంగీకరిస్తాము.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఇజారాదార్లు ఎక్కడ ఉన్నారో అక్కడనే ఇది వర్తిస్తుంది. వారు లేనిచోట ఎట్లా వర్తిస్తుంది?

Mr. Speaker: —The question is:

"That the Andhra Pradesh Ijara and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment (Amendment) Bill, 1962, be read a first time."

The motion was adopted.

Mr. Speaker:—The House now stands adjourned to meet at 8.30 a. m tomorrow morning.

8 P. M. *[The House then adjourned till Half Fast Eight of the Clock on Wednesday, the 20th February, 1963.]*